Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

## విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన

ఫోన్ నెంబర్ : 9959479375

సంపుటి : 01 సంచిక : 62 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ ఆదివారం 02-3-2025 పేజీలు : 12 వెల : 2/-

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై సస్పెన్షన్ వేటు



- ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ వెల్లడి
- పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారన్న కారణంతో ఫిబ్రవరి 5న షోకాజ్ నోటీసు
- ఫిబ్రవరి 12లోపు వివరణ ఇవ్వాలన్న టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ
- తీన్మార్ మల్లన్న నుంచి ఎలాంటి వివరణ రాకపోవడంతో చర్యలు

2లో

## కమిషనర్ సీరియస్ వార్నింగ్..



- సివిల్ తగాదాలు, సెటిల్మెంట్లకు పాల్పడితే ఉపేక్షించం
- కానిస్టేబుల్ నుంచి ఏసీపీ వరకు అందరిపై నిఘా
- నెలలో ఏసీపీ, ఐదుగురు ఇన్స్పెక్టర్లపై క్రమశిక్షణ చర్యలు

2లో

## కాంగ్రెస్ దాడులకు బిఆర్ఎస్ కార్యకర్తలు భయపడరు: కెటిఆర్



**హైదరాబాద్:** కాంగ్రెస్ అరాచకాలకు అడ్డూ అదుపూ లేకుండా పోతుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. బిఆర్ఎస్ నేతలపై చేసిన దాడి అత్యంత హేయమైన చర్యని ఆరోపించారు. కొల్లాపూర్ నియోజక వర్గంలో బిఆర్ఎస్ నేతలపై చేసిన దాడిని ఖండించారు. దాడులు చేస్తున్ననేతలకే పోలీసులు వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. ప్రజాపాలన అంటే ప్రజల గొంతుకు వినిపించిన వారిపై దాడి చేయడమా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో ఫ్యాక్షన్ తరహాలో దాడులు పెరిగాయని ధ్వజమెత్తారు. మంత్రి జూపల్లి కృష్ణారావు అండదండలతోనే ఈ విష సంస్కృతి పెరిగిందన్నారు. కాంగ్రెస్ దాడులకు బిఆర్ఎస్ శ్రేణులు భయపడే ప్రసక్తే లేదని కెటిఆర్ హెచ్చరించారు.

# మూడో ప్రపంచ యుద్ధం తప్పదా..?





**అమెరికా :** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్.. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ మధ్య.. వాషింగ్టన్ డీసీలోని వైట్హౌజ్లో జరిగిన భేటీ వాగ్వాదానికి దారి తీసింది. కీలకమైన ఖనిజ ఒప్పందంపై సంతకం చేయకుండానే.. వైట్హౌస్ నుంచి వెనుదిరగాల్సి వచ్చింది. ఉక్రెయిన్- రష్యా మధ్య శాంతి ఒప్పందం కుదిర్చేందుకు ప్రయత్నిస్తున్న తరుణంలో జెలెస్కీ వ్యవహార శైలి సరికాదని.. జెలెన్ స్కీని "స్టుపిడ్ ప్రెసిడెంట్"అంటూ మండిపడ్డారు. దాదాపు శతాబ్ద కాలం తర్వాత ప్రపంచంలోని కొన్ని దేశాలు యుద్ధ కాంక్షతో రగిలిపోతున్నాయి. 3వ ప్రపంచ యుద్ధం దిశగా అడుగులు పడుతున్నాయి. దీన్ని నివారించేందుకు అగ్రరాజ్యం అమెరికా కొత్త అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలు సఫలమయ్యేలా కనిపించడం లేదు. మూడేళ్ల క్రితం ఉక్రెయిన్ - రష్యా మధ్య తలెత్తిన యుద్ధానికి తోడు ఏడాది క్రితం ఇజ్రాయిల్ - పాలస్తీనా, ఇజ్రాయిల్ - లెబనాన్, ఇజ్రాయిల్ - ఇరాన్ దేశాల మధ్య మొదలైన యుద్ధం ప్రపంచాన్ని మరో ప్రపంచ యుద్ధం దిశగా తీసుకెళ్తున్నాయి. ఉక్రెయిన్ - రష్యా మధ్య తలెత్తిన యుద్ధం కారణంగా ఆ రెండు దేశాలు మాత్రమే కాదు, యావత్ ప్రపంచమే పరోక్షంగా ప్రభావితమై ఇబ్బందులు ఎదుర్కొంటోంది.

ఉక్రెయిన్కు వెన్నుదన్నుగా నిలబడి ఆయుధాలు సహా అనేక రకాలుగా సహాయం అందించిన అగ్రరాజ్యం అమెరికా.. ఇప్పుడు 'శాంతి' మంత్రం జపిస్తోంది. ఆ దేశంలో జరిగిన అధ్యక్ష ఎన్నికలు, అధికార మార్పిడితో పూర్తిగా దేశం వైఖరే మారిపోయింది. అమెరికా అండ చూసుకుని రష్యాతో పోరాడుతూ వచ్చిన ఉక్రెయిన్కు.. ఇప్పుడు ఏం చేయాలో పాలుపోవడం లేదు.

**ఇలా మొదలైంది...** ఉక్రెయిన్ దేశం.. 90వ దశకం వరకు యూనియన్ ఆఫ్ సోవియట్ సోషలిస్ట్ రిపబ్లిక్స్లో భాగంగా ఉండేది. పతనంతో అందులోని దేశాలన్నీ స్వతంత్ర దేశాలుగా అవతరించాయి. ఉక్రెయిన్-రష్యా మధ్య సంస్కృతి, సంప్రదాయాల పరంగా సారూప్యత, ఉక్రెయిన్ రాజధాని 'కీవ్' నగరం చరిత్రలో రష్యాకు సాంస్కృతిక రాజధానిగా ఉండడం వంటివి ఈ రెండు దేశాల మధ్య సత్సంబంధాలకు కారణమయ్యాయి. కానీ కాలక్రమంలో రెండు దేశాల్లో పాలకులు మారడంతో వైరం ఏర్పడింది. ఉక్రెయిన్ భూభాగంలో రష్యన్ భాషను మాట్లాడే ప్రాంతాలను కలిపేసుకునే ప్రయత్నం చేపట్టిన రష్యా.. 2014లో సైనికచర్యతో ఉక్రెయిన్ దేశంలోని 'క్రిమియా' ద్వీపకల్పాన్ని స్వాధీనం చేసుకుంది. అప్పటి నుంచి ఉక్రెయిన్ - రష్యా మధ్య వైరం ముదిరి శత్రుత్వంగా మారింది. ఈ క్రమంలో ఉక్రెయిన్ తనకు బలమైన

మిగతా 2లో



## వ్యవసాయ బడ్జెట్ను సత్వరం అమలు చేయాలి

**న్యూఢిల్లీ :** వ్యవసాయం, గ్రామీణ అభివృద్ధి కోసం బడ్జెట్లో చేసిన ప్రతిపాదనలను శీఘ్రగతిన అమలు జరపాలని ప్రధాని నరేంద్ర మోడీ శనివారం పిలుపు ఇచ్చారు. కొత్త బడ్జెట్పై చర్చించే బదులు 'కార్యాచరణ'పై దృష్టి కేంద్రీకరించాలని సంబంధిత వ్యక్తులు, సంస్థలకు మోడీ విజ్ఞప్తి చేశారు. 'వ్యవసాయం, గ్రామీణ సంపద'పై బడ్జెట్ అనంతర వెబినార్లో ప్రధాని ప్రసంగిస్తూ, తన మూడవ విడతలో నిరంతర విధానపరమైన దృక్పథంతో 'వికసిత్ భారత్' కోసం ప్రభుత్వ కొత్త లక్ష్యం విస్తరణను బడ్జెట్ ప్రతిబింబిస్తోందని నొక్కిచెప్పారు. 'ఈ ఏడాది బడ్జెట్ను శీఘ్రగతిని అమలు పరచడం ప్రధానం. బడ్జెట్ రూపొందింది, మా మొత్తం దృష్టి కార్యాచరణపైనే' అని మోడీ తెలిపారు. బడ్జెట్ అమలులో 'ప్రతిబంధకాలను, లోటుపాట్లను' సంబంధిత వ్యక్తులు, సంస్థలు గుర్తించాలని ఆయన సూచించారు. బడ్జెట్కు ముందు సంబంధిత వ్యక్తులు, సంస్థల నుంచి సమీకరించిన వివరాలు, సూచనలు దాని రూపకల్పనలో తోడ్పడ్డాయని మోడీ తెలిపారు. 'ఇప్పుడు ఈ బడ్జెట్ను మరింత సమర్థంగా అమలు చేయవలసిన అగత్యం ఉంది. మెరుగైన ఫలితం కోసం సంబంధిత వ్యక్తులు, సంస్థల పాత్ర కూడా మరింత కీలకం' అని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయాన్ని వృద్ధికి తొలి ఇంజన్గా పరిగణిస్తున్నారని, వ్యవసాయ వృద్ధి, గ్రామీణ సౌభాగ్యం సాధించాలనే జంట లక్ష్యాలతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన తెలిపారు. ప్రభుత్వం 'వికసిత్ భారత్' లక్ష్యం సాధించేందుకు నిబద్ధమై ఉందని, ఏ రైతూ వెనుకబడి ఉండకుండా , ప్రతి రైతూ పురోగమించేలా చూసేందుకు కృషి

మిగతా 2లో

## తీన్మార్ మల్లన్న సస్పెన్షన్పై స్పందించిన పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

- కులగణన పత్రాలను తగులబెట్టడాన్ని తీవ్రంగా పరిగణించామన్న టీపీసీసీ చీఫ్
- పార్టీ షోకాజ్ నోటీసులు జారీ చేస్తే స్పందించలేదని ఆగ్రహం
- పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా చర్యలు తప్పవని హెచ్చరిక



**హైదరాబాద్:** పార్టీ నుండి తీన్మార్ మల్లన్న సస్పెన్షన్పై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. తీన్మార్ మల్లన్న కులగణన పత్రాలను తగులబెట్టారని, దీనిని తీవ్రంగా పరిగణించినట్లు చెప్పారు. పార్టీ షోకాజ్ నోటీసులు జారీ చేస్తే, దానికి కూడా స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని అంశాలను పరిశీలించిన తర్వాతే తీన్మార్ మల్లన్నను పార్టీ

మిగతా 2లో



2లో

## పిల్లలను అన్ని షోలకు అనుమతించాలి : తెలంగాణ హైకోర్టు

- మల్టీప్లెక్స్ థియేటర్లకు హైకోర్టులో ఊరట
- 16 ఏళ్ల లోపు పిల్లలను అన్ని షోలకు అనుమతించాలని సవరణ ఉత్తర్వులు జారీ
- మరోవైపు బెనిఫిట్, ప్రీమియర్, స్పెషల్ షోలకు అనుమతి నిరాకరణ
- తదుపరి విచారణను మార్చి 17కు వాయిదా

## మీరు పూర్తి చేసుంటే.. ఇలా జరిగేది కాదేమో

- జూపల్లి





2



2లో

## గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసం నాకే అర్థం కావడం లేదు : సీఎం చంద్రబాబు

# వ్యవసాయ బడ్జెట్‌ను సత్వరం అమలు చేయాలి

చేస్తున్నామని మోడీ చెప్పారు. 'మనం దేశ వ్యవసాయ సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించుకుని మరిన్ని లక్ష్యాలు సాధించవలసిన అవసరం ఉంది' అని ప్రధాని ఉద్బోధించారు. వ్యవసాయ రంగంలో సాధించిన రికార్డు విజయాల గురించి ప్రధాని ప్రధానంగా ప్రస్తావించారు. ఆహారధాన్యాల ఉత్పత్తి ఒక దశాబ్దం క్రితనాటి 265 మిలియన్ టన్నుల నుంచి ప్రస్తుతం 330 మిలియన్ టన్నులకు పెరిగిందని, అదేవిధంగా ఉద్యాన పంటల ఉత్పత్తి 350 మిలియన్ టన్నులు దాటిందని ఆయన తెలియజేశారు. మోడీ ప్రత్యేకంగా పిఎం ధన్ ధాన్య కృషి యోజన గురించి ప్రస్తావించారు. అది తనకు 'ఎంతో ముఖ్యమైన పథకం' అని ఆయన అభివర్ణించారు. ఆ పథకం తక్కువ పంట ఉత్పత్తులు ఉన్న 100 జిల్లాలపై దృష్టి కేంద్రీకరిస్తుందని ఆయన తెలిపారు. ఐసిఎఆర్ కృషిని కూడా ప్రధాని ప్రస్తావించారు. 2014, 2024 మధ్య 2900 పైచిలుకు కొత్త ఆహారధాన్యాలు, పప్పుధాన్యాలు, చెరకు, తదితర పంటల వంగడాలను ఆధునిక సాధనాలను ఉపయోగించి అభివృద్ధి చేసినట్లు మోడీ తెలియజేశారు. ఆ కొత్త వంగడాలు రైతులకు సరసమైన ధరలకు అందుబాటులో ఉండేలా చూడవలసి ఉంటుందని మోడీ చెప్పారు. ఆరు సంవత్సరాల క్రితం ప్రారంభించినప్పటి నుంచి పిఎంకిసాన్ పథకం కింద 11 కోట్ల మంది రైతులకు సుమారు రూ. 3.75 లక్షల కోట్లను నేరుగా బదిలీ చేసినట్లు ప్రధాని వెల్లడించా

భారతీయ ఉత్పత్తులు విదేశాలకు వెళుతున్నాయని, ప్రపంచవ్యాప్తంగా తమ ఉనికిని చాటుకుంటున్నాయని ప్రధాని నరేంద్ర మోడీ శనివారం ఉద్ఘాటించారు.

తన 'స్థానికంకోసం ఎలుగెత్తి చాటాలి' ప్రచారోద్యమం సత్ఫలితాలు సాధిస్తోందని ఆయన చెప్పారు. ఢిల్లీలో ఎన్‌ఎక్స్‌టి కాన్‌క్లేవ్‌లో ప్రధాని మోడీ మాట్లాడుతూ, భారత్ అపరిమిత సృజనల భూమిగా మారుతోందని, అందుబాటులో పరిష్కారాలు కనుగొంటున్నదని, ప్రపంచానికి వాటిని సూచిస్తోందని తెలిపారు. ఈ కాన్‌క్లేవ్‌లోనే 'న్యూస్‌ఎక్స్ వరల్డ్' చానెల్‌ను ఆవిష్కరించడమైంది.

'ప్రపంచం 21వశతాబ్దపు భారత్‌ను ఆసక్తితో పరికిస్తున్నది. ప్రపంచం అంతటి నుంచి ప్రజలు భారత్‌ను సందర్శించి అవగాహన చేసుకోవాలని వాంఛిస్తున్నారు' అని మోడీ తెలియజేశారు. దేశం ఇప్పుడు తయారీ కేంద్రంగా, 'ప్రపంచ కారానా'గా ఆవిర్భవిస్తోందని ప్రధాని వెల్లడించారు. 'దశాబ్దాలుగా భారత్‌ను తమ పెరటి విభాగంగా ప్రపంచం పరిగణిస్తుండేది. ఇప్పుడు భారత్ ప్రపంచానికి కొత్త కర్మాగారంగా మారుతోంది. మేము ఇక ఎంత మాత్రం శ్రామికశక్తి కాము, కానీ దానికి బదులు ప్రపంచ శక్తిగా మారుతున్నాం' అని మోడీ చెప్పారు.

భారత పెరుగుతున్న రక్షణ ఉత్పత్తులు తమ ఇంజనీరింగ్, సాంకేతిక బలాన్ని ప్రపంచానికి చాటిచెబుతున్నాయని ప్రధాని ఉద్ఘాటించారు. 'ఎలక్ట్రానిక్స్ నుంచి ఆటోమొబైల్ రంగం వరకు ప్రపంచం భారత స్థాయిని, సత్తాను తిలకించింది. భారత్ ప్రపంచానికి కేవలం ఉత్పత్తులను సమకూరుస్తుండడమే కాకుండా గ్లోబల్ సప్లయి చైన్‌లో విశ్వసనీయ, ఆధారపడదగిన భాగస్వామిగా మారుతోంది' అని మోడీ చెప్పారు. వివిధ రంగాల్లో భారత నాయకత్వం ఏళ్ల తరబడి కఠిన శ్రమ, వ్యూహాత్మక విధాన నిర్ణయాల ఫలితమని ప్రధాని పేర్కొన్నారు.

దేశం సెమీకండక్టర్లను, విమానవాహక నౌకలను తయారు చేస్తున్నదని, 'మఖానా', చిరుధాన్యాలు వంటి సూపర్ ఆహారాలను, ఆయుష్ ఉత్పత్తులను, యోగాను ప్రపంచవ్యాప్తంగా స్వాగతిస్తున్నారని మోడీ తెలియజేశారు.

భారత్ ప్రపంచానికి సున్నా సిద్ధాంతాన్ని అందజేసిన భూమి అని, అది ఇప్పుడు అపరిమిత సృజనల భూమిగా మారుతోందని ప్రధాని చెప్పారు. 'ప్రపంచానికి భద్రమైన, వ్యయనియంత్రిత డిజిటల్ చెల్లింపు వ్యవస్థ అవసరమైనప్పుడు భారత్ యుపిఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్)ను అభివృద్ధి చేసింది.

ఇప్పుడు ఫ్రాన్స్, యుఎఇ, సింగపూర్ వంటి దేశాలు తమ ఆర్థిక వ్యవస్థల్లో యుపిఐని మిళితం చేసుకుంటున్నాయి' అని ఆయన తెలిపారు. కొవిడ్ 19 మహమ్మారి సమయంలో భారతీయ వ్యాక్సిన్ ప్రపంచానికి దేశ నాణ్యమైన ఆరోగ్య సేవ పరిష్కారాలను ప్రదర్శించిందని ప్రధాని తెలియజేశారు.

ఆరోగ్య సేతు యాప్ ప్రపంచ ప్రయోజనార్థం సార్వత్రిక వనరుగా మారిందని మోడీ చెప్పారు. బిజెపి నాయకత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం మూడవ విడత తిరిగి ఎన్నిక కావడం ప్రజల నమ్మకాన్ని ప్రదర్శించిందని ప్రధాని చెప్పారు. భారత్ నుంచి కొత్త ప్రపంచ వార్తా చానెల్ దేశ విజయాలను ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేస్తుందనే ఆశాభావాన్ని మోడీ వ్యక్తం చేశారు.

## మీరు పూర్తి చేసుంటే.. ఇలా జరిగేది కాదేమో: జూపల్లి

**నాగర్‌కర్నూల్ :** ఎస్‌ఎల్‌బిసి ప్రమాదంలో చిక్కుకుపోయిన వారిని వెలికి తీసేందుకు టన్నెల్ బోరింగ్ మిషన్‌ను కట్టింగ్ చేస్తున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. మనుషులు ఆనవాళ్లు ఉన్నచోట తవ్వకాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. 5-8 మీటర్ల మట్టి దిబ్బ కింద నలుగురి ఆనవాళ్లు స్కానింగ్‌లో కనిపించాయని.. మరో నలుగురు టన్నెల్ బోరింగ్ మిషన్ కింద ఉన్నట్లు తెలుస్తోందని స్పష్టం చేశారు. సహాయక చర్యల్లో మొత్తం 11 విభాగాల వాళ్లు పని చేస్తున్నారని పేర్కొన్నారు.

పనులు వేగంగా జరగటం లేదని విమర్శిస్తున్నకొందరికి లోపల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో తెలియదని ఆయన మండిపడ్డారు. కాళేశ్వరంలో 200 కి.మి. సొరంగం తవ్వామని అంటున్న హరీశ్ రావు.. పదేళ్లలో ఎస్‌ఎస్‌బిసిలో 20 కి.మి.లు టన్నెల్ ఎందుకు తవ్వలేదు అని ప్రశ్నించారు.

గత పదేళ్లలో ఎస్‌ఎల్‌బిసి పూర్తి చేసి ఉంటే ఇప్పుడు ఈ ఘటన జరిగేది కాదేమో అని ఆయన అన్నారు. గల్లంతైన వారి ఆచూకీ మరికొద్ది గంటల్లోనే లభించే అవకాశం ఉందని తెలిపారు.ఎస్-ఎల్‌బీసీ సొరంగంలో గల్లంతైన ఎనిమిది మంది ఆచూకీ మరికొన్ని గంటల్లో లభించే అవకాశముందని తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. టన్నెల్ బోరింగ్ మిషన్‌ను కట్ చేస్తున్నామని తెలిపారు. మనుషుల ఆనవాళ్లు ఉన్నచోట తవ్వకాలు జరుగుతున్నట్లు చెప్పారు. ఎస్‌ఎల్‌బీసీ సహాయక చర్యలపై ఆయన మాట్లాడుతూ, 5.8 మీటర్ల మట్టిదిబ్బ కింద నలుగురి ఆనవాళ్లు స్కానింగ్‌లో కనిపించాయని అన్నారు. మరో నలుగురు టన్నెల్ బోరింగ్ మిషన్ కింద ఉన్నట్లుగా తెలుస్తోందని వెల్లడించారు. సహాయక చర్యల్లో మొత్తం 11 విభాగాల వాళ్లు పని చేస్తున్నారని ఆయన తెలిపారు.

పనులు వేగంగా జరగడం లేదని కొందరు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. కానీ ఎస్‌ఎల్‌బీసీ సొరంగంలో లోపల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో వాళ్లకు తెలియదని విమర్శించారు.కాళేశ్వరం ప్రాజెక్టు కోసం 200 కిలోమీటర్ల సొరంగం తవ్వినట్లు హరీశ్ రావు చెబుతున్నారని, మరి గత పదేళ్లలో ఎస్‌ఎల్‌బీసీలో 20 కిలోమీటర్లు కూడా ఎందుకు తవ్వలేదో చెప్పాలని ప్రశ్నించారు.

బీఆర్‌ఎస్ పదేళ్ల కాలంలో దీనిని పూర్తి చేసి ఉంటే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదేమోనని వ్యాఖ్యానించారు.

# గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసం నాకే అర్థం కావడం లేదు: సీఎం చంద్రబాబు

- చిత్తూరు జిల్లాలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- జీడీ నెల్లూరులో ప్రజా వేదిక సభ - పేదల జీవితాల్లో వెలుగు రావాలనేదే తన ఆకాంక్ష అని వెల్లడి

**అమరావతి:** ఏపీ సీఎం చంద్రబాబు చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజా వేదిక సభలో ఆయన ప్రసంగించారు. పేదల జీవితాల్లో వెలుగు రావాలనేదే తన ఆకాంక్ష అని స్పష్టం చేశారు. గత ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు, ఆ ఐదేళ్లలో జరిగిన విధ్వంసం నాకే అర్థం కావడం లేదు అని వ్యాఖ్యానించారు. అయితే, ప్రజలు వెంటనే తెలుసుకుని కూట మి ప్రభుత్వాన్ని తీసుకువచ్చారని చంద్రబాబు వెల్లడించారు. ప్రతి నెల ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందిస్తున్నామని, ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునేందుకు నిత్యం కృషి చేస్తున్నామని చెప్పారు.

ప్రభుత్వం నుంచి అందే ప్రతి సేవ కూడా సెల్ ఫోన్ సాయంతో అందించే ందుకు శ్రీకారం చుట్టామని చెప్పారు. డ్రోన్ ద్వారా ఎరువులు, పురుగుమందులతో వ్యవసాయంలో ఆధునికీకరణకు చర్యలు తీసుకుంటున్నామని... అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన ద్వారా పేదల జీవితాల్లో మార్పులు తీసుకువస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. సంపద ఎలా సృష్టించాలనే దానిపై నిత్యం ఆలోచిస్తున్నా మని అన్నారు. "కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 మాసాల్లోనే 12.9 శాతం వృద్ధి రేటు నమోదు చేశాం. కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో కలిసి చేసే పనులపై ప్రత్యేకంగా దృష్టి సారించాం.

మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చి పనులు త్వరగా పూర్తయ్యేలా చూస్తున్నాం" అని చంద్రబాబు వివరించారు. ఇక, నాగరిక ప్రపంచంలో పారిశుద్ధ్యం చాలా అవసరం అని అన్నారు.

గ్రామాల్లోనూ, పట్టణాల్లోనూ పరిస్థితులు మెరుగుపరుస్తున్నామని... మరో రెండు నెలల్లో రహదారులపై గుంతలు పూడ్చడం పూర్తవుతుందని చెప్పారు.

# మూడో ప్రపంచ యుద్ధం తప్పదా..?

ప్రపంచ కూటమి అండ ఉంటే తప్ప పెద్ద దేశం రష్యాను ఎదురించడం సాధ్యం కాదని భావించింది. అగ్రరాజ్యం అమెరికా సహా 2 నార్త్ అమెరికన్ దేశాలు, 30 యురోపియన్ దేశాలతో ఏర్పడ్డ సైనిక కూటమి "నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్"లో సభ్యత్వం తీసుకుంటే రష్యా ఆక్రమణలను తిప్పికొట్టవచ్చని ఉక్రెయిన్ భావించింది. నాటో సభ్య దేశాలు సైతం ఉక్రెయిన్‌ను చేర్చుకునేందుకు సానుకూలత వ్యక్తం చేశాయి. కానీ రష్యా ఈ చర్యను తీవ్రంగా వ్యతిరేకించింది. నాటోలో చేరితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించింది. అయినా సరే ఉక్రెయిన్ వినకపోవడంతో.. రష్యా ఒక్కసారిగా యుద్ధం మొదలుపెట్టింది. రష్యా ఆక్రమణను వ్యతిరేకించే క్రమంలో నాటో దేశాలన్నీ ఉక్రెయిన్‌కు అండగా నిలిచాయి. ఆయుధాలు, అస్త్రాలు అందజేసి రష్యాను నిలువరించాయి. ఫలితంగా రష్యాతో మొదలైన యుద్ధం మూడేళ్లు పూర్తయినా కొనసాగుతూ వచ్చింది.

**ఇప్పుడేం జరిగింది?**

అమెరిలో డెమోక్రట్ల ప్రభుత్వం పోయి రిపబ్లికన్లు అధికారంలోకి వచ్చారు. డోనాల్డ్ ట్రంప్ మొదటి నుంచి రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని వ్యతిరేకించారు. తాను అధికారంలో ఉండి ఉంటే అసలు ఈ రెండు దేశాల మధ్య యుద్ధం వచ్చేదే కాదని గతంలోనే పలుమార్లు వ్యాఖ్యానించారు. ఇప్పుడు రెండోసారి అమెరికా అధ్యక్ష పగ్గాలు చేపట్టిన తర్వాత ఉక్రెయిన్‌కు అందించే సైనిక సహాయాన్ని నిలిపేశారు. రష్యాతో శాంతి చర్చలు జరపాలని, తాము మధ్యవర్తిత్వం వహిస్తామని ప్రకటించారు. అన్నట్టుగానే సౌదీ అరేబియా వేదికగా ఉన్నతస్థాయి చర్చలు జరిగాయి. కానీ వాటిలో ఎలాంటి పురోగతి కనిపించలేదు. శాంతి ప్రయత్నాల్లో భాగంగా ఉక్రెయిన్ భూభాగంపై ఉన్న అరుదైన ఖనిజాల వెలికితీతకు తమను అనుమతించాలని అమెరికా ప్రతిపాదించింది. దీనిపై చర్చించి ఒప్పందాలు కుదుర్చుకోవడం కోసం ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ అమెరికాలో పర్యటించారు. అయితే తమకు సైనిక సహాయాన్ని నిలపవద్దని, రష్యా దురాక్రమణ ప్రయత్నాలకు అడ్డుకట్ట వేయకపోతే తాము మరింత నష్టపోతామని చెప్పుకొచ్చారు. అకస్మాత్తుగా సైనిక సహాయాన్ని తగ్గించడం సరికాదంటూ కాస్త పరుషంగా మాట్లాడారు.

సరిగ్గా ఈ వైఖరే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు ఆగ్రహం తెప్పించింది. ఇన్నేళ్లుగా సాయం చేస్తున్న దేశంతో ఉక్రెయిన్ అధ్యక్షుడు ప్రవర్తించే తీరు ఇది కాదని అమెరికా అధ్యక్ష, ఉపాధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్, జేడీ వాన్స్ ఇద్దరూ మీడియా కెమేరాల ముందే జెలెన్‌స్కీతో వాదులాడారు. ఏమాత్రం కృతజ్ఞత లేకుండా అమర్యాదకరంగా ప్రవర్తిస్తున్నారంటూ మండిపడ్డారు. జెలెన్‌స్కీ లక్షల మంది ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, ఇది మూడో ప్రపంచ యుద్ధానికి దారితీసేలా ఉందని ట్రంప్ అసహనం, ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో చర్చలు అర్థాంతరంగా ముగిశాయి. ఖనిజాల ఒప్పందంపై సంతకం చేయకుండానే జెలెన్‌స్కీ తమ దేశానికి వెనుదిరిగారు.అనంతరం ఇరు దేశాధినేతలు సోషల్ మీడియాలో భిన్న ప్రకటనలు చేశారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను ఉగ్రవాదిగా అభివర్ణిస్తూ.. లక్షల మంది ప్రాణాలు బలితీసుకున్న హంతకుడు, నియంత విషయంలో రాజీపడాల్సిన అవసరం లేదని జెలెన్‌స్కీ అన్నారు. యుద్ధాన్ని ప్రారంభించిందే పుతిన్ అని గుర్తుచేశారు. మరోవైపు ట్రంప్ కూడా ఒక ప్రకటన చేస్తూ.. జెలెన్‌స్కీ శాంతి కాంక్షించే వ్యక్తి కాదని విమర్శించారు. తాము తక్షణమే శాంతి నెలకొల్పాలని చూస్తుంటే.. జెలెన్‌స్కీ మాత్రం మరో పదేళ్లు యుద్ధం కొనసాగించాలన్న ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

**ఇజ్రాయిల్ విషయంలోనూ అదే తీరు**

ఇజ్రాయిల్‌పై ఒక్కసారిగా పాలస్తీనాకు చెందిన హమాస్ సంస్థ విరుచుకుపడి విచక్షణారహితంగా సామాన్యులను ఊచకోత కోయడంతో ఆ దేశం పాలస్తీనాతో యుద్ధానికి దిగింది. హమాస్ చేతిలో బందీలుగా ఉన్న ఇజ్రాయిలీలను విడిపించుకునే ప్రయత్నాల్లో భాగంగా పాలస్తీనా గాజా స్ట్రిప్‌ను దాదాపుగా ధ్వంసం చేసింది. ఏడాదికిపైగా సాగిన పోరాటంలో పాలస్తీనా, ఆ దేశానికి మద్దతిచ్చిన లెబనాన్, ఇరాన్ దేశాలు కూడా నష్టపోయాయి. ఈ క్రమంలో శాంతిని నెలకొల్పేందుకు ప్రపంచ దేశాలు రంగంలోకి దిగాయి. తొలి దశ కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. అది నేటితో (మార్చి 1) ముగియనుండడంతో ఈజిప్ట్ రాజధాని కైరోలో మొదలైన రెండో దశ చర్చలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అమెరికా, ఖతార్, ఈజిప్ట్ దేశాలు ఈ చర్చలకు మధ్యవర్తిత్వం వహించాయి. చివరకు ఇవి కూడా సఫలీకృతం కాలేదు.

**అమెరికా తీరే అంత**

అమెరికా తన అవసరాలు, ప్రయోజనాలే పరమావధిగా వ్యవహరిస్తుందని.. ఈ క్రమంలో ఇతర దేశాలు ఏమైపోయినా తనకేం పట్టనట్టుగా ఉంటుందని అంతర్జాతీయంగా ఉన్న విమర్శ. అమెరికాతో శతృవుగా ఉండడం ప్రమాదకరమని, కానీ మిత్రుడిగా ఉండడం ప్రాణాంతకమని హెన్రీ కిస్సింజర్ చెప్పిన మాటలను ఇప్పుడు ప్రపంచదేశాలు గుర్తుచేసుకుంటున్నాయి.

అమెరికాను నమ్ముకుని యుద్ధంలోకి దిగిన ఉక్రెయిన్ చివరకు ఒంటరిగా మారింది. అయితే ఉక్రెయిన్ ఒంటరి కాదని, తమ మద్ధతు ఉంటుందని ఫ్రాన్స్ సహా మరికొన్ని యురోపియన్ దేశాలు చెబుతుంటే, యూరోపియన్ యూనియన్లోని మరికొన్ని దేశాలు 'శాంతి' నెలకొల్పాలన్న ట్రంప్ ప్రయత్నాలను సమర్థిస్తున్నాయి.

తమ ప్రయోజనాల కోసం ఇతర దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం, ఆ తర్వాత గాలికి వదిలేసి వెళ్లిపోవడం అమెరికాకు అలవాటేనని కొందరు అంతర్జాతీయ వ్యవహారాల నిపుణులు చెబుతున్నారు. ఇరాక్ దేశాధ్యక్షుడిగా ఉన్న సద్దాం హుస్సేన్‌ను గద్దె దించడం, అఫ్ఘనిస్తాన్‌లో తాలిబన్లకు వ్యతిరేకంగా ప్రజా ప్రభుత్వానికి మద్దతివ్వడం.. తర్వాత ఒక్కసారిగా ఉపసంహరించుకుని వెనక్కి వెళ్లిపోవడం.. ఇలా చెప్పుకుంటే పోతే చాలా ఉదాహరణలు ఉన్నాయని వారంటున్నారు. ఏదేలా ఉన్నా.. ఇప్పుడు ఉక్రెయిన్ విషయంలో అమెరికా వ్యవహరిస్తున్న తీరుపై భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై సస్పెన్షన్ వేటు

**హైదరాబాద్ :** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్ కుమార్)కు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం షాకిచ్చింది. ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది.

ఈ మేరకు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ వెల్లడించింది. పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారన్న కారణంతో ఆయనకు ఫిబ్రవరి 5న టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 12లోపు వివరణ ఇవ్వాలని పేర్కొంది. అయితే, తీన్మార్ మల్లన్న నుంచి ఎలాంటి వివరణ రాలేదు. ఈ నేపథ్యంలో పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

## కమిషనర్ సీరియస్ వార్నింగ్..

**హైదరాబాద్ :** పోలీస్ స్టేషన్‌లలో సివిల్ పంచాయతీలు చేసినా.. కాసుల కోసం కేసులను పక్కదారిపట్టించి సెటిల్‌మెంట్లకు పాల్పడినా సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటానని సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ హెచ్చరించినట్లు తెలిసింది. కమిషనరేట్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ స్థాయి నుంచి ఏసీపీల వరకు ప్రతి అధికారిపై ప్రత్యేక నిఘా పెట్టామని తెలిపారు. ఇటీవల విధి నిర్వహణలో నిర్లక్ష్యం, అవినీతి ఆరోపణలు ఎదుర్కొడమే కాకుండా మహిళా పోలీసులపట్ల అసభ్యంగా మాట్లాడిన బోరబండ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ (ఎస్‌హెచ్‌వో, డీఐ)లపై బదిలీ వేటు వేశారు. ఒకరిని ట్రాఫిక్ విభాగానికి, మరొకరిని మరో పోలీస్ స్టేషన్ డీఐగా బదిలీ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. బండబూతుల స్టేషన్ శీర్షికతో 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. దీంతో ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకున్నారు..

## తీన్మార్ మల్లన్న సస్పెన్షన్‌పై స్పందించిన పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

నుంచి సస్పెండ్ చేసినట్లు చెప్పారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా చర్యలు తప్పవని హెచ్చరించారు.ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణనను తీన్మార్ మల్లన్న తప్పుబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. పార్టీలో ఉంటూ పార్టీ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడటం, కులగణన పత్రాలను తగులబెట్టడంతో ఫిబ్రవరి 5న కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. పార్టీ వ్యతిరేక చర్యలపై వివరణ కోరింది. ఫిబ్రవరి 12వ తేదీలోపు వివరణ ఇవ్వాలని ఆ నోటీసుల్లో పేర్కొంది. గడువులోగా తీన్మార్ మల్లన్న నుంచి సమాధానం రాకపోవడంతో తాజాగా సస్పెండ్ చేసింది.

## పిల్లలను అన్ని షోలకు అనుమతించాలి: తెలంగాణ హైకోర్టు

**హైదరాబాద్ :** తెలంగాణలోని మల్టీప్లెక్స్ థియేటర్లకు హైకోర్టులో ఊరట లభించింది. 16 ఏళ్ల లోపు పిల్లలను అన్ని షోలకు అనుమతించాలని న్యాయస్థానం సవరణ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జనవరి 21న ఇచ్చిన ఉత్తర్వులను సవరించింది. మరోవైపు తెలంగాణలో బెనిఫిట్, ప్రీమియర్, స్పెషల్ షోలకు అనుమతి నిరాకరించింది. తదుపరి విచారణను మార్చి 17కు వాయిదా వేసింది. సినిమా టికెట్ల ధరల పెంపు, ప్రత్యేక షోల అనుమతి వ్యవహారంపై దాఖలైన పిటిషన్ల విచారణ సమయంలో జస్టిస్ బి. విజయ్ సేన్‌రెడ్డి ధర్మాసనం ఇటీవల కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. సెకండ్ షోలకు పిల్లలు వెళ్లడం ద్వారా వారి ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు.

న్యాయవాది వాదనలతో ఏకీభవించిన కోర్టు... రాత్రి 11 గంటల నుంచి ఉదయం 11 గంటల వరకు 16 ఏళ్ల లోపు పిల్లలను థియేటర్లలోకి అనుమతించొద్దని ఆదేశాలు జారీ చేసింది. అలాగే ఈ విషయమై అన్ని వర్గాలతో చర్చించి తగు నిర్ణయం తీసుకోవాలని సూచించింది. ఈ క్రమంలో మల్టీప్లెక్స్ యాజమాన్యాలు హైకోర్టు ఉత్తర్వులపై మధ్యంతర పిటిషన్ దాఖలు చేశాయి. పిల్లల ప్రవేశంపై ఆంక్షల కారణంగా తాము ఆర్థికంగా నష్టపోతున్నామని తమ పిటిషన్‌లో పేర్కొన్నాయి. దీనిపై రాష్ట్ర సర్కార్ నిర్ణయం తీసుకునేవరకు హైకోర్టు ఆంక్షలను ఎత్తివేయాలని కోరాయి. తాజాగా ఈ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం గత ఉత్తర్వులను సవరించి, 16 ఏళ్ల లోపు పిల్లలను అన్ని షోలకు అనుమతించాలని తెలిపింది.

## జ్వరం వచ్చిందా.. అయితే ఈ ఆహారాలను ఎట్టి పరిస్థితిలోనూ తినకండి..!

జ్వరం వచ్చిందంటే చాలు.. చాలా మంది ఆహారాన్ని అసలు తీసుకోరు. ఇక కొందరు అయితే తమకు నచ్చిన ఆహారాలను తింటుంటారు. డైట్‌ను పాటించరు. దీంతో జ్వరం తీవ్రత ఎక్కువవు తుంది. ఆపైన ఇబ్బందులు పడతారు. అయితే జ్వరం వచ్చిన వారు ఆహారం విషయంలో కచ్చితంగా నియమాలను పాటించాలి. ముఖ్యంగా కొన్ని రకాల ఆహారాలను తినకూడదు, కేవలం కొన్ని ఆహారాలనే తినాలి. డైట్ పాటించకపోతే జ్వరం తీవ్రత పెరిగి ప్రమాదకరమైన పరిస్థితులు వచ్చే అవకాశాలు ఉంటాయి. ఇక జ్వరం వచ్చిన వారు ఎట్టి పరిస్థితిలోనూ పాఉ, చీజ్, పెరుగు వంటి పాల ఉత్పత్తులను తీసుకోకూడదు. ఇవి మ్యూకస్ ఉత్పత్తిని పెంచుతాయి. దీంతో శ్వాసకోశ వ్యవస్థపై ఒత్తిడి పడుతుంది. కనుక జ్వరం వచ్చిన వారు పాలు లేదా పాల ఉత్పత్తులకు దూరంగా ఉంటే మంచిది.

**తీపి పదార్థాలు..** జ్వరం వచ్చినవారు ఎట్టి పరిస్థితిలోనూ తీపి పదార్థాను తినకూడదు. ముఖ్యంగా చక్కెర అధికంగా ఉండే ఆహారాలను తినకూడదు. తింటే శరీర రోగ నిరోధక వ్యవస్థ బలహీనంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి తగ్గుతుంది. దీంతో శరీరం వాపులకు గురవుతుంది. ఫలితంగా ఇన్‌ఫెక్షన్ మరింత పెరిగే ప్రమాదం ఉంటుంది. దీంతో జ్వరం తీవ్రత కూడా పెరుగుతుంది. కాబట్టి జ్వరం ఉంటే తీపి పదార్థాల జోలికి వెళ్లకండి. కొందరు జ్వరం ఉన్నా కూడా లెక్క చేయకుండా మాంసాహారం తింటారు. కానీ అలా చేస్తే కొవ్వులు శరీరంలో అధికంగా చేరి జీర్ణవ్యవస్థపై భారం పడుతుంది. ఆహారాన్ని శరీరం సరిగ్గా జీర్ణం చేయలేదు. అజీర్తి, గ్యాస్, విరేచనాలు వంటి సమస్యలు ఏర్పడే అవకాశాలు ఉంటాయి. కనుక జ్వరం వచ్చినప్పుడు మాంసాహారానికి కూడా దూరంగా ఉండండి.

**ఫైబర్ ఆహారాలు..** ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలను తింటే మనకు ఎంతగానో మేలు జరుగుతుంది. అయితే జ్వరం వచ్చినప్పుడు మాత్రం ఇలాంటి ఆహారాలను తినకూడదు. తేలిగ్గా జీర్ణం అయ్యే ఆహారాలనే తినాలి. ఫైబర్ ఉండే తృణ ధాన్యాలు, బీన్స్, ఆకుకూరలు, కూరగాయలను తింటే అవి జీర్ణం అయ్యేందుకు సమయం పడుతుంది. జీర్ణ వ్యవస్థపై భారం పడుతుంది. దీంతో సమస్య మరింత ఎక్కువవుతుంది. కనుక జ్వరం వచ్చిన వారు ఈ ఆహారాలకు కూడా దూరంగా ఉండాల్సిందే. జ్వరం వచ్చిన వారు నిమ్మజాతికి చెందిన పండ్లను తినకూడదు. వీటిల్లో విటమిన్ సితోపాటు ఆమ్లాలు అధికంగా ఉంటాయి. జ్వరం వచ్చిన వారు తింటే గొంతులో, పొట్టలో అసౌకర్యం ఏర్పడే అవకాశాలు ఉంటాయి. దీంతో గ్యాస్, కడుపు ఉబ్బరం వస్తాయి. కాబట్టి జ్వరం వస్తే సిట్రస్ పండ్లను కూడా తినకూడదు.

**టీ, కాఫీ..** జ్వరం వచ్చిన వారు కొందరు టీ, కాఫీలను ఎడా పెడా తాగుతుంటారు. కానీ ఇలా చేస్తే వాటిల్లో ఉండే కెఫీన్ నిద్రకు భంగం కలిగిస్తుంది. దీని వల్ల జ్వరం నుంచి త్వరగా కోలుకోలేరు. కనుక జ్వరం ఉన్నవారు టీ, కాఫీలను మరీ ఎక్కువగా సేవించకూడదు. ఒక మోస్తరుగా తీసుకోవచ్చు. జ్వరం వచ్చినవారు ఎట్టి పరిస్థితిలోనూ మద్యం సేవించకూడదు. మద్యం సేవిస్తే సహజంగానే శరీరం డీహైడ్రేషన్ బారిన పడుతుంది. శరీరంలోని ద్రవాలు వేగంగా బయటకు పోతాయి. దీనికి తోడు శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. ఇవి జ్వరం ఉన్నవారికి మంచివి కావు. జ్వరం సమస్యను మరింత ఎక్కువ చేస్తాయి. కనుక జ్వరం ఉంటే మద్యం జోలికి వెళ్లకూడదు. అలాగే వేయించిన ఆహారాలు, నూనె పదార్థాలు, ప్రాసెస్ చేయబడిన ఆహారాలు వంటి వాటిని కూడా జ్వరం వచ్చిన వారు తినకూడదు. ఇవి జీర్ణ వ్యవస్థపై భారం వేస్తాయి. కాబట్టి వీటికి దూరంగా ఉండాలి.

## సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్వోసీ అందజేసిన ఉమాదేవి సురేష్ కుమార్ షెట్కార్ పార్లమెంట్ సభ్యులు



**సత్య మేవ జయతే బినారాయణఖేడ్ :** జహీరాబాద్ నియోజికవర్గం జహీరాబాద్ మండల్ అల్లీపూర్ గ్రామానికి చెందిన జి. మహేష్ C/O జి.రాములు అత్యవసర చికిత్స నిమిత్తం జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ ఆదేశల మేరకు సీఎం సహాయనిది నుండి మంజూరైనా 50(వేల)loc చెక్కను ఎంపీ గారి సతీమణి ఉమాదేవి సురేష్ కుమార్ షేట్కార్ బాధితుడి కుటుంబ బంధువులు అందించి మాట్లాడుతూ పేదల పాలిట సీఎం సహాయనిది ఫండ్ వరం లాంటిదని తెలిపారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే నాయిని

**- వరంగల్ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన సందర్భంగా సీఎంకి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే నాయిని జిల్లా నేతలు**



**వరంగల్ ,మార్చి 1 సత్యమేవ జయతే:** వరంగల్ ప్రజల కోరిక మామునూరు విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హైదరాబాద్ లో ముఖ్యమంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి జిల్లా ప్రజల పక్షాన ప్రజా ప్రతినిధుల పక్షాన ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే నాయిని ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి పార్లమెంట్ సభ్యులు శ్రీమతి కడియం కావ్యా పోరిక బలరాం నాయక్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి రేవూరి ప్రకాష్‌రెడ్డి కే ఆర్ నాగరాజు మురళి నాయక్ మరియు దొమ్మటి సాంబయ్య ఉన్నారు.

## పెళ్లి ప్రధనం వేడుకల్లో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు




**సత్యమేవ జయతే నారాయణఖేడ్ :** నారాయణ ఖేడ్ మండల పరిధిలోని ర్యకల్ గ్రామ ఆప్తులు సంజీవరెడ్డి కుమార్తె యొక్క పెళ్లి ప్రధనం వేడుకల్లో పాల్గొని పెళ్లి కుమార్తెకి ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారితోపాటు మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

### తీన్మార్ మల్లన్న సస్పెండ్ ను ఖండిస్తున్నాం

### రెడ్లకు ఒక న్యాయం బీసీలకు ఇంకో న్యాయమా ?

### దళిత బహుజన ఉద్యమ నాయకుడు మాదాసి సురేష్



**వరంగల్, మార్చి 1 సత్యమేవ జయతే:**రెడ్డి నాయకుల కుట్రతో బహుజన నాయకులకు అన్యాయం మల్లన్న సస్పెన్ష్ తో రాష్ట్రంలో కాంగ్రెస్ ఖతం బీసీలంతా తీన్మార్ మల్లన్నకు అండగా నిలవాలి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడాన్ని దళిత బహుజన ఉద్యమ నాయకుడు మాదాసి సురేష్ ఖండించారు శనివారం కమలాపూర్ మండలంలోని గూనిపర్తిలో ఏర్పాటుచేసిన దళిత బహుజన ప్రజా సంఘాల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో రెడ్డి నాయకులు దళిత బీసీ నాయకులను చులకన భావంతో కుట్రలు చేస్తూ వారిని ఎదగనీయకుండా చేస్తున్నారని విమర్శించారు గతంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేసి విమర్శించిన కోమటిరెడ్డి బ్రదర్స్ కు ఒక న్యాయం బహుజన నాయకులైన తీన్మార్ మల్లన్న మోత్కుపల్లి నరసింహులు అద్దంకి దయాకర్ లకు మరొక న్యాయమా అని మండిపడ్డారు మల్లన్నను సస్పెండ్ చేయడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఖతం అవుతుందని ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ నాయకులు కళ్ళు తెరిచి తీన్మార్ మల్లన్న మార్గంలో పయనించి ఆయనకు అండగా నిలవాలని రాజ్యాధికారం సాధించడానికి కృషి చేయాలని మాదాసి సురేష్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో దళిత బహుజన ప్రజాసంఘాల నాయకులు సిలువేరు ఆనందం మాదాసి కుమారస్వామి కొలిపాక రాజేందర్ జూపాక నరేందర్ మిరుపటి రాజయ్య తదితరులు పాల్గొన్నారు

# ఒకవైపు ఎండలు మరోవైపులో వోల్టేజ్



- ఎండుతున్న పంటలు
- ఆగమవుతున్న రైతులు
- పట్టించుకోని అధికారులు

**సత్యమేవ జయతే/హత్నూర:** ఒకవైపు ఎండలు ముదరడం... మరోవైపు లో వోల్టేజ్ కరెంట్ సప్లై తో పంటలు ఎండుతున్నాయి... అధికారులు రైతులు ఆగమవుతున్నారు..సంగారెడ్డి జిల్లా హత్నూర



మండలంలోని కాసాల గ్రామంలో లోవోల్టేజ్ కరెంటు సప్లై కావడంతో బోరు మోటార్ల నుంచి నీరు రాకపోవడంతో వేసిన పంటలు ఎండుతున్నాయి. కరెంటు సమస్య ఉందని అధికారులకు తెలిపిన పట్టించుకోకపోవడంతో పంటలు ఎండుతున్న ఏమి చేయలేని పరిస్థితిలో రైతన్న కొట్టుమిట్టాడుతున్నాడు. కాసాల గ్రామంలోని ఒకే ట్రాన్స్ఫార్మర్ కు 24 బోర్లు ఉండడంతో కరెంటు సప్లైలో లోవోల్టేజ్ ఏర్పడడంతో బోరు మోటార్ల నుంచి నీరు రాకపోగా తరచు మోటర్లు కాలిపోవడంతో రైతుల పరిస్థితి అధ్వానంగా మారింది. అధికారులు స్పందించి మరో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని లో వోల్టేజ్ సమస్య తీర్చాలని కోరుతున్నారు. ప్రస్తుతం వరి పంట చేతికి వచ్చే దశలో ఉందని విద్యుత్ అధికారులు స్పందించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిరంతర నాణ్యమైన విద్యుత్ అందించాలని రైతులు కోరుతున్నారు.

విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదు: రైతు సాకలి సుభాష్



కరెంటు లో వోల్టేజ్ లో సప్లై కావడంతో బోర్ల నుంచి నీటి సరఫరా కాక పంటలు ఎండిపోతున్నాయని సాకలి సుభాష్ రైతు ఆవేదన వ్యక్తం చేశారు. చెమటోడ్చి మందులు లాగోడి పెట్టి వరి నాటు వేస్తే పొట్ట దశకు వచ్చేసరికి పంటలు ఎండిపోవడం తీవ్ర నష్టం వాటిల్లుతుందని అందుకు విద్యుత్ అధికారులు స్పందించి ఇంకొక ట్రాన్స్ఫారం మంజూరు చేసి రైతులను ఆదుకోవాలని ఆయన అన్నారు. లేకపోతే పంట ఎండి నష్టపోయి తీవ్రంగా నష్టపోవాల్సి వస్తే ఆత్మహత్యే శరణ్యమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రారంభోత్సవానికి మహామార్కండేయ మహర్షి ఆలయం

**సత్యమేవ జయతే నారాయణఖేడ్** లక్ష్మీనరసింహపురము నుండి నాలా చెరువు తదనంతరం నారాయణఖేడ్ గా రూపుదిద్దుకున్న నియోజకవర్గంలో ఆధ్యాత్మికత దైవచింతనకు లోటు లేదు.యతీశ్వరులు, మునులు, సాధుసంతులు నడయాడిన పుణ్యభూమిగా నారాయణఖేడ్ విరాజిల్లుతుంది. అనేక ఆధ్యాత్మిక,చారిత్రాత్మక ఆలయాలు ఉన్న నారాయణఖేడ్ లో మరో కలికితురాయిగా తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా మహా మార్కండేయ మహర్షి ఆలయం నిర్మాణం పూర్తయింది. నారాయణఖేడ్ పట్టణంలోని వెంకటాపూర్ చౌరస్తాలో తూర్పుకు అభిముఖంగా సరిగ్గా ఆగస్టు 2023 లో ప్రారంభమైన ఆలయ నిర్మాణ పనులు ప్రస్తుతం తుది దశకు చేరుకున్నాయి. మార్చి నెల మూడు నుండి ఆరో తేదీ వరకు విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా ఆలయ నిర్వాహకులు, పద్మశాలి కుల బాంధవులు చేపట్టబోతున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మార్కండేయ ఆలయంలో బ్రహ్మసూత్ర లింగాన్ని ప్రదర్శించబోతున్నట్లు బ్రహ్మశ్రీ గురురాజశర్మ తెలిపారు. ప్రత్యేకించి తమిళనాడు రాష్ట్రం మహాబలేశ్వర్ నుంచి విగ్రహాలు తీసుకువచ్చారు. కాగా ఇట్టి కార్యక్రమాలు రంగస్థలం పీఠాధిపతి



మాధవానంద సరస్వతి స్వామీజీ చేతుల మీదుగా నిర్వహించనున్న కార్యక్రమంలో యతీశ్వరులు, మునులు, సాధుసంతువులు, నాయకులు,పుర ప్రముఖులు పాల్గొనే ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయా కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆలయ నిర్వహణ బాధ్యులు తెలిపారు.

## వివాహా మహెూత్సవానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**సత్యమేవ జయతే -ములుగు** ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మంకీడి ప్రశాంత్ గారి చెల్లి వివాహ ప్రతన కార్యక్రమానికి హాజరై కాబోయే వధువును ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, గోవిందరావుపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింత క్రాంతి, చల్వాయి మాజీ ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మి - అనిల్ యాదవ్ మరియు జిల్లా,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నేతలు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు ...



## పేదల ఆరోగ్యానికి సర్కారు ప్రాధాన్యం.

తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి. 77 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ . సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా వికారాబాద్ టౌన్.. పేదల ఆరోగ్యానికి చేయూత నివ్వడం జరుగుతుంది అన్నారు. తాండూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. తాండూర్ బషీరాబాద్ యాలల్ తాండూర్ తో కలిపి 77 చెక్కులను ఇచ్చారు. ఎంఎల్ఏ చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.

## వరంగల్ పోచంమైదాన్ ధ్రువ జూనియర్ మహిళా కాలేజిలో ఫీజు డబుల్ వసూల్

## ఇంటర్ విద్యార్థులకు హాల్ టికెట్ లు ఇవ్వట్లేదు అంటూ తల్లిదండ్రుల ఆవేదన




**వరంగల్, మార్చి 1 (సత్యమేవ జయతే)**వరంగల్ పోచం మైదాన్ ధ్రువ జూనియర్ కాలేజీలో జాయిన చేసే ముందు ఒక రకమైన ఫీజు చెప్పి తీరా పరీక్షలు దగ్గరికి వచ్చేసరికి ఫీజు రెండింతలు చెప్పడంతో ఖంగుతిన్న పేరెంట్స్ జాయిన్ చేసే ముందు మాట్లాడిన ఫీజు ప్రకారం చెల్లిస్తాం అంటే లేదు ససేమిరా అంటూ హాల్ టికెట్ ఇవ్వం అని ఆపేసారు అని పేరెంట్స్ ఆందోళన కళాశాల డైరెక్టర్ సతీష్ కు ఫోన్ ద్వారా సంప్రదించే ప్రయత్నం చేయగా ఫోన్ కట్ చేస్తున్న పరిస్థితి తీరా వెళ్లి కళాశాలలో ప్రిన్సిపాల్ తో అయిన మాట్లాడుదాం అని వెళ్తే ప్రిన్సిపాల్ సైతం అందుబాటులోకి రాని తీరు కలెక్షన్ సెంటర్లుగా మారినా కాలేజి ఆవరణ మొదటి సంవత్సరం చదువుతున్న వారికి కూడా హాల్ టికెట్ ఇవ్వకుండా పంపించిన వైనం పేరెంట్స్ తో దురుసుగా ప్రవర్తించారని ఆవేదన

జాయిన్ అయే ముందు ఒకరకమైన తీరు ఎగ్జామ్ ముందు డబ్బులు దండుకోవడం హాల్ టికెట్ ఇస్తారా లేదా అనేది వేచి చూడాలి విద్యను వ్యాపారంగా నడిపే కాలేజీల యజమాన్యంపై ప్రభుత్వం మరియు కలెక్టర్ డీఈవో అధికారులు వెంటనే చర్య తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు

# హరీశ్..ఓ మానవత్వ శిఖరం..!






తన్నీరు హరీశ్ రావు..రాజకీయాల్లో ఈ పేరుకు ఉన్న బ్రాండ్ వాల్యూ అంతా ఇంతా కాదు..ఆయన పేరు చెప్పగానే శత్రువులు సైతం మెచ్చుకునే నేత అతను..తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి, కేసీఆర్ గారి ప్రభుత్వంలో సాగునీటి%ం% మార్కెటింగ్ మంత్రిగా మరియు వైద్య%ం%ఆరోగ్య,ఆర్థిక శాఖ మాత్యులుగా పనిచేసారు.. అలాంటి నేతపై ఈ మద్య కొందరు సోషల్ మీడియా,ఉన్నత పదవుల్లో ఉన్నవాళ్ళు పదే పదే ఆయనపై అబద్దాలు,చిల్లర మాటలు మాట్లాడుతున్నారు..రాజకీయాల్లో ఉన్నవాల్లపై విమర్శలు సహజమే అనుకోవచ్చు కానీ అవి శృతిమించనంతవరకు ఓకే..కానీ ఈ మద్యన జరిగే వికృత వ్యక్తిత్వ హననం చూస్తుంటే రాజకీయాల్లోకి రావాలంటే నేటి తరం చీదరించుకునే పరిస్థితి దాపురించింది..అంటే కొన్ని పార్టీలు,కొందరు నాయకులు మాట్లాడుతున్న వెకిలి మాటలు చూస్తుంటే నిజంగానే రాజకీయాలపై ప్రజలకు అసహ్యించుకునే పరిస్థితి దాపురించింది.హరీశ్ రావు గారు ఒక ఉద్యమనేత,ఒక క్రమశిక్షణ కలిగిన కార్యకర్త అంతకు మించి ఒక ప్రజానాయకుడు,14 ఏండ్ల స్వరాష్ట్ర ఉద్యమంలో ఆయన ఉద్యమనాయకుడు కేసీఆర్ గారి ఆజ్ఞ జవదాటకుండా అద్భుతంగా పనిచేసారు..ఉద్యమంలో ఆయన ప్రతీ పోరాటంలోనూ భాగస్వామ్యం అయ్యారు..చిన్నవయసులోనే రాజకీయాల్లోకి వచ్చినా,కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమ పోరాటాల్లో రాటుదేరారు..ఎన్నో పోరాటాలకు,పార్టీ క్యాడర్ కు పార్టీకి మద్య ఆయన వారధిగా పనిచేసారు..కేసీఆర్ గారి ఉద్యమ ఆదేశాలను కార్యకర్తలకు సమన్వయం చేస్తూ ముందుకు నడిపించారు..స్వరాష్ట్ర సాదన అనంతరం తనకు ఇచ్చిన భాధ్యతలను అద్భుతంగా నిర్వర్తించి సక్సెస్ ఫుల్ మినిస్టర్ గా పేరుతెచ్చుకున్నారు..అతని పనితనం గురించి ప్రత్యర్థి పార్టీలు సైతం కితాబిచ్చిన విషయం అందరికి తెలిసిందే..అయితే ఆయనపై ఈ మద్య జరుగుతున్న మాటల దాడి,అసత్యపు ప్రచారం శృతిమించింది.అది పూర్తిగా సత్యదూరమైనది..హరీశ్ రావు గారి వ్యక్తిత్వం,ఆయన నడవడిక,ఆయన ఆలోచనా విధానం,ఆయన స్వచ్ఛమైన మనసు ఆయనను దగ్గర నుండి చూసిన వాళ్ళకు,ఆయన సేవలు పొందిన వారికి,ఆయనతో కలిసి నడిచిన వాళ్ళకు బాగా తెలుస్తుంది.తాడుబొంగరం లేకుండా నోటికి ఏదొస్తే అది మాట్లాడే అర్థజ్ఞానులకు,బ్యాగులు మోసిన దొంగలకు,బానిసత్వపు చెంచాలకు,పూటకో పార్టీ మారే సన్నాసులకు,మాట్లాడితే నాలిక తిరగని మూర్ఖులకు,ఉత్తరకుమార ప్రగల్భాలు పలికే సబ్జెక్ట్ లేని వాళ్ళకు ఆయన వ్యక్తిత్వం అర్థం అవ్వదు..హరీశ్ రావు తన వ్యక్తిగత జీవితాన్ని తెలంగాణ సేవ కోసం త్యాగం చేసారు.కేసీఆర్ గారి నాయకత్వంలో ఉద్యమం,తెలంగాణ పునర్నిర్మాణం సుమారు 25 ఏండ్ల తన జీవితాన్ని పూర్తిగా ప్రజాసేవకే అంకితమిచ్చారు..ఆపద ఉంది అంటే ఆయన స్పందించే తీరు,తన దగ్గరకు వచ్చిన ప్రజలను ఆయన ఆదుకునే తీరు,ఎంత చిన్నవారితో ఐనా ఆయన చూపించే ఆదరణ మరే ఇతర నాయకులలో చూడలేదు..రోజంతా ప్రజల కోసం పనిచేసి,వారికి మంచి ఫలితం అందినప్పుడే తనకు నిజమైన సంతృప్తి అని నమ్మే నాయకుడు హరీశ్ రావు..దగ్గర నుండి చూసిన ఒక సందర్భాన్ని గుర్తుచేస్తున్నా "ఒక సందర్భంలో కరోనా సమయంలొ ఎమర్జెన్సీ పై ఒక మిత్రుడు ఆసుపత్రిలో చేర్కై తను చావుబతుకుల్లో ఉన్నారని, నన్ను వారి బందువులు సంప్రదిస్తే ఆ విషయాన్ని హరీశ్ రావు గారికి చేరవేసాను "అదే రోజు ఆయన సమీక్షా సమావేశంలో ఉన్నప్పటికి వెంటనే స్పందించి ఆసుపత్రికి కాల్ చేసి ఆ వ్యక్తిని బ్రతకించండి అంటూ డాక్టర్లకు చెప్పటం,తన సిబ్బంది ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం సేకరించడం,చివరకు అతను ఆరోగ్యంగా తిరిగి రావటం జరిగింది..ఇప్పటికి ప్రాణాలతో ఉన్న ఆ వ్యక్తి హరీశ్ రావే నాకు ఊపిరిపోసారంటూ గొప్పగా చెబుతుంటారు..ఇది ఒక ఉదాహరణ మాత్రమే..కరోనా సమయంలో మాత్రమే కాకుండా ఎలాంటి ఎమర్జెన్సీ సమయంలో అయినా హరీశ్ రావు గారు కాపాడిన ప్రాణాలెన్నో,చేసిన సహాయాలెన్నో.. ఇదంతా ఎందుకు చెబుతున్నామంటే నాయకుడంటే విజయాల్లో,సంబరాల్లో ఉండేవారు కాదు కష్టాల్లో తక్షణ స్పందన ఉండి,నమ్ముకున్న వాళ్ళకు ప్రాణాలు పోసే వారే నాయకులవుతారు అలాంటి గొప్ప వ్యక్తిత్వం కలిగిన నేత హరీశ్ రావు..తన ఇంటికి వచ్చిన ప్రతీ కార్యకర్తకు, బోజనం పెట్టి ,కష్టం తెలుసుకుని తీర్చి పంపే వ్యక్తి అతను..ఏదైనా సమయంలో కలవకుండా వెల్లినా తిరిగి వారికి కాల్ చేసి సమస్య తెలుసుకుని పరిష్కరించే నేత ఆయన..

బీఆర్ఎస్ పార్టీలో హరీశ్ రావు కీలకమైన నేత..సబ్జెక్ట్ పై మాట్లాడటం ఆయన నైజం.ఆయనపై కాంగ్రేస్ ,బీజేపీ సో కాల్డ్ సోషల్ మీడియా వేదికగా చిల్లర మల్లర వెకిలి మాటల దాడి జరిపినా ఆయనెప్పుడు సబ్జెక్ట్ పైనే మాట్లాడతారు..అతను ఎవరిపైనా వ్యక్తిగత విమర్శలు,ఇతర అనవస విషయాలు చర్చపెట్టరు..చాలా డిగ్నిటీ ప్రదర్శిస్తారు..ఉద్యమ సమయంలో పోరాటంలో పలు సందర్భాల్లో కాస్త ఆవేశంగా ఆయన ఉండచ్చు..ఆ సందర్భంలో బావోద్వేగాలు,తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే దిక్కారం తెలిపే క్రమంలో ఆవేశం సహజం..కానీ హరీశ్ రావు ఎక్కడా తన నిబద్దతను హుందా తనాన్ని వీడలేదు..రాజకీయాల్లో హుందాగా ఉండే హరీశ్ రావు లాంటి నాయకుడిపై నిబద్దత,కమిట్మెంట్ లేని కొందరు నేతలు చేస్తున్న అర్థరహిత ఆరోపణలు,ఆయన ఉద్యమ ప్రస్థానాన్ని,అభివృద్ది పనితనాన్ని వెకిలి మకిలిగా మాట్లాడుతూ మచ్చలేని నేతపై బురదజల్లాలని చూస్తున్న తీరు పూర్తిగా వారి వక్రబుద్దికి నిదర్శనం..కొన్నిసార్లు భాద అనిపిస్తుంటుంది.ఇంత గొప్ప సేవ చేసిన వ్యక్తిపై ఇంత చిల్లర విమర్శలా..? ఆయన వ్యక్తిత్వాన్ని దగ్గర నుండి చూసిన వ్యక్తులుగా ఆయన ఓ మానవత్వ శిఖరమనే చెప్పచ్చు..ఈ విమర్శలు,వెకిలు మాటలు మాట్లాడేవాల్లు ఒకరోజు ఆయనతో జర్నీ చేసి చూడండి ఆయనకు సలాం కొట్టకమానరు..హరీశ్ రావు గారు ప్రతీ సారి లక్షల మెజార్టీలతో గెలవటం ఊరికే గాలివాటంగా వచ్చిన విజయాలు కావు..ఆయన ప్రజలతో ఉండే విధానం,ప్రతీ పని నిబద్దతగా చేయడం,పార్టీ కార్యకర్తలకు కష్టకాలంలో అండగా నిలవడం ఇవన్నీ హరీశ్ రావు గారి గొప్ప వ్యక్తిత్వానికి నిదర్శనంగా చెప్పవచ్చు..తెలంగాణ మారుమూలలకు వెల్లినా ఆయనపై వెల్లువలా అభిమానులు తరలివస్తారు..ఆయనా అందర్నీ ప్రేమగా పేర్లతో పలకరిస్తారు..

ఉద్యమ పోరాటంలో ఉన్నా,ప్రభుత్వంలోఉన్నా,నేడు ప్రతిపక్షంలో ఉన్నా హరీశ్ రావు గారి పంథా ఒక్కటే..ఎంచుకున్న లక్ష్యాన్ని,నిర్దేశించుకున్న గమ్యాన్ని విజయవంతంగా పూర్తి చేయాలి,తద్వారా ప్రజలకు మేలు జరగాలి..ఇదే ఆయన ఆలోచన..విమర్శలు ఆయన ఎన్నో చూసారు..వాటినే మెట్లుగా మార్చుకుని విజయాలను మరెన్నో చూపించారు..కాంగ్రేస్ ప్రభుత్వం 14 నెలలుగా చేస్తున్న అసమర్థ పాలనలో తన ప్రశ్నల ద్వారా,ఆన్ లైన్ లో ఆన్ రోడ్ పై ప్రభుత్వాన్ని చెడుగుడు ఆడుతున్నారు.సబ్జెక్ట్ తో వాళ్ళకు నిద్రపోకుండా చేస్తున్నారు..కేసీఆర్ గారి నాయకత్వంలో కాంగ్రేస్ ప్రభుత్వ తప్పిదాలను పాయింట్ టూ పాయింట్ ఆదారాలతో ఎత్తిచూపుతున్నారు..కాంగ్రేస్ ను తన ట్రాప్ లోకి దించి కొద్దో గొప్పో రుణమాఫీ చేసేలా చేసారు..హరీశ్ రావు సవాల్ వల్లే కాస్తైనా రైతులకు రుణమాఫీ జరిగిందని జనం చర్చించుకుంటున్నారు..ఇటీవల తెలంగాణ లో నీళ్ళపై అన్యాయం జరుగుతుంటే నిమ్మకు నీరెత్తనట్టు ఉన్న కాంగ్రేస్ సర్కారును ముల్లు కర్రతో కొడితేగానీ లేవకపోతే గణాంకాలతో ప్రజల ముందు పెట్టి కాంగ్రేస్ ను సోయికి తెచ్చారు..కాంగ్రేస్ ప్రభుత్వానికి,ముఖ్యమంత్రికి,మంత్రులకు హరీశ్ రావు తన ప్రశ్నలతో నిద్రపోనివ్వట్లేదు,వారికి ఆయన కొరకరాని కొయ్యగా మారారు..దీంతో ఆయన గొంతునొక్కితే తమ వికృత రాజకీయ క్రీడకు అడ్డు ఉండదనే ఆయనపై అక్రమ కేసులు,అసత్య ఆరోపణలను తెరపైకి తెస్తున్నారు..ఆయనపై తప్పుగా సాక్షాలు చెప్పాలని వేదింపులు గురిచేస్తున్నారు..కాంగ్రేస్ ఎన్ని కుట్రలు చేసినా హరీశ్ రావు వెరవరు.ఆయన ప్రజాసమస్యలపై ఇంకా ఇంకా పోరాడుతూనే ఉంటారు.. ఆకాశమంత స్థాయిలో ఉన్న ఆయన గొప్ప వ్యక్తిత్వాన్ని,స్థాయిని వాళ్ళ వెకిలి చేష్టలతో ఎప్పటికి తగ్గించలేరు..ఆయనో మానవత్వ శిఖరం..

## న్యూ గ్రాండ్ చెప్పుల దుకాణం ప్రారంభించిన వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి...



**సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్** వికారాబాద్ లోని మెయిన్ రోడ్డులొ నూతనంగా ఏర్పాటు చేసిన న్యూ గ్రాండ్ ఫుట్ వేర్ షాప్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ యువత వ్యాపారం లో ముందుకు పోవాలని అన్నారు.. కార్యక్రమంలో నాయకులు రెడ్యానాయక్, వేణుగోపాల్ రెడ్డి, అసిఫ్, శ్రీనివాస్ ముదిరాజ్, ఉస్మాన్, కాలీద్, రహీం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడి జన్మదిన వేడుకలు



**సత్యమేవ జయతే వికారాబాద్** మామిన్ పెట్ మండల్ జిల్లా కాంగ్రెస్ నాయకుడు వేమారెడ్డి జన్మదిన వేడుకలు మినిస్టర్ క్వార్టర్స్ లోని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ నివాసంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారు వేమారెడ్డికి శుభాకాంక్షలు తెలియ చేశారు ఈ కార్యక్రమంలో మోమిన్ పెట్ నాయకులు మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి గారు పదేలా బాబు సంతోష్ సుభాష్ తదితరులు పాల్గొని వేమారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

## తెలంగాణ అప్పుల మీద చౌకబారు విమర్శలు మాని, నిజాలు తెలుసుకోండి: వికారాబాద్ మాజీ ఎంఎల్ఏ మెతుకు ఆనంద్..



The Indian Index
@Indian_Index
Follow

Top 10 States with the Highest Debt Burdens, 2024:🇮🇳

1. Tamil Nadu - Rs 8.3 lakh crore
2. Uttar Pradesh - Rs 7.7 lakh crore
3. Maharashtra - Rs 7.2 lakh crore
4. West Bengal - Rs 6.6 lakh crore
5. Karnataka - Rs 6.0 lakh crore
6. Rajasthan - Rs 5.6 lakh crore
7. Andhra Pradesh - Rs 4.9 lakh crore
8. Gujarat - Rs 4.7 lakh crore
9. Kerala - Rs 4.3 lakh crore
10. Madhya Pradesh - Rs 4.2 lakh crore

19:26 · 27 Feb 25 · 150K Views

**సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్.**తెల్లవారితే కె. సి ఆర్. విమర్శించకుండా బ్రతకలేని తెలంగాణ కాంగ్రెస్ నాయకులారా వాస్తవాలను గ్రహించకుండా అడ్డగోలుగా విమర్శలు చేయటం మానుకుని కళ్ళు తెరిచి నిజాలను చూడండితెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ గారి పాలనలో అప్పులపాలు చేశారు అని సామాన్య జనాలను తప్పుదోవ పట్టించడానికి చేసే ప్రయత్నాలు ఇకనైనా మానండి.

భారతీయ సూచికల ప్రకారం విడుదల చేసిన జాబితాలో తమిళనాడుప్రస్తుతం భారతదేశంలో అత్యధిక అప్పులను కలిగి ఉన్నది.తరువాత స్థానంలో ఉత్తరప్రదేశ్ మరియు మహారాష్ట్ర ఉన్నాయి.పశ్చిమ బెంగాల్ మరియు కర్ణాటకవంటి రాష్ట్రాలు కూడా గణనీయమైన అప్పు కలిగి ఉన్నాయి.దేశంలో ఎక్కువ అప్పు కలిగి ఉన్న మొదటి పది రాష్ట్రాల జాబితాలలో తెలంగాణ లేదు. కె సి ఆర్ గారి పాలనతో దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది అని అన్నారు..

## గల్ఫ్ లో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా నిధుల విడుదలకు ఆదేశించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**సత్యమేవజయతే తెలంగాణ** ఒక్కో కుటుంబానికి 5 లక్షల చొప్పున 113 మందికి కార్మికుల కుటుంబాలకు అందనున్న సహాయం . పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సమయంలో కార్మికుల కుటుంబాల దుర్భర జీవితాలు ప్రత్యక్షంగా చూసి చెలించిన నాటి సీఎల్పీ నేత నేటి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
మాటిచ్చి గల్ఫ్ లో మృతి చెందిన వారి కుటుంబాలను విస్మరించిన గత కెసిఆర్ ప్రభుత్వం అని పేర్కొన్నారు.



పవిత్ర రంజాన్ ప్రారంభం సందర్భంగా ఉపవాస దీక్షలలకు ఉపక్రమించిన ముస్లిం సోదరులకు రంజాన్ నెల శుభాకాంక్షలు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్. సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్. వికారాబాద్ జిల్లా ముస్లిం సోదరులకు మార్చి నెల అంతా మంచి జరగాలని అన్నారుఉపవాస దీక్షలకు శుభాకాంక్షలు తెలిపారు..

## చలో గద్వాలపిలుపునిచ్చిన కొండాపురం రైతాంగం రైతు సోదరులకు విజ్ఞప్తి



**సత్యమేవ జయతే //కేటి దొడ్డి** జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండలం లోని పలు గ్రామాల రైతులకు సాగునీరు అందక రైతులు పంట పొలాలు ఎండే పరిస్థితి వచ్చింది నీటిని వారబంధి లేకుండా ఆయకట్టు గ్రామాలకు అందే విధంగా సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం 3-3-2025 గద్వాల కలెక్టర్ ఆఫీస్ దగ్గర సాగునీరు మరియు ఎండిపోయిన వరి పంటకు నష్టపరిహారం ఇవ్వాలని రైతుల సమస్యల గురించి వినతి పత్రం అందజేయడం జరుగుతుంది అని గాజుల కృష్ణ పత్రికా ముఖంగా తెలియజేశారు ముఖ్యంగా కాల్వనిలు అందని రైతులు పాల్గొనాలని పిలుపునిచ్చారు

## ఉరేవేసుకొనిఒకరి ఆత్మహత్య . సత్యమేవ జయతే.



వికారాబాద్ టౌన్...ధరూర్ మండల కేంద్రంలోని చింతకుంట గ్రామానికి చెందిన ఆనంద్ కుమార్ కుమ్మర్ పల్లి చెందిన మ నిలతో వివాహం అయింది. అప్పుడు అప్పుడు భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. మనస్థాపనికి గురైన ఆనంద్ కుమార్ ఉరేసుకొని మరణించాడు.మృతిడికి ఒక కూతురు వుంది ధరూర్. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు....

## భార్య మర్డర్ ప్లాన్ ప్రియుడు అటాక్ భర్త డాక్టర్ సముంత్ రెడ్డి మృతి



**వరంగల్, మార్చి 1 (సత్యమేవ జయతే)**వరంగల్లో సంచలనం సృష్టించిన యువ వైద్యుడు సుమంత్ రెడ్డి మర్డర్ కేసు తమ వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడని సుమంత్ ను హత్య చేసేందుకు ప్రియుడు సామ్యూల్ తో కలిసి సుమంత్ భార్య ఫ్లోరా ప్లాన్ ఈ నెల 20న సుమంత్ రెడ్డిపై సామ్యూల్ దాడి సుమంత్ రెడ్డి హత్యకు సహకరించిన ఏఆర్ కానిస్టేబుల్ రాజ్ కుమార్ ఎంజీఎంలో చికిత్స పొందుతూ అర్ధరాత్రి 12.51 గంటలు సుమంత్ రెడ్డి మృతి 8 రోజులు మృత్యువుతో పోరాడి ఓడిన డాక్టర్ సుమంత్ శనివారం ఖాజీపేటలో సుమంత్ రెడ్డి అంత్యక్రియలు

సత్యమేవ జయతే



# సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్వోసీ అందజేసిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ షెట్కార్



నారాయణఖేడ్ నియోజికవర్గం నారాయణఖేడ్ మండల్ అబ్బేందా గ్రామానికి చెందిన యం .శంకర్ %ూ%% యం .మారుతి గారికి అత్యవసర చికిత్స నిమిత్తం జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ ఆదేశల మేరకు సీఎం సహాయనిది నుండి మంజూరైనా 1.5(లక్షల )చెక్కను రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ షేట్కార్ గారు బాధితుడి కుటుంబ బంధువు గారికి అందించి మాట్లాడుతూ పేదల పాలిట సీఎం సహాయనిది ఫండ్ వరం లాంటిదని తెలిపారు వారితో మైకోడ్ గ్రామానికి చెందిన శివకుమార్, నాగేష్ సోదరులు కలరు

## సంయుక్త స్కూల్లో ఘనంగా సైన్స్ ఫెయిర్ వేడుకలు



**సత్యమేవ జయతే- కొండాపూర్**కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామ శివారులో నీ సంయుక్త స్కూల్ లో ఘనంగా సైన్స్ ఫెయిర్ వేడుకలు సైన్స్ ఫెయిర్ ప్రోగ్రాం లో పాల్గొన్న డిప్యూటీ కలెక్టర్ మాధురి.. బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయికుమార్ సైన్స్ ఫెయిర్ ప్రోగ్రాం లో అలరించిన విద్యార్థిని విద్యార్థుల ప్రాజెక్ట్ ప్రోగ్రామ్స్

డిప్యూటీ కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ విద్యార్థుల చేసిన ప్రాజెక్టులు కనువిందు చేశాయని విద్యార్థుల టాలెంట్ ని బయటికి తీయడానికి ఇట్లాంటి సైన్స్ ఫెయిర్ ప్రోగ్రాములు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు సైన్స్ ఫెయిర్ నిర్వహించిన సంయుక్త స్కూల్ మేనేజ్మెంట్ కు శు భాకాంక్షలు తెలిపారు...

# టీ ఎస్ ఈ డబ్ల్యూ ఐ డిసి మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్ మరియు బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభ ప్రద్ పటేల్ కలిసిన వికారాబాద్ బి ఆర్ ఎస్ బృందం





. **సత్య మేవ జయతే వికారాబాద్ టౌన్.** తెలంగాణ భారత రాష్ట సమితి ముఖ్య నాయకులను నాగేంధర్ గౌడ్ శుభప్రద్ పటేల్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. వారి నివాసాలకు వెళ్ళినారు .వికారాబాద్ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్, వికారాబాద్ పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు సుభాన్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ గాండ్ల మల్లికార్జున్, వికారాబాద్ మండల అధ్యక్షులు నారెగూడెం మహిపాల్ రెడ్డి మరియు మండల కార్యనిర్వాహక అధ్యక్షులు పడిగళ్ళ అశోక్ తది తరులు పాల్గొన్నారు.

## రంజాన్ నెల ప్రారంభం శుభాకాంక్షలు

## మాజీ యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బి. రాజు

సత్యమేవజయతేబినారాయణఖేడ్పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ఉపవాస దీక్షలకు ఉపక్రమించిన ముస్లిం సోదరులకు రంజాన్ మాసం ప్రారంభోత్సవ శుభాకాంక్షలు!! ప్రజలు అందరు సుఖసంతోషాలతో ఉండాలి అని పవిత్ర రంజాన్ మాసం ప్రారంభోత్సవ శుభాకాంక్షలు .

# అఖండ హరినామ సప్తలో పాల్గొన్న జిఎంఆర్ ఫౌండేషన్





**సత్యమేవజయతే-నాగల్ గిద్ద** నాగలిగిద్ద మండలం, ఎనక్పల్లి గ్రామంలోని పాండురంగని మందిరంలో అఖండ హరినామ సప్త కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుబ్బపు మచ్చేందర్ పాల్గొని భక్తులతో కలిసి హరినామ సంకీర్తనల్లో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన ప్రసాదం స్వీకరించారు. సాంప్రదాయ భజనలు, భక్తి పాటలతో ఈ కార్యక్రమం భక్తిమయంగా సాగింది. భక్తులు అధిక సంఖ్యలో హాజరై హరినామ సప్తాని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, భక్తులు హాజరయ్యారు. ముఖ్యంగా ర్యాలమడుగు తాజా మాజీ ఎంపిటిసి అమ్రే నాయక్, ఎనక్ పల్లి తాజా మాజీ సర్పంచ్ అంజిరెడ్డి, నాగలిగిద్ద మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాగశెట్టి, సంజీవరెడ్డి, విట్టల్ సాగర్, అంజిరెడ్డి, అనుముల తుకారాం, ఆర్.నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య సేవలు అభినందనీయం: శేరిలింగంపల్లి కార్పొరేటర్ ఆర్ ఎన్ వై








**సత్యమేవ జయతే - శేరిలింగంపల్లి** శేరిలింగంపల్లి : ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమని గౌరవ శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు అన్నారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శేరిలింగంపల్లి నల్లగండ్ల లోని సిటిజన్స్ స్పెషాలిటీ హాస్పిటల్ , సికింద్రాబాద్ 2025 వారి ఆధ్వర్యంలో పాపిరెడ్డి నగర్ లోని జిహెచ్ఎంసీ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ శేరిలింగంపల్లి కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్ గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్పొరేటర్ గారితో పాటుగా సుమిత్ గౌయల్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ జెసీఐ ఇండియా, చతుర్వేది జోన్ ప్రెసిడెంట్ జెసీఐ ఇండియా జోన్ 12, వేణు గోపాల్ జోన్ వైస్ ప్రెసిడెంట్ రీజియన్ సీ జెసీఐ ఇండియా జోన్ 12, ప్రెసిడెంట్ సుమతి, సెక్రటరీ క్రాంతి హెల్త్ క్యాంపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్య శిబిరాన్ని ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ..పేదరికం కారణంగా ఎవరూ వైద్యానికి దూరం కాకూడదనే సంకల్పంతో సిటిజన్స్ హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి తగిన సేవలు అందించాలని సూచించారు. సమాజ శ్రేయస్సులో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రజలకు అవసరమైన వైద్య సేవల కోసం తనవంతు తోడ్పాటు అందిస్తున్నామని పేర్కొన్నారు. వైద్య సేవలు అందించడానికి ముందుకు రావాలని కోరారు. అనంతరం జిహెచ్ఎంసీ శానిటేషన్ ఎస్ఆర్పి, ఎస్ఎఫ్ఏ, వర్కర్స్ ను కార్పొరేటర్ గారు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ సీనియర్ నాయకులు బద్దం కొండల్ రెడ్డి, రాష్ట్ర యువజన నాయకులు రాగం అభిషేక్ యాదవ్, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, కుమారి, లక్ష్మి, జయ, అరుణశ్రీ, సాయి, రవి, స్థానికవాసులు పాల్గొన్నారు.

# బెజ్జూర్ మండల్ బి ఆర్ ఎస్ నాయకుల ప్రెస్ మీట్



**సత్యమేవ జయతే - బెజ్జూర్** బెజ్జూర్ : బెజ్జూర్ మండల్ బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ పై కోనేరు కొనప్ప చేసిన అనుచిత వ్యాఖ్యలను గట్టిగా ఖండించారు.

ఈ సందర్భంగా బెజ్జూర్ మండల్ అధ్యక్షులు బుస సారయ్య గారు మాట్లాడుతూ, ఆర్ఎస్పి సార్ గారి గురించి ఇష్టం వచ్చినట్టు వ్యాఖ్యలు చేయడం పట్ల ఖబడ్దార్ అని హెచ్చరించారు.

సారయ్య గారు మరింతగా వివరిస్తూ,

"మతిస్థిమితం కోల్పోయి ఏం మాట్లాడుతున్నారో ఎక్కడి నుంచి వచ్చారు మర్చిపోయారని విమర్శించారు.

ఆర్ఎస్పి వారి గురించి మాట్లాడే ముందు ఆయన చరిత్ర తెలుసుకోండి. ఆర్ఎస్పిని విమర్శించే స్థాయి మీదా అని ప్రశ్నించారు," అని తెలిపారు.

ఈ సందర్భంగా బెజ్జూర్ మండల్ బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ పై అనుచిత వ్యాఖ్యలను తిరస్కరిస్తూ, ఇటువంటి వ్యాఖ్యలు రాజకీయ సంస్కృతికి భంగకరమని భావించారు.

వారు ఇటువంటి వ్యాఖ్యలు భవిష్యత్తులో చేయకుండా జాగ్రత్త వహించాలని లెందంటే తరువాత జరిగే పరిణామాలకు బాధ్యులు కాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ నాయకులు, కార్యకర్తలు,డా ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ గారి అభిమానులు పాల్గొన్నారు.

# కొల్లాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ శ్రేణులపై ఆగని కాంగ్రెస్ నాయకుల దాడులు



**సత్యమేవ జయతే - కొల్లాపూర్** కొల్లాపూర్ : నార్యనాయక్ తండాలో బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ నాయకుల దాడి..నిన్న సతాపూర్లో జరిగిన దాడి మరవముందే నార్యనాయక్ తండాలో బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు.కొల్లాపూర్లో ఇన్ని దాడులు జరుగుతున్నా అరికట్టలేని పోలీసులు..కాంగ్రెస్ ప్రజా పాలన అంటే.. ప్రజలపైన దాడులు చేయడమేనా ప్రజాపాలన..?బీఆర్ఎస్ పాలనలో ప్రశాంతంగా ఉన్న కొల్లాపూర్%ౌ% నేడు కాంగ్రెస్ పాలనలో దాడులు, అరాచకాలు పెరిగిపోయాయిస్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు గారు, మీరు ఇలాంటి దాడులను ఎందుకు ప్రోత్సహిస్తున్నారు? ఈ దాడుల సంస్కృతి మంచిది కాదుఈ దాడులు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

# రేపట్నుంచే రంజాన్ మాసం ప్రారంభం.. ముస్లిం సోదరులకు కేసీఆర్ శుభాకాంక్షలు



**సత్యమేవ జయతే హైదరాబాద్ :** రేపట్నుంచి పవిత్ర రంజాన్ మాసం ప్రారంభవుతున్న సందర్భంగా ముస్లిం సోదరులకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర రంజాన్ మాసంలో ఆచరించే కఠోర ఉపవాసం, దైవ ప్రార్థనలు ఆధ్యాత్మికతను, జీవిత పరమార్థాన్ని ఎరుకపరిచి, క్రమశిక్షణను పెంపొదిస్తామ. గంగా జమునా తెహజీబ్కు తెలంగాణ జన జీవనం దర్పణంగా నిలుస్తుందని కేసీఆర్ అన్నారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో పలు కార్యక్రమాల ద్వారా, అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసిందని గుర్తు చేశారు. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణకు మనం దేశానికే ఆదర్శంగా నిలిచామని, అదే వారసత్వాన్ని కొనసాగించాలని తెలిపారు.

సత్యమేవ జయతే



# వెనిజ్వెలా: ఎన్నికల తర్వాత ఈ దేశం ఎందుకు రగులుతోంది, పోలీసులతో ప్రజల ఘర్షణ ఎందుకు?



వెనిజ్వెలాలో ఎన్నికల ఫలితాలపై నిరసన జ్వాలలు రగులుతున్నాయి. ఆదివారం నాటి వివాదాస్పద ఎన్నికల ఫలితాలను నిరసిస్తూ వీధుల్లో ప్రదర్శనలు చేసిన ప్రజలపై వెనిజ్వెలా భద్రతా బలగాలు టియర్ గ్యాస్, రబ్బర్ బుల్లెట్లను ప్రయోగించాయి. సెంట్రల్ కరాకస్‌లో వేలమంది ప్రజలు వీధుల్లోకి రాగా, కొందరు అధ్యక్ష భవనం ఎదుట ప్రదర్శనలు నిర్వహించే ప్రయత్నం చేశారు. రసనకారులను చెదరగొట్టడానికి, అధ్యక్ష భవనం వద్దకు వెళ్లకుండా నిరోధించడానికి కరాకస్ వీధుల్లో భారీ సైనిక, పోలీసు బలగాలను మోహరించారు. అధ్యక్షుడు నికోలస్ మడూరో విజయం సాధించిన మరుసటి రోజే వెనిజ్వెలా రాజధానిలో నిరసనలు చెలరేగాయి.

పతిపక్షాలు మడూరో ప్రకటనను మోసపూరితమైనదిగా పేర్కొన్నాయి. తమ అభ్యర్థి ఎడ్మండో గొంజాలెజ్ 73.2% ఓట్లతో గెలుపొందాడని అన్నాయి. దేశంలోని ఆర్థిక సంక్షోభంపై ప్రజల అసంతృప్తి నేపథ్యంలో, అధ్యక్షుడు మడూరోను పదవి నుంచి తొలగించే ప్రయత్నంలో భాగంగా ప్రతిపక్ష పార్టీలు గొంజాలెజ్ నేతృత్వంలో ఏకమయ్యాయి. ఎన్నికలకు ముందు జరిగిన ఒపీనియన్ పోల్స్ సైతం గొంజాలెజ్ విజయం సాధిస్తారని సూచించాయి. నిరసనల్లో భాగంగా కొన్ని ప్రాంతాల్లో అధ్యక్షుడు మడూరో పోస్టర్లను చింపి టైర్లు, కార్లు, చెత్తను తగులబెట్టారు. సాయుధ పోలీసులు, మిలిటరీ, పారామిలిటరీ బలగాలు నిరసనకారులతో ఘర్షణ పడ్డాయి. సిటీ సెంటర్ చుట్టూ అనేక రహదారులను దిగ్బంధించాయి. బుధవారం నుంచి పనామా, డొమినికన్ రిపబ్లిక్‌ల నుంచి తమ దేశానికి వచ్చీ పోయే విమాన సర్వీసులను తాత్కాలికంగా నిలిపేస్తున్నట్లు వెనిజ్వెలా ప్రభుత్వం ప్రకటించింది. ఈ నిరసనల్లో పాల్గొనేందుకు వచ్చిన 41 ఏళ్ల పోలా సర్జాలెజోస్, “మడూరో గెలుపు మోసం. మేము 70% ఓట్లతో గెలిచాం, కానీ వాళ్లు విజయాన్ని మా నుంచి లాగేసుకున్నారు. మా యువతకు, దేశానికి మంచి భవిష్యత్తు కావాలి.” అన్నారు. వెనిజ్వెలా జెండాను కప్పుకుని నిరసనల్లో పాల్గొన్న క్రిస్టోబల్ మార్టినెజ్ అనే ఆందోళనకారుడు ఈ ఎన్నికలు ‘మోసం’ అని నినదించారు. “ప్రభుత్వం మీద చాలా అసంతృప్తి ఉంది. మెజారిటీ ప్రజలు మార్పు కోరుతున్నారు. మడూరో చాలా కాలం నుంచి పదవిలో ఉన్నా ఎలాటి మార్పులూ లేవు, చావెజ్ మరణించినప్పటి నుంచి పరిస్థితి అధ్వాన్నంగా మారింది.” అని అన్నారు. ఫలితాలను వివాదాస్పదం చేయడం ద్వారా ప్రతిపక్షాలు తిరుగుబాటును ప్రోత్సహిస్తున్నాయని మడూరో ఆరోపించారు.

“సత్యాన్ని విని ఓర్పుతో, ప్రశాంతతో భవిష్యత్తుకు సన్నద్ధం కావాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ఈ పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలో, హింసను ప్రేరేపించే వారిని ఎలా ఓడించాలో మాకు తెలుసు.” అని టీవీ ప్రసంగంలో అన్నారు. “వాళ్లు వెనిజ్వెలాలో ఫాసిస్ట్, విప్లవ వ్యతిరేక భావాలతో తిరుగుబాటును లేవదీయడానికి ప్రయత్నిస్తున్నారు.” అని మడూరో ఆరోపించారు.

నిరసనల పేరుతో రోడ్లను దిగ్బంధించి, నిబంధనలను ఉల్లంఘిస్తే, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నిరసనకారులను ఉద్దేశించి వెనిజ్వెలా అటార్నీ జనరల్ హెచ్చరించారు.

ఎన్నికల సామగ్రిని ధ్వంసం చేయడం, హింసాత్మక చర్యలకు పాల్పడ్డారనే ఆరోపణలపై 32 మందిని అదుపులోకి తీసుకున్నట్లు అటార్నీ జనరల్ తెలిపారు. అనేక పాశ్చాత్య, లాటిన్ అమెరికన్ దేశాలు, అలాగే ఐక్యరాజ్య సమితితో సహా అంతర్జాతీయ సంస్థలు, వ్యక్తిగత పోలింగ్ స్టేషన్ల నుంచి ఓటింగ్ రికార్డులను విడుదల చేయాలని వెనిజ్వెలా అధికారులను కోరాయి. మడూరో విజయాన్ని గుర్తించడానికి నిరాకరించిన అర్జెంటీనా తమ దౌత్యవేత్తలను వెనిజ్వెలా నుంచి వెనక్కు రప్పించింది.

చిలీ, కోస్టారికా, పనామా, పెరూ, డొమినికన్ రిపబ్లిక్, ఉరుగ్వేలూ ఇదే బాట పట్టాయి. తమకు లభించిన సమాచారం మేరకు ప్రకటించిన ఫలితాలు ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించడం లేదని, ఫలితాలపై తమకు అనుమానాలు ఉన్నాయని అమెరికా సీనియర్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు, అన్నారు. వెనిజ్వెలా ఎన్నికల అధికారులు వాళ్లు ప్రకటించిన ఫలితాలు నిజమైనవే అనడానికి ఆధారాలు చూపించాలని వారు కోరారు. ఈ ఫలితాల నేపథ్యంలో వెనిజ్వెలా పై ఆంక్షల విషయంలో అమెరికా ఇప్పుడు ఎలాంటి చర్యలు తీసుకుంటుంది అన్నదానిపై ఇంకా స్పష్టత లేదు. వెనిజ్వెలా ఫలితాలపై బుధవారం తమ శాశ్వత కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఆర్గనైజేషన్ ఆఫ్ అమెరికన్ స్టేట్స్ సోమవారం ప్రకటించింది.

# కొండచరియలు అంటే ఏమిటి? అవి విరిగిపడే ముందు సంకేతాలేంటి? ప్రాణాలు కాపాడుకోవడం ఎలా



ఫొటో క్యాప్షన్,కొండచరియలు విరిగిపడడంతో చనిపోయిన తమవారి కోసం రోదిస్తున్నవారు. ఇథియోపియాలో 2024 జులైలో కొండచరియలు విరిగిపడి 260 మందికిపైగా మరణించారు. విపత్తు కారణంగా పదుల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఒక వంతెన కూలిపోయిందని, పరిస్థితి ప్రమాదకరంగా ఉందని కాంగ్రెస్ ఎంపీ కె.సురేష్ చెప్పారు. కొండచరియలు విరిగిపడడంతో రాళ్లు, మట్టిపెళ్లల కింద కొందరు చిక్కుకుపోయారు. కాగా ప్రపంచవ్యాప్తంగా కొండచరియలు విరిగిపడి ఏటా అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. కొద్దిరోజుల కిందటే ఆఫ్రికా దేశం ఇథియోపియాలో కొండచరియలు విరిగిపడి 260 మందికిపైగా మరణించారు. ఈ ఏడాది ఇథియోపియా, టాంజానియా, పపువా న్యూగినీ, ఇండోనేసియా, నేపాల్‌లలో కొండచరియలు విరిగిపడిన కారణంగా వందల మంది ప్రాణాలు కోల్పోయారు. వాతావరణ మార్పుల కారణంగా ఇలాంటి విపత్తులు తరచూ జరుగుతున్నాయని నిపుణులు చెప్తున్నారు. అసలు కొండచరియలు అంటే ఏమిటి? అవి ఎన్ని రకాలు? ఎందుకు విరిగిపడతాయి? ఆ సమయంలో మిమ్మల్ని మీరు రక్షించుకోవడంతో పాటు ఇతరులను ఎలా రక్షించాలి?‘రాత్రి పదిన్నరకు.. ప్రాణాలు కాపాడుకోవడానికి పరుగులు తీశాం’ - కొండచరియలు విరిగిపడి 12 కొండచరియలు విరిగిపడడం అంటే ఏమిటి?కొండలు వంటి ప్రకృతి సిద్ధమైన భౌగోళిక స్వరూపాల నుంచి రాళ్లు, మట్టి కిందకు జారిపడడాన్ని కొండచరియలు విరిగిపడటం అంటారు. సాధారణంగా ఏటవాలుగా ఉన్న ప్రాంతాలలో ఇలా జరుగుతుంది. ఇది హఠాత్తుగా జరగొచ్చు లేదా దీర్ఘ కాలంలో క్రమంగా జరుగుతుండొచ్చు.ాలుగా ఉండే ప్రదేశాలలోని పదార్థాన్ని(ఇక్కడ రాళ్లు, మట్టి వంటివి) పట్టి ఉంచే చుట్టూఉన్న పదార్థ బలం కంటే అది కిందకు జారడానికి కారణమైన బలం(గురుత్వాకర్షణ శక్తి కారణంగా) ఎక్కువగా ఉన్నప్పుడు వేగంగా కిందకు చేరుతాయని(కొండచరియలు విరిగిపడతాయని) ొండచరియలు ఎందుకు విరిగిపడతాయి?

కొండచరియలు విరిగిపడటానికి అనేక కారణాలు ఉంటాయి. ‘వర్షపాతం, మంచు కరగడం, నీటిమట్టాలలో మార్పులు, ప్రవాహాల కారణంగా కోత, భూగర్భ జలాలలో మార్పులు, భూకంపాలు, అగ్నిపర్వతాలు, మానవ కార్యకలాపాల కారణంగా కొండచరియలు విరిగిపడతాయి’ అని యూఎస్ జియోలాజికల్ సర్వే (యూఎస్‌జీఎస్) పేర్కొంది. నీటి అడుగున కూడా కొండచరియలు విరిగిపడతాయి. వీటిని సబ్‌మెరైన్ ల్యాండ్‌స్లైడ్స్ అంటారు. భూంకపాలు, తుపాను ధాటికి అలల ఉధృతి పెరగడం వల్ల సముద్రగర్భంలో ఇలా జరుగుతుంది. కొన్నిసార్లు ఇది సునామీకి దారితీసి తీరప్రాంతాలకు నష్టం కలిగిస్తుంది. ఏ ప్రాంతాలలో కొండచరియలు ఎక్కువగా విరిగిపడే అవకాశాలున్నాయో ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. రాళు ్ల, మట్టి పెళ్లలు హఠాత్తుగా విరిగిపడటం నుంచి భారీ కొండచరియలు విరిగిపడటం వరకు ల్యాండ్‌స్లైడ్స్‌గా పరిగణించవచ్చు. కొండచరియలు అనే పదం ఐదు రకాలుగా అవి కిందకు పడడాన్ని సూచిస్తాయి. పతనం(ఫాల్స్): తక్కువ కొండ వాలు(దాదాపుగా నిటారుగా ఉండే) నుంచి రాళ్లు, మట్టి హఠాత్తుగా కిందకు పడడం. కూలడం(టోపెల్స్): పదార్థం(రాళ్లు, మట్టి) ఉన్నచోటి నుంచి పట్టువదలి కిందకు కూలడం.

దొర్లడం(స్లైడ్స్) : రాళ్లు, మట్టి కిందకు దొర్లుకుంటూ వెళ్లడంజారడం(స్ప్రెడ్స్): మట్టి, బురద వంటివి కింద ఆధారంగా ఉన్నప్రాంతం వదులుగా మారినప్పుడు కిందకు జారుకుంటూ వెళ్లడం. ప్రకంపనల వల్ల ఇలా జరగొచ్చు. కొట్టుకుపోవడం(ఫ్లోస్): ద్రవం తరహా కదలిక. బురద వంటి వదులుగా ఉన్న పదార్థాలు కిందకు కొట్టుకుపోవడం. కాలుష్యాన్ని పీల్చుకునే అడవులే కర్బన ఉద్గారాల కేంద్రంగా మారిపోతున్నాయా? కారణమెవరు

కొండచరియలు విరిగిపడటం వల్ల 1998 నుంచి 2017 మధ్య సుమారు 18 వేల మంది మరణించారని, 48 లక్షల మందిపై ఆ ప్రభావం పడిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కలు చెప్తున్నాయి. ప్రమాదం జరిగే అవకాశం ఉందనిపిస్తే వెంటనే ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయాలని.. వీలున్నంత త్వరగా అధికారులు సహా ఇరుగుపొరుగు వారికి సమాచారం ఇవ్వాలని అమెరికన్ రెడ్ క్రాస్ సూచిస్తోంది. చెట్లు పడిపోతున్న శబ్దం, రాళ్లు దొర్లుతున్న శబ్దాలు వినిపిస్తే అప్రమత్తం కావాలని సూచించింది.

నీటి ప్రవాహాల సమీపంలో నివసించే వారైతే.. “నీటి మట్టం హఠాత్తుగా పెరగడం, లేదంటే తగ్గడం, అంతవరకు తేటగా ఉన్న నీరు బురదలా మారడం వంటి మార్పులు కనిపిస్తే అప్రమత్తం కావాలి. ఇవి కొండచరియలు విరిగిపడుతున్నాయని చెప్పడానికి సంకేతాలు కావచ్చు. వెంటనే అక్కడి నుంచి ఖాళీ చేయడం ఉత్తమం” అని అమెరికన్ రెడ్ క్రాస్ పేర్కొంది. కొండచరియలు విరిగిపడే సందర్భాలలో ప్రజలు తమ ప్రాణాలు ఎలా కాపాడుకోవాలనే విషయంపై అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్ అధ్యయనం చేసింది. ప్రజలు నివసించే భవనాలకు నష్టం కలిగించిన 38 కొండచరియల ఘటనలను పరిశోధకులు విశ్లేషించారు. ఇందులో ఎక్కువ అమెరికాకు చెందినది అయినప్పటికీ.. ప్రపంచవ్యాప్తంగా జరిగిన కొండచరియల ప్రమాదల వివరాలు కూడా ఉన్నాయి. కొండచరియలు విరిగిపడే ఘటనల నుంచి ప్రజల ప్రాణాలు కాపాడటానికి సమర్థమైన, తక్కువ ఖర్చుతో కూడుకున్న చర్యలు ఉన్నాయని జోసెఫ్ వార్ట్‌మాన్ చెప్పారు. ఆయన సివిల్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్. ఉన్నచోటి నుంచి ఎగువ ప్రాంతాలకు వెళ్లడం వల్ల ప్రజలు ప్రాణాలు కాపాడుకునే అవకాశం 12 రెట్లు ఎక్కువగా ఉంటుందని ఆయన చెప్పారు. తలుపులు, కిటికీలు తెరిచి ఉంచడం మంచిదని సూచించారు. శిథిలాల్లో చిక్కుకుంటే కదలడం, శబ్దాలు చేయడం వంటివి చేయాలని చెప్పారు‘కొండచరియలు విరిగిపడి రాళ్లు దొర్లేటప్పుడు అవి మనిషి పరుగెత్తగలిగే వేగం కంటే ఎక్కువ వేగంతో వెళ్తాయి. కొన్నిసార్లు కొండచరియలు రోజులు, వారాల తరబడి విరిగి పడుతూనే ఉంటాయి’ అని యూఎస్‌జీఎస్ తెలిపింది. కొండచరియలు విరిగిపడే సమయంలో నీటి ప్రవాహాలు, శిథిలాలు కారణంగా పెద్ద సంఖ్యలో మరణాలు సంభవిస్తున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. ఈ ఘటనలలో చనిపోవడానికి ప్రధాన కారణం చిక్కుకుపోవడం లేదంటే ఊపిరాడకపోవడమని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెప్పింది. కొండచరియలు విరిగిపడిన తరువాత పరిణామాలు కూడా ప్రమాదకరమే. “కొండచరియలు విరిగిపడటం వల్ల వైద్య వ్యవస్థ, నీరు, కరెంట్, సమాచార వ్యవస్థ లాంటి అత్యవసర సేవలపై తీవ్ర ప్రభావం పడుతుంది” అని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. తెగిపోయిన కరెంట్ తీగలు విద్యుదాఘాతానికి కారణమవుతాయి. నీరు, గ్యాస్, మురుగునీటి పైపులైన్లు దెబ్బతింటాయి. అపరిశుభ్ర వాతావరణం ఏర్పడి వ్యాధులకు కారణమవుతాయి. “కొండచరియలు విరిగిపడిన ఘటనలలో కుటుంబాలు, ఆస్తులు, పశుసంపద, పంటలు కోల్పోవడం వల్ల ప్రజలకు మానసిక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి” అని తెలిపింది. ఉష్ణోగ్రతల పెరుగుదల, వాతావరణ మార్పులు కొండచరియలు విరిగిపడే అవకాశాలను మరింత పెంచుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. ‘వాతావరణ మార్పులు తీవ్ర వర్షపాతానికి దారితీస్తుండగా, అవి కొండచరియలు విరిగిపడటానికి కారణమవుతాయి” అని యూఎస్‌జీఆర్ తెలిపింది. ఈ పరిస్థితి ప్రత్యేకించి మంచుతో కూడిన పర్వతప్రాంతాలలో ఎక్కువగా ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. మంచుకరిగి రాతివాలు అస్థిరంగా మారిపోయి కొండచరియలు విరిగిపడటానికి కారణమవుతోందని డబ్ల్యుహెచ్ఓ పేర్కొంది. వాతావరణ మార్పుల కారణంగా పెరుగుతాయని యూఎస్‌జీఆర్ తెలిపింది. “ఇటీవల కాలిపోయిన ప్రాంతాలు, అక్కడి మట్టి, వృక్షసంపదను దెబ్బతీయడం వల్ల కొండచరియలు విరిగిపడే ప్రమాదాన్ని పెంచాయి” అని తెలిపింది.

## చనిపోతున్నప్పుడు మనిషి మెదడులో ఏం జరుగుతుంది? ఆ చివరి క్షణాల గురించి న్యూరో సైంటిస్టులు ఏం చెబుతున్నారు?



చనిపోవడం మనిషి జీవితంలో ముఖ్యమైన ఆఖరి భాగం. కానీ, చనిపోయే క్షణంలో మెదడులో ఏం జరుగుతుందో మనకు దాదాపు తెలియదని అర్థమయ్యాక న్యూరో సైంటిస్ట్ జిమో బోర్జిగిన్ ఆశ్చర్యపోయారు. ఈ వాస్తవం ఆమెకు చాలా యాదృచ్ఛికంగా సుమారు ఒక దశాబ్దం కిందట తెలిసింది. “అప్పుడు ఎలుకలపై ప్రయోగాలు చేస్తున్నాం. శస్త్రచికిత్స తర్వాత మేం వాటి మెదడులోని న్యూరోకెమికల్ స్రావాలను పరిశీలిస్తున్నాం.” అని ఆమె బీబీసీకి వివరించారు.

హఠాత్తుగా, వాటిలో రెండు ఎలుకలు చనిపోయాయి. దాంతో ఆమె వాటి మెదడులో జరిగే మరణ ప్రక్రియను గమనించడం సాధ్యమైంది. “ఒక ఎలుకలో సెరోటోనిన్ చాలా ఎక్కువగా స్రవించిందని తెలిసింది. ఆ ఎలుకలో ఏవైనా మానసిక భ్రాంతులు కలిగాయా?” అని తాను ఆశ్చర్యపోయినట్లు ఆమె తెలిపారు. సెరోటోనిన్‌కు భ్రాంతితో సంబంధం ఉంటుందని ఆమె వివరించారు. “దానికి ఏదో కారణం ఉంటుంది కాబట్టి, నేను దాని గురించి తెలుసుకోవడం మొదలుపెట్టా. చనిపోయే ప్రక్రియ గురించి మనకు చాలా తక్కువ తెలుసని గ్రహించాక నేను ఆశ్చర్యపోయా.” అని తెలిపారు. నాటి నుంచి మిషిగన్ విశ్వవిద్యాలయంలో మాలిక్యులర్, ఇంటిగ్రేటివ్ ఫిజియాలజీ, న్యూరాలజీలో అసోసియేట్ ప్రొఫెసర్ అయిన డాక్టర్ జిమో బోర్జిగిన్, మనం చనిపోతున్నప్పుడు మెదడులో ఏమి జరుగుతుందో అధ్యయనం చేయడానికి అంకితమయ్యారు.

అయితే తాను కనుగొన్నది, ఊహించిన దానికి విరుద్ధంగా ఉందని ఆమె ఫొటో క్యాప్షన్,మిషిగన్ విశ్వవిద్యాలయంలో మాలిక్యులర్, ఇంటిగ్రేటివ్ ఫిజియాలజీ, మరణం నిర్వచనం“గుండె ఆగిపోయిన తర్వాత ఎవరికైనా చాలాసేపు నాడి అందకపోతే, వైద్యపరంగా వాళ్లు చనిపోయినట్లు నిర్వచిస్తారు. ఈ సందర్భంలో, మన దృష్టంతా గుండెపై కేంద్రీకృతమై ఉంటుంది. దీనిని కార్డియాక్ అరెస్ట్ అంటారు. కానీ, బ్రెయిన్ అరెస్ట్ అనరు.”“స్పందన లేనందువల్ల మెదడు పని చేయడం లేదు అనేది శాస్త్రీయ అవగాహన. ఈ వ్యక్తులు మాట్లాడలేరు, నిలబడలేరు, కూర్చోలేరు”మెదడు పనిచేయడానికి ఆక్సిజన్ చాలా అవసరం.

గుండె రక్తాన్ని పంప్ చేయకపోతే ఆక్సిజన్ మెదడును చేరదు.”“ఆ తర్వాత మెదడు పని చేయడంలేదని అన్నీ సూచిస్తాయి. అంటే మెదడు కార్యకలాపాలు చాలా తగ్గిపోతాయి అని చెప్పవచ్చు” అని జిమో బోర్జిగిన్ వివరించారు. యితే, ఆమె బృందం చేసిన పరిశోధనలు కొన్ని భిన్నమైన విషయాలను వెల్లడించాయిెదడుకు చేటు చేసే 11 అలవాట్లు, వాటి నుంచి బయటపడే మార్గాలు6 మార్చి 2024మెదడుకు కరెంట్ షాక్ ఇస్తే మెమరీ పెరుగుతుందా?

2013లో ఎలుకలపై చేసిన ఒక అధ్యయనంలో, జంతువుల గుండె కొట్టుకోవడం ఆగిపోయిన తర్వాత వాటి న్యూరోట్రాన్స్‌మిటర్‌లలో అనేక తీవ్రమైన చర్యలను గమనించారు. “సెరోటోనిన్ 60 రెట్లు పెరిగింది, మనకు ‘ఫీల్ గుడ్’ అనుభూతిని కలిగించే డోపమైన్ అనే రసాయనం 40 నుంచి 60 రెట్లు పెరిగింది. “మనం అప్రమత్తంగా ఉండేలా చేసే నోర్‌పైన్‌ఫ్రైన్, సుమారు 100 రెట్లు పెరిగింది.”జంతువు సజీవంగా ఉన్నప్పుడు ఇంత పెద్దస్థాయిలో అవి పెరగడం అసాధ్యం అని ఆమె చెప్పారు. చనిపోతున్న ఎలుకల మెదడుపై 2015లో వీళ్ల బృందం మరో పరిశోధన చేసింది. “రెండు సందర్భాలలో, 100% జంతువులలో మెదడులో పెద్ద ఎత్తున యాక్టివిటీ కనిపించింది.” అని ఆమె చెప్పారు. వాటి మెదడు హైపర్‌డ్రైవ్‌లో ఉంది. అవి హైపర్-యాక్టివ్ స్థితిలో ఉన్నాయని అన్నారు. 2023లో, వాళ్లు తమ ఒక పరిశోధనలో ఒక భాగాన్ని ప్రచురించారు. దీనిలో వాళ్లు కోమాలో ఉన్న, లైఫ్ సపోర్ట్ తీసుకుంటున్న నలుగురు రోగులను పరిశీలించారు. దీనిలో భాగంగా మెదడు పనితీరును స్కాన్ చేయడానికి ఎలక్ట్రోఎన్సెఫలోగ్రఫీ ఎలక్ట్రోడ్‌లను అమర్చారు.

ఆ నలుగురూ మరణం అంచుల్లో ఉన్నారు. ఆ సమయంలో వైద్యులు, వాళ్ల కుటుంబ సభ్యులు, వాళ్లు బతికే అవకాశం లేదనందువల్ల, వాళ్లపై నమ్మకం వదిలేసుకోవడం మేలని భావించారు. బంధువుల అనుమతితో వైద్యులు, వాళ్లు బతకడానికి ఆధారంగా ఉన్న వెంటిలేటర్లను ఆపేశారు. అప్పుడు ఇద్దరు రోగులలో మెదడు అత్యంత చురుకుగా ఉందని పరిశోధకులు కనుగొన్నారు. మెదడులో అత్యంత వేగవంతమైన గామా తరంగాలు సైతం పరిశోధకులకు కనిపించాయి. సంక్లిష్ట సమాచార ప్రాసెసింగ్‌కు, జ్ఞాపకశక్తికి గామా తరంగాలే ఆధారంోగులలో ఒకరి మెదడుకు రెండు వైపులా, టెంపోరల్ లోబ్స్‌లో చాలా కార్యకలాపాలు కనిపించాయిహానుభూతి కోసం, సరైన టెంపోరోపారిటల్ జంక్షన్ ముఖ్యమైనదని డాక్టర్ బోర్జిగిన్ అభిప్రాయపడ్డారుార్డియాక్ అరెస్ట్ నుంచి బయటపడిన చాలా మంది రోగులు, దాదాపు మరణం అంచుకు వెళ్లి వచ్చిన అనుభవాలు తమను మంచి వ్యక్తిగా మార్చాయని, తాము ఇతరుల పట్ల సహానుభూతితో ఉండడం పెరిగిందని తెలిపారు.

మరణం అంచుల దాకా వెళ్ళిన కొందరు వ్యక్తులు, తమ జీవితం కళ్ళ ముందు జీవితం ఒక్కసారి మెరుపులా మెరిసి పోతుందని, లేదా జీవితంలోని కీలక క్షణాలు గుర్తుకు వచ్చాయని తెలిపారు. చాలా మంది తాము తీవ్రమైన కాంతిని చూశామని, మరికొందరు తమ శరీరం తమది కాదన్న అనుభూతి కలిగిందని, పైనుంచి ఏవో దృశ్యాలను గమనిస్తున్నట్లు అనిపించిందని తెలిపారు. డాక్టర్ బోర్జిగిన్ తన అధ్యయనంలో గమనించిన హైపర్-యాక్టివ్ బ్రెయిన్, కొంతమంది వ్యక్తులు మరణపు అంచులో ఎందుకు ఇలాంటి తీవ్రమైన అనుభవాలను ఎదుర్కొన్నారో వివరిస్తుందా?“అవును, అది వివరిస్తుందనే నేను అనుకుంటున్నాను” అని ఆమె అన్నారు. “కార్డియాక్ అరెస్ట్ నుంచి బయటపడినవారిలో కనీసం 20% -25% మంది తెల్లటి కాంతి, లేదంటే అలాంటిది మరొకటి కనిపించిందని చెప్పారు.

ఇది ఆ సమయంలో వాళ్ల విజువల్ కార్టెక్స్ పని చేసిందని సూచిస్తుంది.” అని తెలిపారు. వెంటిలేటర్లు ఆపివేసాక మెదడు కార్యకలాపాలు పెరిగిన ఇద్దరు రోగుల విషయంలో, వారి విజువల్ కార్టెసెస్ ఈ దృశ్యమాన అనుభవంతో పరస్పర సంబంధం కలిగిన క్రియాశీలతను ప్రదర్శించాయని చెప్పారు. కొత్త అవగాహనడాక్టర్ బోర్జిగిన్, మానవులపై తాను చేసిన అధ్యయనం పరిమాణరీత్యా చాలా చిన్నదని, మనం చనిపోతున్నప్పుడు మెదడులో ఏమి జరుగుతుందనే దానిపై మరింత పరిశోధన అవసరమని అంగీకరించారు.

అయితే, ఈ అంశంపై 10 సంవత్సరాలకు పైగా పరిశోధన చేసిన తర్వాత, ఆమెకు ఒక విషయం స్పష్టమైంది. ‘కార్డియాక్ అరెస్ట్ సమయంలో మెదడు నిస్తేజంగా ఉండటానికి బదులుగా, చాలా చురుకుగా ఉంటుందని నేను భావిస్తున్నాను. కానీ మెదడుకు ఆక్సిజన్ అందడం లేదని తెలుసుకున్నప్పుడు అది ఏమవుతుందనే దానిని అర్థం చేసుకోవడానికి మేం ప్రయత్నిస్తున్నాం. దీనికి సంబంధించి ఏ సమాచారమూ లేదు.

నిజంగా, మనకు ఏమీ తెలియదు.” అని జిమో బోర్జిగిన్ అన్నారు. నిద్రాణస్థితిని ప్రస్తావిస్తూ, ఎలుకలు, మానవులతో సహా జంతువులు ఆక్సిజన్ కొరతను ఎదుర్కోవటానికి శరీరంలోనే అంతర్గత వ్యవస్థ ఉందని తాను ఊహిస్తున్నట్లు ఆమె చెప్పారు. “ఇప్పటి వరకు, కార్డియాక్ అరెస్ట్ అయినప్పుడు మెదడు ఏమీ చేయకుండా ఉంటుందని భావించారు. గుండె ఆగిపోయినప్పుడు మెదడు చనిపోతుంది.

మెదడు ఈ పరిస్థితిని ఎదుర్కోలేక చనిపోతుంది అనేది ప్రస్తుత ఆలోచన.” అన్నారామెోానీ, అది ఖచ్చితంగా జరిగిందో లేదో మనకు తెలియదని ఆమె అన్నారు. మెదడు అంత సులభంగా లొంగిపోదని ఆమె భావిస్తున్నారు.

ఇతర సంక్షోభ సమయాలలో మాదిరే అది పోరాడుతుందన్నారు. “నిజానికి మెదడుకు ఈ సమస్యలను లేదా ఆక్సిజన్ కొరతను తట్టుకునే అంతర్గత వ్యవస్థ ఉంది. నిద్రాణస్థితి అనేది దీనికి మంచి ఉదాహరణ అని నేను నమ్ముతున్నాను. కానీ దానిని ఇంకా పరిశోధించాలి.” అని చెప్పారు. తాను, తన సహచరుల అధ్యయనంలో కనుగొన్నది చాలా తక్కువని, ఇంకా చాలా పరిశోధించాల్సి ఉందని డాక్టర్ బోర్జిగిన్ అన్నారు.

“మెదడుకు హైపోక్సియాతో (ఆక్సిజన్ అందకపోవడం) ఎలా వ్యవహరించాలో తెలిసిన అంతర్గత వ్యవస్థ ఉందని నేను నమ్ముతున్నాను, అది మనకు అర్థం కాకపోవచ్చు.” “కార్డియాక్ అరెస్ట్‌కు గురైన వ్యక్తులకు ఈ అద్భుతమైన, ఆత్మాశ్రయ అనుభవం కలుగుతుందని మనకు తెలుస్తోంది. మెదడు కార్యకలాపాలు పెరగడం చూసి ఆ అనుభవం నిజమేనని మా డేటా చెబుతోంది. ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే: చనిపోతున్న మెదడులో ఎందుకు కార్యకలాపాలు విపరీతంగా పెరుగుతున్నాయి? అని ””దీన్ని అర్థం చేసుకోవడానికి, అధ్యయనం చేయడానికి, పరిశోధించడానికి మనం అందరం కలిసి పని చేయాలి. ఎందుకంటే మనం మరణం గురించి సరిగా అర్థం చేసుకోకపోవడం వల్ల కోట్లాది మరణాలకు సరైన రోగనిర్ధరణ చేయలేకపోతున్నాం.” అని చెప్పారు.

# కామగ్రీవుని విద్యలు

**మణిసిద్ధుడు అనే యతి తన దగ్గరున్న మణి ప్రభావంతో లోకంలో జరిగే సంగతులన్నీ తెలుసుకోగలడు. ఆయన తనకు తోడుగా కాశీకి వస్తున్న గోపాలుడికి దారిమధ్యలో కనిపించిన వింతలన్నిటి వెనుక ఉండే కథలను వివరిస్తుంటాడు. ఈ కాశీమజిలీ కథలను పన్నెండు సంపుటాలుగా మధిర సుబ్బన్న దీక్షితులు రచించారు. ప్రస్తుతం మీరు చదవబోయేది ఆరో సంపుటంలోని కథ.**

**అది విప్రకూటమనే గ్రామం. ఆ గ్రామవీధుల్లో దాదాపు మిట్టమధ్యాహ్నం కావస్తుండగా అరవై ఏళ్లకు పైబడిన వృద్ధుడొకడు చేతికర్ర సాయంతో నడుస్తున్నాడు. అతని పేరు కామగ్రీవుడు. ఆ గ్రామానికి కొత్తవాడు. అతను బాటవెంట నడుస్తుంటే ఒకచోట ఒక ఇంటివద్ద పన్నెండేళ్ల బాలిక ఆడుకుంటూ కనిపించింది. ఆమెను చూస్తూనే కామగ్రీవుడు మనసులో.. 'ఓహో! ఎంత చక్కగా ఉంది?! ఈమెను పెళ్లాడితే ఆరు నెలలకే కాపురానికి వస్తుంది. ఏడాది లోపులోనే పిల్లలను ఎత్తుకోవచ్చు' అనుకున్నాడు. ఆ పిల్ల దగ్గరికి వెళ్లి.. "బాలామణీ! నీ పేరేమిటి? ఈ ఇల్లు మీదేనా?! ఈ పూట నాకు భోజనం పెట్టగలవా?" అని ప్రశ్నించాడు.**



"నాపేరు సావిత్రి తాతగారూ! ఒక్కపూటేమి?! పది దినాలైనా మీరు మా ఇంట ఉండవచ్చు" అంటూ చేయి పట్టుకుని, ఆ బాలిక అతణ్ని లోనికి తీసుకువెళ్లింది. 'తాతా!' అన్నందుకు మనసులో నొచ్చుకున్నాడు కామగ్రీవుడు. కాళ్లు కడుక్కోవడానికి నీళ్లిస్తే పట్టుతప్పి చెంబు చెయ్యిజారిపోయింది. ఆ పిల్ల మరోసారి నవ్వి.. "బాగా అలసిపోయినట్లున్నారు తాతగారు!" అంటూ తానే అతని కాళ్లు కడిగింది. తనను పదేపదే 'తాతా!' అనడంతో ఉడుక్కుంటూ.. "నేను మరీ అంత ముసలివాణ్ని కాదే పిల్లా! అది సరే కానీ, నా ఎరుకలో ఒక మంచి సంబంధం ఉంది. పెళ్లాడతావా?" అని అడిగాడు కామగ్రీవుడు.

పెళ్లి మాటెత్తడంతో సావిత్రి సిగ్గుపడి లోపలికి వెళ్లిపోయింది. ఆమె తండ్రి అయిన భట్టపాదుడు వచ్చి, కామగ్రీవుడికి అతిథి సత్కారాలు చేశాడు. భోజనాదికాలు పూర్తయిన తరువాత నడవలో కూర్చోబెట్టి..

"ఏదో సంబంధం ఉందని మా అమ్మాయితో చెప్పారట. వివరాలు చెబుతారా?" అని అడిగాడు భట్టపాదుడు.

అందుకు కామగ్రీవుడు.. "ఇక్కడ కాదు. మనకు కొంత రహస్యమైన ప్రదేశం కావాలి" అన్నాడు. భట్టపాదుడు సంశయిస్తూనే అతణ్ని ఒక గదిలోకి తీసుకువెళ్లాడు. అక్కడికి వెళ్లిన తరువాత కామగ్రీవుడు తన కథ చెప్పడం మొదలుపెట్టాడు.

.."అయ్యా! మాది కాంచీపురం. చిన్నతనంలోనే తల్లిదండ్రుల్ని కోల్పోయాను. దిక్కులేని నన్ను బంధువులు పోషించారు. చదువు అబ్బలేదు. ఉన్న ఊళ్లోనే యాయవారం చేసుకుంటూ బతికేవాణ్ని. కానీ, నా తోటివాళ్లంతా ఉద్యోగస్తులై, వృత్తిలో గొప్పవారై.. పెళ్లిళ్లు చేసుకుని, పిల్లాపాపల్ని సాకుతుంటే నాకు తినడానికి కూడైనా లేకపోయిందని ఎంతో దుఃఖించాను. మా గ్రామంలో ఒక పండితుణ్ని ఆశ్రయించి.. 'డబ్బు సంపాదించడం ఎలా?' అని ప్రశ్నించాను. అందుకు ఆ పండితుడు నవ్వి.. 'ఒరేయ్ అబ్బాయ్! డబ్బు ఉండి కూడా దానం చేయనివాణ్ని, డబ్బు లేనప్పుడు తపస్సు చేయనివాణ్ని మెడకు రాయికట్టి నీళ్లలో పారేయాలని శాస్త్రం చెబుతున్నది. ఈ వయసులో నీకు చదువురాదు. అందుచేత తపస్సు చేయి. తపస్సు వల్ల సాధ్యం కానిది ఏదీ లేదు. నువ్వు హిమాలయాలకు పో. అక్కడ ఏ తపస్వి అయినా మంత్రం ఉపదేశిస్తే.. నీ కోరిక నెరవేరుతుంది' అని చెప్పాడు. దాంతో నేను చాలాకష్టాలు పడి కాశీ మీదుగా హిమాలయాలకు పోయాను. గంగోత్రికి సమీపంలో చాలామంది తాపసులు కనిపించారు. వారిలో కొందరికి శుశ్రూషలు చేశాను. కానీ ఎవరికీ నాపై అనుగ్రహం కలగలేదు. ఒకపక్క వయసు మీరిపోతున్నది. 'ఛీ! కోరుకున్న సంపదలు పొందలేని జన్మ ఎందుకు?' అని ఆత్మహత్యకు సిద్ధపడ్డాను. ఒక ఎత్తయిన కొండనెక్కి.. 'వచ్చే జన్మలో అయినా నన్ను భాగ్యవంతుణ్ని చేయి దేవా!' అని ప్రార్థించుకుని కిందికి దూకబోయాను. అప్పుడు.. 'వద్దు వద్దు. సాహసం చేయవద్దు' అనే మాటలు వినవచ్చాయి. ఆ దిక్కుకు వెళ్లి చూశాను. ఒక చెట్టుకింద డొంకలలో జడధారి అయిన తాపసి ఒకడు కనిపించాడు. నేను ఆయన ముందు మోకరిల్లి నా కథంతా చెప్పుకొని, రక్షించమని వేడుకున్నాను.

అందుకాయన.. 'మూరుడా! శాశ్వతమైన మోక్షాన్ని కాదని, అస్థిరమైన సంపదల కోసం ఇంతగా చింతించడం ఎందుకు? విను.. నేను కూడా ఒకప్పుడు సంపదల కోసం ఆశపడి ఇరవైఏళ్ల పాటు గురుకుల వాసం చేశాను. ఇంద్రజాల విద్య నేర్చుకున్నాను. దేశాలన్నీ తిరిగి కోట్లకొద్దీ ధనం పోగేశాను. కానీ దానితో తృప్తి పడలేకపోయాను. ఈ అరణ్యంలో దీర్ఘతముడనే మహర్షిని ఆశ్రయించి, ఎనిమిదేళ్లు శుశ్రూష చేశాను. ఆయన ఏం కావాలో కోరుకోమనేసరికి, పరకాయ ప్రవేశవిద్య అనుగ్రహించమని వేడుకున్నాను. ఆయన దానికి నవ్వి.. 'మానవులు వచ్చిన స్వర్గంతో తృప్తి పొందక, రాని నరకం కోసం ఆశపడుతుంటారు. బహుశా నువ్వు ఈ విద్యవల్ల రాజభోగాలు లభిస్తాయని భావిస్తున్నట్లున్నావు. సరే నీ ఇష్టం' అంటూనే నాకు మంత్రోపదేశం చేశాడు. నేను కొంతకాలం శ్రద్ధగా మంత్రాన్ని సాధన చేశాను. సిద్ధి పొందేలోపుగా నాలో వైరాగ్యం ఉదయించింది. దాంతో నిష్కామంగా తపస్సు చేసుకుంటూ ఉండిపోయాను. నువ్వు కూడా నాలాగే మోక్షం కోరుకో. సుఖపడతావు' అని బోధించాడు.

నేను అప్పటికీ ఆయనకేమీ ఎదురు చెప్పకుండా కొంతకాలంపాటు ఆయనకు సేవలు చేస్తూ గడిపాను. నా భక్తికి ఆయనెంతో సంతోషించాడు. ఏం కావాలో కోరుకోమన్నాడు. 'స్వామీ! మీవద్దనున్న విద్యలు రెండూ నాకు ప్రసాదించండి. వాటితో నేను సంపన్నుణ్ని అవుతాను' అని కోరాను.

దానికాయన.. 'ఈ వయసులో కోరకూడని వాటిని కోరుకున్నావు. నేను ఉపదేశించిన వెంటనే నీకు విద్యలు పట్టుబడతాయి. అయితే ఒక విషయం గుర్తుంచుకో. నీ నోటినిండా పళ్లు ఉన్నప్పుడే ఈ విద్యలు రెండూ నీకు ఫలిస్తాయి. ఒక్క పన్ను ఊడినా ఏమాత్రం ఉపయోగించవు' అంటూ విద్యలు బోధించాడు. నేను ఎంతో ఆనందంగా గురువుకు మొక్కి, కాశీకి పోయాను. మణికర్ణికా ఘట్టంలో స్నానం చేయడానికి వెళుతుండగా కాలు జారిపడ్డాను. దాంతో ముందుపన్ను ఊడిపోయింది. నాకు పట్టరానంత దుఃఖం వచ్చింది. అందరూ దెబ్బ తగిలిందేమో అనుకున్నారు. కానీ, పన్ను పోయినందుకు ఏడుస్తున్నానని తెలిసి, ఎగతాళి చేశారు. పోయిన పన్నుకోసం ఏడ్చి ప్రయోజనం ఏముంది?!.

నా విద్యలు నాకెలాగూ పనికిరాకుండా పోయాయి. పెళ్లి చేసుకుని, నాకు పుట్టబోయే పిల్లలకు నా విద్యలు నేర్పాలని నిర్ణయించుకున్నాను. తగిన పిల్లకోసం వెతుక్కుంటూ ఇంతదూరం వచ్చాను. చూడండి.. ఒక్క పన్ను ఊడిందన్న మాటే కానీ, నేనేమీ ముసలివాణ్ని కాను. అందుచేత మీ అమ్మాయి సావిత్రిని నాకిచ్చి పెళ్లి చేస్తే మీ పేరు చెప్పుకొని వంశం నిలబెట్టుకుంటాను"..

అప్పటిదాకా కామగ్రీవుడు చెప్పిన కథ విని, భట్టపాదుడు తలపంకించాడు. కొంచెంసేపు మౌనం వహించాడు. ఆ తరువాత..

"వెనకటికి ఒకావిడకు 'నీ కూతురి కడుపున చక్రవర్తి పుడతాడు' అని ఎవరో జోస్యం చెప్పారట. ఆ మాట చాటుగా విన్నవాడొకడు.. తాను శివుడినుంచి వరం పొందానని, తనకు పుట్టబోయే కొడుకు చక్రవర్తి అవుతాడని నమ్మబలికాడట. ముక్కూమొఖం తెలియని అతనికి.. ఆ అమాయకపు తల్లి తన కూతురినిచ్చి పెళ్లి చేసింది. ఆనక వీడు దర్జాగా ఓ కొడుకుని కని.. 'చక్రవర్తి' అని పేరుపెట్టాడట. అలా తన వరం సార్థకమైందని నలుగురికీ చెప్పాడట. మీరు చెప్పింది కూడా అలాగే ఉంది. ఏవేవో విద్యలు తెలుసని చెబుతున్నారు. అందులో నిజమెంతో తెలియదు. తెలిసినా మీలాంటి వృద్ధుడికి.. నా కూతురిని ఇవ్వలేను" అని తెగేసి చెప్పాడు.

కామగ్రీవుడు చేసేదేం లేక, ఆ ఊరినుంచి కదిలాడు.

పొలిమేరలకు చేరుకునేసరికి, భట్టపాదుని శిష్యులిద్దరు భద్రుడు, శరభుడు అనేవాళ్లు కామగ్రీవుణ్ని కలుసుకున్నారు. వాళ్లిద్దరూ అంతకుముందు తమ గురువుతో అతను జరిపిన సంభాషణను చాటుగా విన్నారు. అతని వద్దనున్న విద్యలను ఆశించి వచ్చారు.

"ఏమిటి అబ్బాయిలూ! మీ గురువుగారు మనసు మార్చుకున్నాడా!? నాకు పిల్లనిస్తానంటున్నాడా?!" అని ప్రశ్నించాడు.

అందుకు భద్రుడు.. "లేదు స్వామీ! మీ సంబంధం చాలా మంచిదని, మా గురువుగారికి ఎంతో చెప్పిచూశాం. కానీ ఆయన మా మాటలు వినిపించుకోలేదు. మీకెలాగైనా పెళ్లి చేసితీరాలని మాకిద్దరికీ గట్టి సంకల్పం కలిగింది. అందుకే వెంటబడి వచ్చాం. దయచేసి మమ్మల్ని మీ శిష్యులుగా స్వీకరించండి. మీతో కూడా ఉండి, మీ గురించి గొప్పగా చెప్పి.. మీ పెళ్లి జరిగేలా చూస్తాం" అని చెప్పాడు. కామగ్రీవుడు అయిష్టంగానే అంగీకరించాడు. భద్ర, శరభులిద్దరూ కామగ్రీవుని వెంట అనేక గ్రామాలు తిరిగారు. ఎక్కడ మంచి సంబంధం ఉందని తెలిసినా వెళ్లి, తమ గురువు గురించి పెళ్లివాళ్ల వద్ద గొప్పగా పొగిడి చెప్పేవాళ్లు. కామగ్రీవుని పరోక్షంలో.. 'ఆయన ముసలివాడు. మీ పిల్లను ఇవ్వవద్దు' అని చెప్పేవాళ్లు.

ఎంతకాలం ప్రయత్నించినా కామగ్రీవునికి ఒక్క సంబంధమూ కుదరలేదు. చివరికి అతనికి అంత్యకాలం సమీపించింది. చనిపోయేముందు శిష్యులిద్దరూ బతిమాలుకున్నారు. దాంతో వృథా పోనివ్వడం ఎందుకని.. కామగ్రీవుడు తన ఇంద్రజాల విద్యను భద్రునికి, పరకాయప్రవేశ విద్యను శరభునికి ఇచ్చి తనువు చాలించాడు. ఆ తరువాత ఒకనాడు శరభుడు.. "మిత్రమా! నాకు మొదటినుంచీ ఇంద్రజాలం అంటే అభిమానం. కానీ, గురువుగారు ఆ విద్య నాకివ్వలేదు. మనం విద్యలు మార్చుకుందామా?" అని అడిగాడు.

అందుకు భద్రుడు.. "సరే.. ముందుగా నువ్వు నీ విద్యను నాకివ్వు. ఆ తరువాత నేనిస్తాను" అన్నాడు. "తీరా నేనిచ్చిన తరువాత.. నువ్వు ఇవ్వకుండా పారిపోతే నా గతేం కాను".. అనుమాన పడ్డాడు శరభుడు.

"ఎందుకొచ్చిన గోల?! గురువుగారు మనకు ఆ విద్యలే ఏరికోరి ఎందుకిచ్చారో తెలియదు. మధ్యలో మార్చుకోవడం ఎందుకు? ఇలాగే కొనసాగుదాం" అన్నాడు భద్రుడు చివరగా. కానీ, శరభుడు విడిచిపెట్టలేదు. వద్దన్న కొద్దీ వెంటబడసాగాడు.

కనాడు ఇద్దరూ అడవిమార్గం వెంట వెళుతుండగా.. భద్రుడు తన ఇంద్రజాల విద్యతో ఒక పట్టణాన్ని సృష్టించాడు. విశాలమైన రాజవీధులతో, రత్నాల మేడలతో, మనోహరమైన రథాలు, అశ్వాలు, పల్లకీలతో ఆ పట్టణం అలరారుతున్నది. రాజభటులు ఉద్వేగంతో పరుగులు పెడుతున్నారు. కొందరు శరభుని వద్దకు వచ్చి.. "అయ్యా! మీకేమైనా వైద్యం తెలుసా? మా మహారాజుగారికి ప్రాణాల మీదకు వచ్చింది. రక్షించగలరా?" అని అడిగారు. శరభుడు తనకు వైద్యం తెలుసునంటూ వారితోపాటు రాజభవనానికి వెళ్లాడు. అప్పటికే రాజు మరణించాడు. ఇదే మంచిసమయం అని భావించి, శరభుడు తన శరీరాన్ని వేరేచోట దాచిపెట్టి, ఆ రాజు శరీరంలో పరకాయ ప్రవేశ విద్యద్వారా ప్రవేశించాడుఅతని చర్యలన్నీ రహస్యంగా గమనిస్తున్న భద్రుడు.. దాచిపెట్టిన శరభుని శరీరాన్ని తలకిందులుగా ఒక చెట్టుకు కట్టేశాడు. తన దారిన తాను పోయాడు. ఒకరోజు గడిచింది. ఇంద్రజాలం ముగిసిపోయింది. కపటరాజు దేహం మాయమైపోయింది. శరభుడు నిలవలేక, తిరిగి తన దేహంలోకి వచ్చేశాడు. అప్పటికి తాను తలకిందులుగా వేలాడుతుండటాన్ని గమనించి..'అయ్యో! ఇది నిజమైన పట్టణమని నమ్మి ఎంత మోసపోయాను?! ఇక మీదట ఆ మాయలమారి భద్రుని వెంట తిరగకూడదు' అనుకున్నాడు.

## అరశేతుల ఎంటికలు ఎందుకు మొలవవో గమ్మతిగా జెప్పిన బీర్బల్



చెన్నా్రమలింగంను కిష్ణదేవరాయలు ఎట్ల గొట్టుగొట్టుగ అడుగుతుండెనో.. అకుబరు గూడ బీరుబలును గట్లనే అడుగుతుండె. గట్లనె ఒకపారి అందరు దివానంల గూకొని ఉన్నరు. అందరు సలాం బెట్టినంక, అకుబరు.. "ఇగో బీరుబల్! నాకొక ముచ్చట దెల్సుకోవాలనుంది. నువ్వు మస్తు దిమాకున్నాయినెవు గదా! జరంత జెప్పు. నువ్వు అచ్చంగ జెప్తే ఇనాం గూడ ఇత్త" అన్నడు. బీరుబలుకు తప్పదాయె! "గట్లనే హుజూర్! అడుగుండ్లి.. కోషిశ్ జేత్త" అన్నడు బీరుబలు వంగివంగి సలాం జేసుకుంట. "ఏం లేదు! మస్తు దినాలకెల్లి నా మతిల ఓ ముచ్చటున్నది. ఎంతకు సమజయితలేదు. సోచాయించి.. సోచాయించి దిమాక్ ఖరాబ్ అయితంది. అందుకే ఆకరుకు నిన్నడుగుతున్న. నా పెయ్యి మీద అన్ని తావులల్ల ఎంటికెలుంటయి గద.. అంటె నెత్తి మీద జుట్టు.. కండ్ల బొమ్మలు.. చాతి మీద, చేతి మీద, చెవుల మీద, ముక్కు మీద.. ఇట్ల ఒక్కోల్లకు ఒక్కోతాన ఉన్నయి గదా! మరి నా అరిశేతులల్ల ఎందుకు లెవ్వు!?" అంట అడిగిండు. బీరుబలు దిమాక్ ఎక్వ ఉన్నోడాయె. ఏదన్నా రాజుతోని ముచ్చటనాయె.. "హుజూర్! దానాలు శేశి శేశి.. మీ అరిశేతులల్ల ఎంటికలు మొలుత్తలేవు. మీ దానాలు గసోంటియి మరి" అన్నడు. అకుబరు గూడా తెలివితక్వోడేం గాకపాయె.. "గట్లనా.. అయితే మరి నీ శేతులల్ల ఎంటికలు ఎందుకు లేవు!?" అంట అడిగిండు. ఎంటనే బీరుబలు.. "హుజూర్! మీరిచ్చిన దానాలు పట్టిపట్టి నా శేతులల్ల గూడ మొలువవే! అంతా మీ దయ హుజూర్!" అంట అన్నడు. మస్తు మెచ్చిన అకుబరు బల్లె ఇనామిచ్చిండు బీరుబలుకు.

## ఎక్స్‌కర్షన్ వెళ్తానంటే.. నాన్న ఎప్పట్లాగే

# 'ల'కు ఏత్వం, 'ద'కు కొమ్మూ ఇచ్చాడు..

నేనెప్పుడూ మా డిప్యూటీ హెడ్‌మాస్టర్ వరదారెడ్డి సార్‌ను.. "ఎందుకు సార్ మన బళ్లె మమ్ములను ఎక్స్‌కర్షన్‌కు అసల్కే పంపరు?" అని అడిగేదాన్ని. దానికాయన నవ్వి.. "తరువాత చెప్త!" అంటూ చాలా కూల్‌గా దాటవేసేవారు. ఓసారి గట్టిగానే అడిగాను. "అన్ని స్కూళ్లలో పిల్లలనుఎక్కడికన్న ఎక్స్‌కర్షన్ పంపుతరట గద సార్! మీరు ఎందుకు పంపరు?" అని.

ఈసారి ఆయన దాటవేయలేదు. "మన బళ్లె మొగపిల్లలు, ఆడపిల్లలు కల్సి చదువుకుంటరు. మొగపిల్లలను పంపి.. ఆడపిల్లలను పంపకుంటె అదొక లొల్లి. పంపిస్తే వయసుల ఉన్న పోరలు ఆడపిల్లల ఎంబడి వడుదు, లవ్‌లెటర్లు.. ఇంకో లొల్లి! అది గాకుండ మనోళ్లు నీళ్లను జూస్తె ఆగరు. అండ్ల మునిగి సస్తే ఎవలు జిమ్మెదారీ?! చెట్లెక్కుతరు, గుట్టలెక్కుతరు.. మోరుదోపు ఏషాలేసి కాలో చెయ్యో ఇరగ్గొట్టుకుంటరు. ఊరు గాని ఊళ్లె ఎవలు సావాలె? నువ్వు చిన్నపిల్లవు, నీకు తెల్వదు. మీ నాన పెద్ద దొరేనాయె.. మీరు మీరు పోరాదుండి!".. అంటూ కడుపు నిండాక, పెరుగన్నం కలిపి నోట్లో పెట్టినంత వివరంగా చెప్పాడు. నాకు సగం అర్థం అయి సగం కాకపోయినా.. 'అయ్యో! సారుకు ఎంత కష్టం! ఎన్ని ఆలోచించాలె మా కోసం!' అనుకుని ఊరుకున్నాను. ఆ తరువాత నేను తొమ్మిదో తరగతిలో ఉన్నప్పుడు మాకు తెలుగు చెప్పే సదాశివరావు సార్, ఇంకా కొందరు విశ్వ హిందూ పరిషత్‌వాళ్లు కలిసి శ్రీశైలం, నాగార్జునసాగర్ ట్రిప్ ఏర్పాటు చేశారు. కొందరు టీచర్లు కుటుంబాలను కూడా తీసుకు వచ్చారు. అది స్కూల్ తరఫున ఏర్పాటుచేసిన ఎక్స్‌కర్షన్ కాదుగానీ, బస్సు నిండటం కోసం కొందరు విద్యార్థులను కూడా తీసుకెళ్లాలని నిర్ణయించి, గొప్ప డిస్కౌంట్ ఆఫర్ ఇచ్చారు. పెద్దవాళ్లకు ఎంత తీసుకున్నారో చెప్పలేదు. విద్యార్థుల్లో ఎవరైనా వస్తే మాత్రం.. డబ్బు అయిదు రూపాయలు కడితే చాలు! తిండికీ, ఏవైనా కొనుక్కోవడానికీ ఎక్స్‌ట్రా ఎవరి డబ్బులు వాళ్లే పెట్టుకోవాలి. అయితే అప్పట్లో ఆ డబ్బు కట్టే స్తోమత కూడా చాలామందికి లేదు. మేమేమీ మినహాయింపు కాదు. ఆ ట్రిప్‌కు వెళ్లాలని నాకు ఎందుకో బాగా అనిపించింది. నాగార్జునసాగర్ గురించి సాంఘిక శాస్త్రంలో 'బహుళార్థ సాధక ప్రాజెక్టులు' అనే పాఠంలో చదువుకున్నాను గనుక తప్పకుండా చూడాలని కోరిక. అసలు అదనే కాదు.. ఎటైనా కొత్త ప్రదేశం వెళ్లాలని. ఏ ఊరైనా పర్వాలేదు.. ఓ కొత్త ప్లేస్ చూడాలి. అంతే! ఇంట్లో అడిగితే.. నాన్న ఎప్పట్లాగే 'ల'కు ఏత్వం, 'ద'కు కొమ్ము ఇచ్చాడు. అదీ.. చాలా సున్నితంగా!

"ఇప్పుడు వరి కోతలయితున్నయ్! అయినాక జీతగాళ్లకు జీతాలిచ్చి, కొన్ని ఒడ్లు బియ్యం పట్టిచ్చి, కడుమవి అమ్మినాక పైసలొస్తె అట్లనే పోదువు తియ్యి!"



అన్నడు. మధ్యలో పీల్వయ్ సేటు (పంటకు ముందే అప్పిచ్చి.. పంట వచ్చాక ఎక్కువ వడ్లు వసూలుచేసే వ్యాపారి)కే ఎక్కువ డబ్బులు పోయే స్టెప్ నాన్న నాకు చెప్పలేదు. 'రాముడు మంచి బాలిక' (నా పేరు రాముడు కూడా) గనుక కన్విన్స్ అయి ఊరుకున్నాను.

ఈలోగా టీచర్ల పిల్లల్లో మా దోస్తులు కొందరు.. "ఏయ్ రమా! మేం ఎక్స్‌కర్షన్ పోతున్నం. నువ్ ఒస్తలేవా నోయ్?! అరె.. మంచిగుంటదట పోదాం రారాదబ్బా! నువ్ చూసినవన్ని రాస్తవ్ గద. కిటికీ పక్కన సీట్ తీసుకో కావాల్నంటె! మంచి డ్రెస్సులు తెచ్చుకో! తినేటందుకు అప్పాలు గిట్ల మేం తెస్తం తియ్యి!".. అంటూ నా కలలు కూడా వాళ్లే ఈస్ట్‌మన్ కలర్‌లో కనడం మొదలుపెట్టారు. నాకు ఇజ్జత్‌కే సవాల్ అయింది. అమ్మను ఆశ్రయించాను. ఎప్పుడూ అత్యవసర నిధి నుంచి గ్రాంట్ మంజూరు చేసే అమ్మ కూడా.. "ఏదో బట్టలు సదిరి పెడ్త. అప్పాలు చేసిస్త గనీ.. గన్ని పైసలు నా దగ్గర లెవ్వు బిడ్డా!" అని చేతులెత్తేసింది. వెంటనే నేనొక కార్యాచరణకు సిద్ధపడ్డాను. అలకలూ, అన్నం తినకుండా పడుకోవడాలూ మనకు జాన్తా నై! ఏదిచేసినా తిండి రొటీన్ దెబ్బతినకూడదు. ఆ ముందు నెలలోనే 'మల్లమ్మ కథ' అనే పాత సినిమా మా జయలక్ష్మి టాకీసులో చూసిన అనుభవంతో.. ఇక 'జై శారదా!' అనుకుని.. లేచాక పళ్లు తోముకునే దగ్గరినుంచీ స్కూల్‌కు తయారవుతూ అమ్మతో జడలు వేయించుకున్నా, స్కూల్ నుంచి ఇంటికి వచ్చాకా, రాత్రి భోజనానికి పిలిచినా, పడుకునే ముందు కూడా.. ఓ మూడ్రోజులు "శ్రీశైలా మల్లయ్యా! దైవమే నీవయ్యా! శ్రీభ్రమరాంబతో వెలసిన జంగమయ్యా!" అంటూ ఆ సిన్మాలోని పాటను తారస్థాయిలో పాడటం మొదలుపెట్టాను.

ఈ రకమైన హింస వాళ్లు ఊహించలేదు. అయినా వాళ్లేమీ చేయలేకపోయారు. చివరికి ఆ గోల పడలేక మా నానమ్మ.. "చిన్నపిల్లను ఎంతకని సతాయిస్తరు?! పాపం ఊరికె మిడుకుతున్నది! బస్సుకు కట్టే పైసలు నేనిస్త తియ్యి! పై ఖర్చులు మీ నాన్ననో, అమ్మనో అడుక్కో!" అని దీక్షను విరమింపజేసింది. అలా.. మొత్తానికి నా ఎక్స్‌కర్షన్ ప్రయాణం ఖాయం అయింది.

సత్యమేవ జయతే



ఎడిటోరియల్

# అత్యాచారాలకు అంతు లేదా?



పుణెలో అత్యంత రద్దీగా ఉండే బస్‌స్టేషన్‌లోనే ఒక బస్సులో 26 ఏళ్ల యువతిపై నేరచరితుడైన ఓ వ్యక్తి అత్యాచారానికి పాల్పడటం ప్రజల్లో తీవ్ర ఆగ్రహ జ్వాలలను రగిలించింది. అత్యాచారం జరిగిన ప్రాంతానికి 100 మీటర్ల దూరంలోనే పోలీస్‌స్టేషన్ ఉండటం గమనార్హం. ఈ సంఘటన జరిగిన 75 గంటల్లో పోలీసులు నిందితుడిని పట్టుకోగలిగారు. జాతీయ మహిళా కమిషన్ కూడా ఈ సంఘటనపై తీవ్రంగా స్పందించింది. దేశంలో మహిళలపై జరిగే నేరాల్లో అత్యాచారం నాల్గవ స్థానంలో ఉంది. కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం సంఘటన దేశం మొత్తమ్మీద ఎంత సంచలనం కలిగించిందో తెలిసిందే.ఎన్‌సిఆర్‌బి నివేదిక ప్రకారం లక్ష జనాభాలో మహిళలపై నేరాల రేటు 66.4 శాతంగా ఉంది. నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో 2021 వార్షిక నివేదిక ప్రకారం దేశవ్యాప్తంగా 31,677 అత్యాచార కేసులు నమోదయ్యాయి. లేదా రోజుకు సగటున 86 కేసులు నమోదయ్యాయి. రాష్ట్రాల వారీగా చూస్తే రాజస్థాన్‌లో అత్యధికంగా అత్యాచార కేసులు నమోదయ్యాయి. తరువాత స్థానాల్లో మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ ఉన్నాయి. మెట్రో పాలిటన్ నగరాల్లో దేశరాజధాని ఢిల్లీలో 2021లో 1226 కేసులు నమోదయ్యాయి. జైపూర్‌లో అత్యధిక అత్యాచార రేటు (1,00,000 జనాభాకు 34) ఉంది. మెట్రో పాలిటన్ నగరాల్లో కోల్‌కతాలో అతి తక్కువ అత్యాచార కేసులు నమోదయ్యాయి. అతి తక్కువ అత్యాచార రేటు ఉంది. దేశంలో అత్యధిక లైంగిక హింస కేసులు ఢిల్లీలోనే జరిగాయని రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఒకరు పేర్కొనడం గమనార్హం. 2022 లో ఢిల్లీలో మహిళలపై 14,247 కేసులు నమోదయ్యాయి.గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు, లైంగిక వేధింపులు లేదా గృహ హింసకు సంబంధించి కేసు నమోదు చేయించడానికి మహిళలు మగ బంధువు తోడు లేకుండా పోలీస్‌స్టేషన్‌కు కూడా రావడంలేదు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో మహిళలపై అత్యాచారాలు సాగుతున్నా కేసులు సరిగ్గా నమోదు కావడం లేదని పోలీస్ అధికారి ఒకరు అభిప్రాయపడ్డారు. దేశంలో మహిళల నేరాల సంఖ్య కొవిడ్ కాలం 2020లో తక్కువగా నమోదయ్యాయి. 2019లో 4.05 లక్షల కేసులు నమోదు కాగా, వాటి సంఖ్య 2020లో 3.05 లక్షలు మాత్రమే నమోదు కావడం గమనార్హం. దేశంలోని రాష్ట్రాల్లో అసోంలో ఏడాది క్రితం పరిశీలిస్తే అక్కడ బిజెపి అధికారంలోకి వచ్చిన మొదట్లో ఏడాదికి 3 వేల చొప్పున అత్యాచార కేసులు నమోదయ్యాయి. ఆ రాష్ట్రంలో 201621 మధ్య కాలంలో ఏటా సుమారు 3 వేల అత్యాచార కేసులు నమోదయ్యాయి. 2017 లో 3544 కేసులు, 2018లో 9296, 2019లో అత్యధికంగా 3946 కేసులు నమోదయ్యాయి. 200124 మధ్యకాలంలో మొత్తం 40 వేల రేప్ కేసులు నమోదయ్యాయి.కొవిడ్ మహమ్మారి ప్రాణభయంతో పెరిగిన భౌతిక దూరం మహిళలను కొంతవరకు రక్షించిందని అనుకోవాలి. కొవిడ్ బాగా తగ్గుముఖం పట్టిన తరువాత 2021లో మళ్లీ మహిళలపై నేరాలు పెరిగాయి. 2020 లో ఇవి 8.3% వరకు తగ్గగా, 2021లో 15.3 శాతానికి పెరిగాయి. మహిళలపై నేరాల పెరుగుదలలో ఎక్కువగా గృహహింస కేసులే అత్యధికంగా కనిపిస్తున్నాయి. పురుషాధిక్యత బుసకొట్టడం వల్లనే ఇలా జరుగుతోంది. మహిళల్లో ఇప్పటికీ సరిగ్గా చదువుకోని వారు ఉన్నారు. అలాగే సంప్రదాయ చెరలో బందీలవుతున్నవారు ఉన్నారు. దీనికితోడు ఆర్థికంగా స్వతంత్రత లేనివారు ఎక్కువే. సంప్రదాయాల పేరిట, ఆచారాల పేరిట, తమపై సాగుతున్న అణచివేతను ఎదిరించాలనే సాహసం కూడా మహిళలకు శాపంగా మారుతోంది. ఆధునిక భారత రాజ్యాంగం ఆమెకు ప్రసాదించిన స్వేచ్ఛ, సమానత్వాలు అక్కరకు రాకుండాపోతున్నాయి. ఈమేరకు రూపొందించిన చట్టాలు, మహిళా పోలీస్ స్టేషన్లు, హెల్ప్‌లైన్లు పేరుకే ఉంటున్నాయి తప్ప మహిళలకు తగినంతగా రక్షణ కల్పించలేకుంటున్నాయి.భర్తలు, అత్తమామ లు, బంధువులు, ఎంత రాసిరంపానపెడుతున్నా సహనశీలి మహిళ భరిస్తోందే తప్ప ఎదిరించడానికి ముందుకు రావడం లేదు. ఈ విధమైన గృహ హింస కేసులు వెలుగులోకి అంతగా రావడం లేదు. ఈ కేసులు 2019లో 30.9 శాతంగా ఉండగా, 2020లో 30% వరకే నమోదయ్యాయి. 2021లో 31.8% నమోదయ్యాయి. మహిళ తన సమభాగస్వామిగా పరిగణించే సంస్కారం పురుషుల్లో ఇంకా అలవడడం లేదు. మహిళలపై గృహహింస తరువాత స్థానాన్ని అత్యాచార యత్నంలో దాడులకు దిగడం, అత్యాచారాలు, కిడ్నాప్‌లు ఆక్రమించుకుంటున్నాయి. ఆరేళ్లలోపు బాలికలపై అత్యాచార సంఘటనలు ఎక్కువగా నమోదవుతున్నాయి.పిల్లలపై నేరాలు 2021లో 16% పెరిగాయి. మరోవైపు కిడ్నాప్, అపహరణ కేసుల్లో 18 సంవత్సరాలు నిండిన వారు ఎక్కువగా ఉన్నట్టు రికార్డులు చెబుతున్నాయి. ఇప్పటివరకు 1525 కేసులు నమోదు కాగా, 1251 మంది 18 ఏళ్లలోపు వయసు ఉన్నవారే కిడ్నాప్‌కు గురవుతున్నారు. ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసుల్లో 82% మైనర్లు బాధితులుగా ఉంటున్నారు. 2023లో 1877 కేసులు నమోదు కాగా, 2024లో 2257 కేసులు నమోదయ్యాయి. హ్యూమన్ రైట్స్ వాచ్ అధ్యయనం ప్రకారం దేశంలో ప్రతి సంవత్సరం 7200 మంది మైనర్లు 1,00,000 మంది మైనర్లలో 1.6 మంది అత్యాచారానికి గురవుతున్నారని అంచనాగా తేలింది.వీరిలో దాడులను నివేదించే బాధితులు పోలీసుల నుంచి దుర్వినియోగం, అవమానాలకు గురవుతున్నామని ఆరోపించారు. దేశంలో మైనర్ బాలికలను వ్యభిచారంలోకి దించే సంఘటనలు కూడా చాటుమాటుగా సాగుతున్నాయి. ఈ కారణంగా బాధితులైన వారు జీవితాంతం అత్యాచార బాధలను అనుభవిస్తున్నారు. ఎన్ని చట్టాలున్నా మితిమీరిపోతున్న అత్యాచారాలకు అడ్డుకట్ట

# పౌరసత్వం అంగట్లో సరుకా!




నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అమెరికా ప్రజలను, ప్రపంచాన్ని ఆశ్చర్యంలో ముంచెత్తే ఒక వ్యాపార ప్రకటన విడుదల చేశారు. ధనవంతులైన విదేశీయులకు 5 మిలియన్ డాలర్లకు 'అమెరికన్ పౌరసత్వం' అమ్మేందుకు ఒక కొత్త పథకాన్ని ప్రకటించారు. ఈ 'గోల్డ్ కార్డ్ ఆఫర్' అనే పథకం, గ్రీన్ కార్డ్ నివాస స్థితి, అమెరికన్ పౌరసత్వానికి ఏకంగా కొనుగోలు చేసే మార్గాన్ని అందిస్తుందని అందులో ప్రకటించారు. ట్రంప్ ఈ ప్రణాళిక ద్వారా 'జాతీయ రుణాన్ని' త్వరగా తీర్చడంలో సహాయపడుతుందని వాదిస్తున్నప్పటికీ విమర్శకులు దీనిని అమెరికన్ పౌరసత్వాన్ని 'వాణిజ్య సరుకు' గా మార్చటాన్ని, అమెరికా దేశం పరువును, విలువలను అంతర్జాతీయ అంగట్లో దెబ్బతీసే ప్రమాదకరమైన నిర్ణయంగా విమర్శలు చేస్తున్నారు. అమెరికన్ మీడియా ఈ ప్రకటనపై తీవ్ర విమర్శలకు దిగింది. అమెరికెన్ ప్రజలు, మేధావులు ట్రంప్ చర్యలను ఆక్షేపిస్తున్నారు. ట్రంప్ మనస్తత్వం, ప్రవర్తనను గురించిన సందేహాలు, ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ఈ 'కొత్త అవమానం' పౌరసత్వాన్ని అమ్మడం అనే ఆలోచన పూర్తిగా కొత్తది కాదని ట్రంప్ సమర్థకులు వాదన. ఎందుకంటే మాల్టా, సెయింట్ కిట్స్, నెవిస్ వంటి దేశాలు ఇటువంటి పథకాలను ఇప్పటికే కలిగి ఉన్నాయి. అయితే, అమెరికా ఎల్లప్పుడూ కష్టపడి పనిచేసే వలసదారుల దేశంగా తనకు తాను గర్వపడుతుంది. ఇక్కడ పౌరసత్వం చట్టబద్ధమైన ప్రక్రియల ద్వారా సాధించబడుతుంది. అంతే కానీ అమ్ముడుపోయే లగ్జరీ వస్తువులా కొనుగోలు చేయబడదు. ట్రంప్ 'గోల్డ్ కార్డ్' పథకం ఇప్పటికే ఉన్న ఇబి -5 ఇమ్మిగ్రెంట్ ఇన్వెస్టర్ ప్రోగ్రామ్‌ను భర్తీ చేయడానికి ప్రతిపాదించబడింది. దీనిని విమర్శకులు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఈ పథకం అమెరికన్ పౌరసత్వాన్ని ఒక వాణిజ్య వస్తువుగా తగ్గించిందని, సమాజానికి ఆర్థికంగా కాకుండా ఇతర మార్గాల్లో కృషి చేసే వలసదారులను బహిష్కరిస్తుందని వారు అభిప్రాయపడుతున్నారు. ఇబి 5 ప్రోగ్రామ్, దాని స్వంత వివాదాలతో సహా కనీసం ఉద్యోగాలు సృష్టించడం, అమెరికా ఆర్థిక వ్యవస్థకు దోహదం చేయడం అనే షరతును కలిగి ఉంది. కానీ ట్రంప్ గోల్డ్ కార్డ్ పథకం డబ్బుకు మాత్రమే ప్రాధాన్యతనిస్తుంది. దేశానికి ఏదైనా వాస్తవిక దోహదం చేయడం కంటే ధనవంతుల ప్రయోజనాల ముందు దాసోహం కావటం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ట్రంప్ సామాజిక, న్యాయ సూత్రాల కంటే మానవ సమానత్వ విలువల కంటే డబ్బున్న వాళ్ళకే ప్రాధాన్యతనిస్తున్నాడనే ఆరోపణలకు దారితీసింది.

ట్రంప్ ప్రకటన అమెరికన్ విలువలకు ద్రోహం అంది. ఈ ప్రకటనను అమెరికన్ మీడియా తీవ్రంగా ఖండించింది. ది న్యూయార్క్ టైమ్స్, ది వాషింగ్టన్ పోస్ట్, అలాగే సిఎన్‌ఎన్ వంటి ప్రముఖ మీడియా సంస్థలు ఈ పథకాన్ని 'అమెరికన్ విలువలకు విరుద్ధం', 'దేశం స్థాపన సూత్రాలకు ద్రోహం' అని పేర్కొన్నాయి. పౌరసత్వం అనేది అమ్మడానికి ఉన్న ఉత్పత్తి సరుకు కాదు. అమెరికా చట్టాన్ని పాటించడం, అమెరికన్ సమాజంలో కలిసిపోవడం ద్వారా సాధించే ఒక ప్రత్యేక 'హక్కు', ఒక 'విలువ' అని తమ ఎడిటోరియల్ బోర్డులు స్పష్టం చేశాయి. లాస్ ఏంజెల్స్ టైమ్స్ ఈ ప్రణాళికను 'అమెరికన్ అనే పదం అర్థాన్ని డబ్బుకు అమ్మేందుకు ఒక నిరాశ, దురాశతో కూడిన ప్రయత్నం' అని వర్ణించింది. సోషల్ మీడియాలో కూడా ఈ ప్రకటనపై తీవ్ర విమర్శలు చెలరేగుతున్నాయి. హ్యాష్ ట్యాగ్‌లు చసిటిజన్ షిప్ ఫర్ సేల్‌చ, చ సిటిజన్ షిప్ నాట్ నాట్ ఫర్ సేల్‌చ అంటూ ట్విట్టర్‌లో ట్రెండ్ అయ్యాయి. అనేక మంది వినియోగదారులు, ధనవంతులు దేశంలోకి ప్రవేశించడానికి డబ్బు చెల్లించగలరనే ఆలోచనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే శరణార్థులు, ఆశ్రయ అభ్యర్థులు, తక్కువ ఆదాయం ఉన్న వలసదారులు సంక్లిష్టమైన, కఠినమైన ఇమిగ్రేషన్ వ్యవస్థను ఎదుర్కోవలసి ఉంటుంది.

ఈ ప్రకటన ట్రంప్ మానసిక స్థితిపై, నిర్ణయం తీసుకునే సామర్థ్యంపై చర్చలను మళ్లీ ప్రారంభించింది. ట్రంప్ దేశం మంచి కంటే వ్యక్తిగత స్వార్థం, ఆర్థిక లాభాలకు ప్రాధాన్యతనిస్తున్నాడని విమర్శకులు దీర్ఘకాలంగా ఆరోపిస్తున్నారు. ఈ గోల్డ్ కార్డ్ పథకం ఆరోపణలకు మరింత ఇంధనాన్ని అందించింది. మానసిక వైద్యులు, రాజకీయ విశ్లేషకులు ట్రంప్ డబ్బు, అధికార వ్యామోహం పట్ల ఉన్న ఆసక్తి అతని నిర్ణయాలను మబ్బుతో కప్పివేసిందేమో అని అభిప్రాయపడ్డారు. డాక్టర్ బ్యాండీ లీ, 'ది డేంజరస్ కేస్ ఆఫ్ డొనాల్డ్ ట్రంప్' పుస్తక రచయిత, ట్రంప్ మానసిక స్థితి గురించి ముందే ఆందోళనలు వ్యక్తం చేశారు. గోల్డ్ కార్డ్ పథకం సందర్భంగా ఇది స్థిరమైన నాయకుడి ప్రవర్తన కాదు. ఇది లోతైన దురాశ- వ్యక్తిగత లేదా రాజకీయ లాభాల కోసం దేశం మూలాధారాలను దోచుకునే సిద్ధాంతాన్ని ప్రతిబింబిస్తుంది అని ఆమె వ్యాఖ్యానించారు. ఇతరులు ట్రంప్ వివాదాస్పద వ్యాపార వ్యవహారాల చరిత్ర 'లాభం %-% నష్టం' దృష్టికోణం నుండి పాలనను చూసే అతని ధోరణిని పబ్లిక్ ఆఫీస్ కోసం తగినది కాదని విమర్శించారు. ట్రంప్ ప్రతిపాదన అమెరికా ఇమిగ్రేషన్ విధానం భవిష్యత్తు గురించి తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తింది. పౌరసత్వాన్ని కొనుగోలు చేయగలిగితే కష్టపడి పనిచేసి మెరుగైన జీవితం కోసం అమెరికాకు వచ్చే మిలియన్ల మంది వలసదారులకు అర్థం ఏమిటి? ఈ పథకం ఇమిగ్రేషన్ వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తుందని, ఇప్పటికే విభజించబడిన దేశాన్ని మరింత విభజిస్తుందని విమర్శకులు హెచ్చరిస్తున్నారు.

ఇంకా, ఈ పథకంలో రష్యన్ పెట్టుబడిదారులను చేర్చడం ఆశ్చర్యాన్ని కలిగించింది. ట్రంప్ రష్యాతో అనుకూలమైన వ్యవహారాల చరిత్రను పరిగణనలోకి తీసుకున్నప్పుడు గోల్డ్ కార్డ్ పథకానికి రష్యన్లు అర్హులేనా అని అడిగినప్పుడు, ట్రంప్ 'కొందరు రష్యన్ ధనవంతులు చాలా మంచివారు' అని ప్రతిస్పందించారు. ఈ వ్యాఖ్య ఈ పథకం జాతీయ రుణానికి సంబంధించినది కాకుండా ధనవంతుల మిత్రులకు, వారి ప్రయోజనాలకు అనుకూలంగా ఉందనే అనుమానాలను మరింత పెంచింది.

# వద్దన్నా హిందీని రుద్దితే ఎలా?

వద్దన్నా హిందీని రుద్దితే ఎలా?

%దేశంలో మతం హిందూ, ప్రాంతం హిందూస్థాన్, భాష హిందీ. ఈ విధంగా మరొ కసారి హిందూ హిందీ హిందూస్థాన్‌లను మొదటి వరుసలోకి తీసుకు వచ్చే ప్రమాదం ఎక్కువవుతున్న ది. క్రమంగా ఇది దక్షిణాదిని, ఉత్తరాదిని విభజించి, మరింత అనైక్యతను పెంచే పరిస్థితి కనిపిస్తున్న ది. అందువల్ల కేవలం దక్షిణాది ప్రాంతాల ప్రజలే కాకుండా, ఉత్తర భారతదేశంలో ఇప్పటికే హిందూ మతంతో, హిందీ భాషతో అణచివేతకు, వివక్షలకు గురైన అందరూ ఇటువంటి పెత్తందా రి, నిరంకుశ ధోరణులను ప్రతిఘటించాలి. రాజ్యాంగ నిపు ణులు అందించిన స్ఫూర్తితో ప్రజాస్వామ్య, లౌకిక పునాది కలిగిన రాజ్యాంగాన్ని రక్షించు కోవడమే కాకుండా దాని అమలుకోసం ఒక ప్రజాఉద్యమాన్ని నిర్మించాలి.

హిందీ భాష విషయంలో సాగుతున్న వివాదం ఈనాటిది కాదు. గత ఎన్నో ఏళ్లుగా ఈ చర్చ సాగుతున్నది. ఇండి యాలో ఉన్న భాషల్లో చాలా వైవిధ్యము న్నది. ముఖ్యంగా దక్షిణాది భాషలైన తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ భాషలు ఉత్తరాది భాషలతో ప్రాథమికమై న భేదాలున్నాయి. అందువల్ల దక్షిణాది ప్రాంతాలు హిందీని మనస్ఫూర్తిగా అంగీకరించడం లేదు. ముఖ్యంగా తమిళ, కేరళ ప్రజలు హిందీని ఎంత మాత్రం అంగీకరించే స్థితిలో లేరు. అయితే భారతీయ జనతా పార్టీ నాయ కత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఈ చర్చ మరింత బలాన్ని పుంజుకున్నది. నిజానికి భారతదేశంలోని వివిధ ప్రాంతాల ప్రజలు మాట్లాడే భాషలను చూసిన, రాష్ట్రాలను చూసిన హిందీ ప్రాధాన్యత తక్కువ.

ఇతర రాష్ట్రాలకు చెందిన నా ప్రియమైన, సోదరి, సోదరులారా!.. ఇప్పటి వరకు ఎన్ని ఇతర భాషలను హిందీ మింగేసిందో తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. భోజ్‌పురి, మైథిలి, అవధి, బ్రజ్, బుందేలి, గద్వాలి, కుమౌని, మఘి, మార్వారి, మాల్వి, చత్తేస్‌గఢి, సంతాలి, అంగిక, హెూ, ఖైరా, ఖుర్తా, కుర్మాలి, కురుఖ్, ముండాలిలతో పాటు ఇంకా అనేక స్థానిక భాషలు మాయమైపోయాయి" ఇది తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ హిందీ భాషపైన నిర్మొహమాటమైన విమర్శలు చేశారు. హిందీ భాష విషయంలో సాగుతున్న వివాదం ఈనాటిది కాదు. గత ఎన్నో ఏళ్లుగా ఈ చర్చ సాగుతున్నది. ఇండియాలో ఉన్న భాషల్లో చాలా వైవిధ్యమున్నది. ముఖ్యంగా దక్షిణాది భాషలైన తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ భాషలు ఉత్తరాది భాషలతో ప్రాథమికమైన భేదాలున్నాయి. అందువల్ల దక్షిణాది ప్రాంతాలు హిందీని మనస్ఫూర్తిగా అంగీకరించడం లేదు. ముఖ్యంగా తమిళ, కేరళ ప్రజలు హిందీని ఎంతమాత్రం అంగీకరించే స్థితిలో లేరు.

అయితే భారతీయ జనతా పార్టీ నాయకత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఈ చర్చ మరింత బలాన్ని పుంజుకున్నది. నిజానికి భారతదేశంలోని వివిధ ప్రాంతాల ప్రజలు మాట్లాడే భాషలను చూసిన, రాష్ట్రాలను చూసిన హిందీ ప్రాధాన్యత తక్కువ. మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ మినహా అన్ని రాష్ట్రాలకు తమ ప్రాంతీయ భాషలున్నాయి. అంటే కేవలం మూడు రాష్ట్రాల భాష దేశం మొత్తం మీద రుద్దాలని చూస్తున్నారు. అయితే అదే స్థాయిలో ప్రతిఘటన కూడా సాగుతున్నది.

స్వాతంత్ర్యోద్యమ కాలంలో హిందీ భాష ఒక సాధనంగా వాడారు. ముఖ్యంగా బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో ఇంగ్లీషు వ్యతిరేకత ఒక అంశంగా ఉన్న మాట వాస్తవం. కానీ అనేక మంది స్వాతంత్ర్యోద్యమ నాయకులు బ్రిటన్‌లోనో, అమెరికాలోనో చదువులు సాగించి వచ్చిన వాళ్లే. అందరూ ఇంగ్లీషు భాషను తమ జ్ఞాన సముపార్జనకు సాధనంగా వాడిన వాళ్లే. అయితే భారతదేశంలో భాష వైవిధ్యం చాలా ఎక్కువ. మైలు మైలుకు నీటి రుచి మారిపోయినట్టే, ఈ దేశంలో భాషలు మారిపోతాయని సామెత. అంటే అన్ని భాషలు ఉన్నట్టు లెక్కలు చెబుతున్నాయి. ఇటీవల జరిపిన సర్వేలో 19,500 భాషలు ఉన్నట్టు తేలింది. అదే విధంగా రాజ్యాంగంలో 22 భాషలను జాతీయ భాషలుగా గుర్తించారు. అందులో హిందీ ప్రధానమైన భాషగా పేర్కొన్నారు.




అదే విధంగా ప్రాచీన భాషలుగా అస్సామి, బెంగాలి, కన్నడ, మలయాళం, మరాఠి, ఒడియా, పాళి, ప్రాకృతం, సంస్కృతం, తమిళం, తెలుగును గుర్తించారు. ఇందులో హిందీ లేకపోవడం గమనించాలి. హిందీ సంస్కృతం నుంచి ఆవిర్భవించినప్పటికీ, తదనంతరం పర్షియన్, ఉర్దూ, ఇంగ్లీషు భాషల నుంచి, ఇతర భారతీయ భాషల నుంచి వృద్ధి పొందింది.

1958 నుంచి మాత్రమే హిందీ వ్యాకరణాన్ని స్థిరపరిచినట్టు నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా, ఇటీవల బయటపడిన పురాతత్వ పరిశోధనల్లో తమిళ భాషకు, తమిళ దేశానికి హరప్పా, మొహంజదారో నాగరికతకు సంబంధాలున్నట్టు భావిస్తున్నారు. అందువల్ల కూడా తమ పురాతన భాషను వదులుకొని ఇటీవల వచ్చిన హిందీ భాషను అనుకరించడం సరికాదని తమిళుల అభిప్రాయంగా కనపడుతున్నది. అంతేకాకుండా చట్టబద్ధమైన విషయానికొస్తే భారత రాజ్యాంగ సభ చర్చలు కూడా చాలా ఆసక్తికరంగా ఉన్నాయి. భారత రాజ్యాంగ రూపకల్పన కోసం ఏర్పాటైన రాజ్యాంగ సభలో దాదాపు రెండు రోజుల పాటు విస్తృతమైన చర్చ జరిగంది. ఈ చర్చలో హిందీ, హిందీయేతర సభ్యులుగా, హిందూ ముస్లిం మతానికి చెందిన సభ్యులుగా చీలిపోయారు.

అంతేకాకుండా పంజాబీలు, బెంగాళీలు, మరాఠీలు కూడా హిందీ భాషను వ్యతిరేకించారు. ప్రథమంగా భాష విషయాల మీద ఏర్పాటైన ఉప సంఘం 'హిందూస్థాని' భాషను జాతీయ భాషగా గుర్తించాలని 1947లో నిర్ణయించింది. అయితే భారతదేశం నుంచి పాకిస్థాన్ విడిపోవడం అనివార్యమైపోయిన తర్వాత మళ్లీ చర్చ మొదటికొచ్చింది. ఆ తర్వాత 1949 సెప్టెంబర్ 13న రాజ్యాంగ సభలో భాష విషయం మీద చర్చ ప్రారంభమైంది. యునైటెడ్ ప్రావిన్స్ నుంచి ఎన్నికైన ఆర్.వి. దులేకర్ హిందీని జాతీయ భాషగా గుర్తించాలని చర్చను ప్రారంభించారు. ఆ అభిప్రాయాన్ని వ్యతిరేకిస్తూ చాలా మంది సభ్యులు మాట్లాడారు. దులేకర్ అభిప్రాయాన్ని సమర్థిస్తూ కూడా తమ వాదనలను వినిపించారు. ఆ రోజు కూడా మద్రాసు ప్రెసిడెన్సి ఎన్నికైన సభ్యులు చాలా తీవ్రంగా హిందీని వ్యతిరేకించారు. మద్రాసు ప్రెసిడెన్సి ఎన్నికైన టి.టి. కృష్ణమాచారి "హిందీ భాషను మొత్తం దేశం మీద రుద్దడం భాష సామ్రాజ్యవాదం" గా అభివర్ణించారు. ఇది భవిష్యత్‌లో మరిన్ని వేర్పాటు ఉద్యమాలకు ఊతమివ్వగలదని కూడా హెచ్చరించారు. మునిస్వామి పిళ్లై తదితరులు చాలా తీవ్రంగా హిందీని జాతీయ భాషగా ఉండడానికి వ్యతిరేకించారు.అంతిమంగా దీని మీద రాజ్యాంగ సభలో ఓటింగ్ జరిగింది. హాజరైన సభ్యులలో 7878 ఓట్లతో రాజ్యాంగ సభ రెండుగా చీలింది. అయితే ఓటింగ్‌ను మళ్లీ జరపాలని నిర్ణయించారు. మరుసటి రోజు ఓటింగ్ రోజు హాజరుకాని కవి, రాజ్యాంగ సభ్యుడు గురు ముఖ్‌సింగ్‌ను పిలిపించారు. ఆయన అనుకూలంగా ఓటు వేయడంతో హిందీ ఒక ఓటుతో నెగ్గింది. అయితే ఈ వివాదం అంతటితో సమసిపోలేదు.

మళ్లీ లాల్ బహదూర్ శాస్త్రి ప్రధానిగా ఉన్న సమయంలో హిందీని అన్ని రాష్ట్రాల్లో అధికార భాషగా అమలు చేయాలని ప్రతిపాదన వచ్చింది. దానిని అప్పటి తమిళనాడు ముఖ్యమంత్రి అన్నాదురై తీవ్రంగా ప్రతిఘటించారు. 1965 లో దాదాపు 55 రోజులు హిందీ వ్యతిరేక ఆందోళన కొనసాగింది. ఫిబ్రవరి 10, 1965 న 35 మంది ఆందోళనకారులు పోలీసు కాల్పులలో మరణించారు. 1967 68 కూడా అధికార భాష సవరణ బిల్లుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున తమిళనాడులో ఉద్యమం సాగింది. ఈ నేపథ్యంలోనే 1968లో ప్రపంచ తమిళ సభలు జరిగాయి.

తెలుగు, కన్నడ ప్రాంతాల్లో, మలయాళ రాష్ట్రంలో కూడా హిందీ భాషపట్ల అనుకూలత లేదు. ఇటీవల కర్నాటకలో చాలా చోట్ల కన్నడ భాష ఉద్యమాలు జరిగాయి.

కేరళలో ముఖ్యమంత్రి పినరయి విజయన్ కూడా హిందీ భాషను రుద్దడంపై తీవ్ర అభ్యంతరం తెలిపారు. భారత రాజ్యాంగ రచనా సంఘానికి అధ్యక్షుడుగా ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ హిందీని జాతీయ భాషగా అధికార భాషగా చేయడంలో వ్యతిరేకతను వ్యక్తపరిచారు. అంతేకాకుండా, దక్షిణ, ఉత్తర భారత ప్రాంతాల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని చాలా చక్కగా అభివర్ణించారు. ఆయన ప్రతిసారి దక్షిణ భారత దేశం పట్ల సుహృద్భావంతో ఉన్నారు. ఇటీవల మరొక పెను ప్రమాదం దక్షిణ భారతదేశం ఎదుర్కోబోతున్నది. జనాభా ప్రాతిపదికగా లోక్‌సభ స్థానాలను నూతనంగా డీలిమిటేషన్ చేయబోతున్నారు. దీనితో ఉత్తర భారత దేశంలో సీట్లు గణనీయంగా పెరుగుతాయి. దక్షిణ భారతదేశంలో తగ్గుతాయి. ఇది దక్షిణ భారత దేశ రాజకీయ ప్రాతినిధ్యాన్ని తీవ్రంగా దెబ్బ తీయగలదు. ఇది బిజెపి నాయకత్వంలోని ప్రభుత్వం తనకు అనుకలంగా మార్చుకోబోతున్నది. దీనితో పాటు హిందూ మతాన్ని దాదాపు అధికార మతంగా చూస్తున్నది. రాజ్యాంగంలో లౌకిక తాత్వికత, విధానాలు ఉన్న ఊరికే అవి కాగితాల వరకే పరిమితమైనట్టు కనిపిస్తున్నది.

దేశంలో మతం హిందూ మతం, ప్రాంతం హిందూస్థాన్, భాష హిందీ. ఈ విధంగా మరొకసారి హిందూ హిందీ హిందూస్థాన్‌లను మొదటి వరుసలోకి తీసుకు వచ్చే ప్రమాదం ఎక్కువవుతున్నది. క్రమంగా ఇది దక్షిణాదిని, ఉత్తరాదిని విభజించి, మరింత అనైక్యతను పెంచే పరిస్థితి కనిపిస్తున్నది. అందువల్ల కేవలం దక్షిణాది ప్రాంతాల ప్రజలే కాకుండా, ఉత్తర భారతదేశంలో ఇప్పటికే హిందూ మతంతో, హిందీ భాషతో అణచివేతకు, వివక్షలకు గురైన అందరూ ఇటువంటి పెత్తందారి, నిరంకుశ ధోరణులను ప్రతిఘటించాలి. రాజ్యాంగ నిపుణులు అందించిన స్ఫూర్తితో ప్రజాస్వామ్య, లౌకిక పునాది కలిగిన రాజ్యాంగాన్ని రక్షించుకోవడమే కాకుండా దాని అమలుకోసం ఒక ప్రజాఉద్యమాన్ని నిర్మించాలి.

# ఆరుతడి.. సిరుల దిగుబడి

**జొన్న, మక్కజొన్నకు దక్కుతున్న మద్దతు ధర వరికన్నా ఆరుతడి పంటలే మేలంటున్న రైతులు ఆశాజనకంగా దిగుబడులు పంటల సాగులో ఆదర్శంగా నిలుస్తున్న ధర్పల్లి రైతులు జొన్నకు రూ.5 వేలపైనే మద్దతు ధర**

యాసంగిలో ఆరుతడి పంటలు పండించిన రైతులకు సిరుల వర్షం కురుస్తున్నది. అన్నదాతలు తక్కువ సమయంలోనే ఎక్కువ లాభాలను ఆర్జిస్తున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవడం.. చెరువులు, కుంటలు, కాలువల్లో పుష్కలంగా నీరుండడంతో యాసంగిలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా గత సీజన్ కన్నా 43 వేల ఎకరాల్లో పంటలు అధికంగా సాగయ్యాయి. ఇందులో ఆరుతడి పంటలైన మక్కజొన జొన్న, శనగ పంటల సాగు విస్తీర్ణం గత ఏడాదితో పోలిస్తే భారీగానే పెరిగింది. ప్రభుత్వం రైతులను ప్రతి వానకాలం, యాసంగి సీజన్లలో మొత్తానికి మొత్తం వరి పంటనే వేయకుండా ఇతరత్రా వాణిజ్య, ఆరుతడి పంటలు వేసుకోవాలని వ్యవసాయాధికారుల ద్వారా అవగాహన కల్పిస్తున్నది. అయితే కొంతమంది రైతులు వ్యవసాయాధికారుల సూచనలను పట్టించుకోకపోగా కొందరు రైతులు మాత్రం ఇతర పంటలు వేసి లాభాలను ఆర్జించారు. దీంట్లో భాగంగానే ఈ సంవత్సరం యాసంగి పంటలో జొన్న, మక్కజొన్న వేసిన రైతులు వరి పంటకు మించి లాభాలు రావడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**జొన్నకు రూ.5వేల మద్దతు ధర**

ధర్పల్లి మండలంలోని మైలారం, సల్లగరిగె గ్రామాల్లోని రైతులు సుమారు 200 ఎకరాల మేర జొన్న పంట వేశారు. రైతులు ప్రధానంగా జొన్న విత్తనాలు అందించిన కంపెనీతోనే బైబ్యాక్ ఒప్పందం చేసుకున్నారు. దిగుబడి సైతం ఎకరాకు సుమారు 30 క్వింటాళ్లకు రావడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మద్దతు ధర సైతం క్వింటా లుకు రూ.5వేలకు పైనే మద్దతు ధర చెల్లించి విత్తన కంపెనీలు కొనుగోలు చేస్తున్నాయి. ఈ లెక్కన వరి పంటతో పోలిస్తే ఎంతో మేలని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**మక్కజొన్నకు రూ.2,200 మద్దతు ధర**

ఈ యాసంగి పంటలో వరికి బదులు మక్కజొన్న పంటలు వేసిన రైతులు సైతం అధిక లాభాలను ఆర్జించారు. మండలంలో సుమారు 350 ఎకరాల మేర మక్కజొన్న పంటను వేయగా ప్రభుత్వం ప్రకటించిన రూ.1960ల మద్దతు ధర కన్నా ఎక్కువగానే వెచ్చించి ప్రైవేట్ వ్యాపారులు కొనుగోలు చేశారు. ఎకరానికి 35 నుంచి 40 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది.

మక్కజొన్నకు మొదట రూ.2,100 నుంచి రూ.2,200 వరకు కూడా క్వింటాలుకు మద్దతు ధరను చెల్లించి వ్యాపారులు కొనుగోలు చేశారు. దీంతో వరికి బదులు మక్కజొన్న పంట వేసినందుకు దిగుబడి బాగా వచ్చి మద్దతు ధర సైతం బాగా రావడంతో ఖర్చులు పోను నాలుగు రాళ్లు మిగిలాయని రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

**ఆదర్శంగా నిలుస్తున్న ధర్పల్లి రైతులు**

ప్రభుత్వ సూచనలను పాటిస్తూ ఈ యాసంగిలో ధర్పల్లి మండలంలో 350 ఎకరాల్లో మక్కజొన్న, 200 ఎకరాల్లో జొన్న పంటను రైతులు సాగు చేశారు. అయితే పంట దిగుబడి సైతం బాగా వచ్చి పంటకు ఆశించిన దాని కన్నా ఎక్కువగానే మార్కెట్‌లో మద్దతు ధర లభించడంతో రైతులకు అధిక లాభాలు వచ్చి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మొత్తంగా రైతులు వరి పంటపైనే ఆధారపడకుండా ఆరుతడి, వాణిజ్య పంటలు వేసి అధిక లాభాలు గడించవచ్చని మక్కజొన్న, జొన్న వేసిన రైతులు నిరూపించారు.

**జొన్న పంటతో అధిక లాభాలు**

యాసంగిలో నీటి ఇబ్బందులు ఉండకూడదన్న ఉద్దేశంతో వరికి ప్రత్యామ్నాయంగా జొన్న పంటను వేశాను. ఎకరం 12 గుంటల భూమిలో జిల్లా కేంద్రానికి చెందిన ప్రైవేట్ కంపెనీతో బైబ్యాక్ ఒప్పందం కింద విత్తనాలు కొనుగోలు చేసి పంట వేశాను. మొత్తంగా 38.40 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. క్వింటాలుకు రూ.5 వేల పైచిలుకు చెల్లించి కంపెనీ ప్రతినిధులు పంటను కొనుగోలు చేశారు. దీంతో ఈ సంవత్సరం జొన్న పంటను వేసినందుకు చాలా సంతోషంగా ఉంది. ఇదే విషయాన్ని ఇతర రైతులకు సైతం తెలియజేస్తున్నాను.

**ఈ సారి దిగుబడి బాగానే వచ్చింది**

ఈ యాసంగిలో మక్కజొన్నపంటను వేసినందుకు దిగుబడి బాగానే వచ్చింది. గతంతో పోలిస్తే ఈ సంవత్సరం ఖర్చులు పోను నాలుగు పైసల్ చూడగలుగుతున్నాం. క్వింటాలుకు రూ.2,060 చెల్లించి కొనుగోలు చేశారు. మా కన్నా ముందు ఇతరులకు రూ.2,200/-లకు క్వింటాలుకు చెల్లించారు. అయితే ఈ సంవత్సరం మక్కజొన్న వేసినందుకు చాలా సంతోషంగా ఉంది. దిగుబడులు, లాభాలు బాగానే వచ్చాయి.



# శనగ కోత మరియు నిల్వలో పాటించాల్సిన మెళకువలు..!



యాసంగిలో శనగ, వేరుశనగ మరియు వరిని పండిస్తారు. ఈ పంటల ద్వారా వచ్చిన విత్తనాన్ని వచ్చే యాసంగి వరకు తగు జాగ్రత్తలతో నిల్వ చేసుకోవాలి లేనిఎడల కోత తర్వాత నిల్వ సమయంలో విత్తన నాణ్యత దెబ్బతినే అవకాశం ఉంటుంది. విత్తనం కోసినప్పటి నుండి మరల అది భూమిలో విత్తే సమయం వరకు విత్తన నిల్వ సమయంగానే పరిగణించాలి. రైతులు పంట పక్వ దశను గుర్తించి సకాలంలో పంట కోత కోసి కోత అనంతరం మరియు తదుపరి నిల్వ సమయంలో కొన్ని జాగ్రత్తలు పాటిస్తే అధిక నాణ్యమైన పంట దిగుబడి తద్వారా అధిక నికరాదాయాన్ని పొందవచ్చు.

**పంట కోత సమయం :**

పంటను సరైన సమయంలో కోయడం చాలా ముఖ్యం సాధారణంగా శనగ పంట పూత దశ నుండి 50-55 రోజులలో పరిపక్వతకు చేరుతుంది.

**పంట కోత లక్షణాలు :**

కాయలు ఆకుపచ్చ రంగు నుండి గోధుమ రంగుకు మారినప్పుడు, ఆకులు పసుపు బారి, పూర్తిగా రాలిపోయి మొక్క అంత ఎండినప్పుడు పంట కోతకు చేపట్టవచ్చు ఈ సమయంలో సకాలంలో కోత కోస్తే గింజ అధిక నాణ్యతను కలిగి మార్కెట్లో మంచి ధర పలుకుతుంది. పంటను కూలీలు లేదా కంబైన్డ్ హార్వెస్టర్‌తో కూడా కోయించవచ్చు. తక్కువ సమయంలో ఎక్కువ సామర్థ్యం కొరకు యంత్రాలని వాడాలి. వాడే ముందు యంత్రాలని శుభ్రపరచుకుంటే కల్తీలను నిరోధించవచ్చు. కోత సమయంలో అధిక వర్షపాతం, తేమ ఉన్నట్లయితే కీటకాలు మరియు శిలీంద్రాలు ఆశించే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

**నిల్వలో పాటించాల్సిన జాగ్రత్తలు :**

జన్యురీత్యా అధిక నాణ్యత గల ఆరోగ్యకర విత్తనం ఎక్కువ కాలం పాటు నిల్వ సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది, కానీ విత్తన నిల్వలో తగు జాగ్రత్తలు పాటించకపోవడం వలన ఆ విత్తనం నాణ్యతను కోల్పోయే అవకాశం ఉంటుంది, విత్తన నిల్వను ప్రభావితం చేసే అంశాలలో విత్తన తేమశాతం ముఖ్యమైనది. పంట రకాన్ని బట్టి విత్తనం తేమశాతం మారుతుంది. శనగలను 9% విత్తన తేమ వచ్చే వరకు ఎండలో మంచిగా ఆరబెట్టుకోవాలి. విత్తనాన్ని కోసిన వెంటనే కళ్లెంలో ఎండలో బాగా ఆరబెట్టాలి. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట సమయం వరకు ఆరబెట్టి దగ్గరకు చేర్చి టార్ఫాలిన్ పట్టాలతో కప్పి నిర్దిష్ట తేమశాతం వచ్చేవరకు రోజు కూడా ఇలానే చేయాలి. ఎక్కువ ఎండ సమయంలో ఆరబెట్టడం అంత మంచిది కాదు. నిర్దిష్ట తేమశాతం వరకు విత్తనాన్ని ఆరబెట్టడం వలన నిల్వ సమయంలో చీడపీడల బారిన పడకుండా విత్తన నాణ్యత క్షీణించకుండా ఉండి పంట నిల్వ సమస్యలు కొంత తక్కువగానే ఉంటాయి. విత్తనాన్ని పండిరచే ప్రదేశం యొక్క వాతావరణం కూడా విత్తన నిల్వను ప్రభావితం చేస్తాయి. పంట కోత సమయంలో విత్తన తేమశాతం మరియు విత్తన నిల్వకు ఉండవలసిన నిర్దిష్ట తేమశాతం, విత్తనం నిర్దిష్ట తేమశాతంకు వచ్చిన తర్వాత దాన్ని చెత్త చెదారం లేకుండా ప్రాసెసింగ్ ద్వారా శుద్ధి చేసుకోవాలి.

# మామిడిలో సూక్ష్మపోషకాలు సవరణ



**సూక్ష్మపోషకాలు లోపాలు రావడానికి గల కారణాలు :**

1. సరిగా చివకని సేంద్రియ ఎరువుల వాడకం, తగినంతగా సేంద్రియ ఎరువుల వాడకం
2. మోతాదుకి మించి నత్రజని, భాస్వరం వంటి ఎరువులను విరివిరిగా వాడడం వలన
3. బహుళ పోషక ఎరువులు (కాంప్లెక్సు) ఎరువులు అధికంగా వాడటం వలన
4. సున్నపు క్షారగుణం అధికంగా గల నేలలు
5. ఎక్కువ కాలం నీరు నిల్వ ఉండడం.

తెలంగాణలో మామిడి ఉత్పత్తి 10.23 లక్షల మెట్రిక్ టన్నులు. మామిడి ఉష్ణమండల పంట, సరాసరి 24-30సెల్సియస్ ఉష్ణోగ్రత మిక్కిలి అనుకూలము.

ఫలరాజు అయిన మామిడి సాగుకు మన రాష్ట్రంలోని వాతావరణము చాలా అనుకూలంగా ఉండి మంచి నాణ్యమైన దిగుబడిని ఇస్తుంది.

మన రాష్ట్రములో పండిరచే మామిడి పండ్లు మన దేశములోనే కాక ఇతర దేశాల వారు కూడా దిగుమతి చేసుకొని ఇష్టంగా తింటున్నారు.

1. జింక్
2. బోరాన్
3. ఇనుముధాతు
4. కాల్షియం

సువాసన వెదజల్లే మల్లెల సాగుకు వేళాయె.!

**1. జింక్**

**లక్షణాలు :**

. జింకు లోపం సాధారణంగా చౌడు నేలల్లో ఎక్కువగా కనిపిస్తుంది.

. జింకు లోపమున్న నేలల్లో మొక్కల పెరుగుదల క్షీణించి, పాలిపోయి చనిపోతాయి.

. పెరుగుదల దశలలో జింకు లోపమున్న ఆకులు చిన్నవిగా మారి, సన్నబడి, పైకి లేదా క్రిందికి ముడుచుకొని పోతాయి.

. జింక్ లోపమున్న మొక్కలలో కణుపుల మధ్యదూరం తగ్గిపోయి, ఆకులు గులాబి రేకుల వలె గుబురుగా తయారవుతాయి.

. మొక్కల పెరుగుదల క్షీణించి, కాయల పెరుగుదల, నాణ్యత మరియు దిగుబడి తగ్గిపోతుంది.

**నివారణ :**

కాయలు కోసిన వెంటనే జూన్-జూల్కై మాసాల్లో 15 రోజుల వ్యవధిలో 2 సార్లు లీటరు నీటికి 5 గ్రా. జింక్ సల్ఫేట్‌తో పాటు 10 గ్రా. యూరియాను మరియు 0.1 మి.లీ. స్టికర్/వెట్టర్ (ఇన్‌డోట్రాన్ లేదా (ట్కెటాన్) కలిపి పిచికారి చేయడం వలన జింకు లోపాన్ని నివారించవచ్చు.

గొర్రెల ఆంత్రాక్స్ లేదా దొమ్మ వ్యాధి లక్షణాలు మరియు వ్యాప్తి గురించి తెలుసుకుందామా.!

**2. బోరాన్ :**

**లక్షణాలు :**

. చెట్ల ఆకులు కురచబడి, ఆకు కొనలు నొక్కుకుపోయినట్లుయి పెళుసుగా తయారవుతాయి.

. కాయ దశలో కాయలు పగుళ్లు చూపడం సర్వసాధారణంగా కనబడే లక్షణం

**నివారణ :**

. బోరాన్ లోప నివారణకు ప్రతి మొక్కకు 100 గ్రా. బోరాక్స్ భూమిలో వేయాలి లేదా 0.1- 0.2% బోరాక్స్ లేదా బోరికామ్లం కొత్త చిగురు వచ్చినపుడు 1 లేదా 2 సార్లు పిచికారి చేయాలి.

**3. ఇనుముధాతు లోపం :**

**లక్షణాలు :**

. చెట్ల ఆకులు పచ్చదనం కోల్పోయి తెల్లగా పాలిపోతాయి.

. ఆకుల సైజు తగ్గిపోయి, తీవ్రమైన లోపం ఉన్న ఎడల మొక్కల ఆకులు పై నుండి క్రిందికి ఎండిపోతాయి.

. ఇనుముధాతు లోపం సాధారణంగా సున్నపురాయి నేలలో కనబడుతుంది.

**నివారణ :**

. 2.5 గ్రా. అన్నబేధి - 1 గ్రా. నిమ్మ ఉప్పు లేదా ఒక బద్ద నిమ్మకాయ రసం లీటరు నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేయాలి.

# రక్తం పీల్చేసే.. తలసేమియా!

రక్తం.. శరీరాన్ని నడిపిస్తుంది. రక్త ప్రసరణ నిరంతర ప్రక్రియ. శరీరం చేసే పని.. ఖర్చయిన రక్తాన్ని బట్టి కొత్త రక్తం ఉత్పత్తి అవుతుంది. కానీ.. కొందరు చిన్నపిల్లల్లో రక్తం నీళ్లు తాగినట్లే ఖర్చవుతుంది. ఉత్పత్తి కూడా మందగిస్తుంది. మరి బతికేది ఎట్లా? శరీరం పనిచేసేది ఎట్లా? నిరంతరాయంగా రక్తం ఎక్కించడం ఒక్కటే మార్గం. మే 8న అంతర్జాతీయ తలసేమియా దినోత్సవం సందర్భంగా దీని గురించి తెలుసుకుందాం!అవయవాలన్నీ సక్రమంగా పని చేయాలంటే రక్తం అవసరం. మానవ జీవక్రియలన్నీ రక్త ప్రసరణ ఆధారంగానే జరుగుతాయి. ఎర్ర రక్తకణాలైనా.. తెల్ల రక్తకణాలైనా సమాన స్థాయి లో ఉంటేనే ఆరోగ్యంగా ఉంటా రు. అయితే కొందరి శరీరంలో ఎర్ర కణాలు తగ్గుతాయి. అవసరమైనంత రక్తం ఉత్పత్తి కాదు. ఇదే తలసేమియా.

**ఏంటీ తలసేమియా?**

ఎముక మూలుగలో హిమోగ్లోబిన్ ఉండే ఎర్రరక్తకణాల ఉత్పత్తి నిలిచిపోవడాన్ని తలసేమియా వ్యాధి అంటారు. మేనరికపు వివాహాలు చేసుకున్న తల్లిదండ్రుల వల్ల జన్యుపరంగా ఇది సంక్రమిస్తుంది. సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ లెక్కల ప్రకారం ప్రపంచంలో 4.5% మంది చిన్నారులు ఈ వ్యాధితో బాధపడుతున్నారు. 25% మంది పుట్టుకతోనే ఈ వ్యాధిగ్రస్తులయ్యే ప్రమాదం ఉంది. మిగతా 25% మంది సంపూర్ణ ఆరోగ్యవంతులు కావచ్చు. మరో 50% కేవలం వాహకులుగా మిగిలిపోవచ్చు. వీరికి పెద్దగా సమస్యలు ఉండవు. కానీ మరో వాహకుడి ద్వారా కలిగిన సంతానానికి మాత్రం తలసేమియా వస్తుంది.

**ఎన్ని రకాలు? తలసేమియా రెండు రకాలు.**

**1.ఆల్ఫా తలసేమియా ఇది రెండు రకాలు.**

హిమోగ్లోబిన్ హెచ్: ఎముకల సంబంధిత సమస్యలు వస్తాయి. నుదురు, దవడల వద్ద ఎముకలు పరిమాణానికి మించి పెద్దగా ఉంటాయి. బుగ్గలు పెరుగుతుంటాయి. కామెర్లు సోకి, చర్మం పసుపురంగులోకి మారిపోతుంది. కళ్లల్లోని నల్ల గుడ్డు పెద్దగా కనిపిస్తుంది. హైడ్రాప్స్ ఫెటలిస్: ఇది సోకిన శిశువులు జన్మించిన కొద్దిరోజులకే మరణిస్తారు. కొంతమంది గర్భంలోనే చనిపోతుంటారు. 2.బీటా తలసేమియా: ఇది మేజర్ తలసేమియా, ఇంటర్మీడియా తలసేమియా అని రెండు రకాలు. పిల్లలకు రెండేళ్ల వయస్సు రావడానికి ముందే మేజర్ తలసేమియా లక్షణాలు బయటపడతాయి. ఈ వ్యాధివల్ల బీటా గ్లోబిన్ జన్యువులు ప్రభావితమవుతాయి. పిల్లల ప్రాణానికి ప్రమాదం కలిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఇది సోకినవారికి తరచుగా రక్తాన్ని ఎక్కిస్తుండాలి. ఇంటర్మీడియా తలసేమియా తీవ్రత బీటా కంటే తక్కువగా ఉంటుంది.

**లక్షణాలు**

-తలసేమియా వ్యాధి సోకిన పిల్లల్లో లక్షణాలు ముందుగా బయటపడవు. కాస్త ఆలస్యంగా బయటపడుతాయి.

-ఈ వ్యాధి చిన్నారులలో మూడు నెలల వయస్సు నుంచి 18 నెలల వయస్సు మధ్య బయటపడుతుంది.

-ముఖం పీక్కుపోయి, బాల్యంలోనే ముడతలు పడినట్టుగా ఉంటుంది.

-తరచుగా అనారోగ్యాలు వస్తుంటాయి.

-ఆకలి సరిగా ఉండదు. మందకొడిగా ఉంటారు.

-శారీరక ఎదుగుదల కనిపించదు.

-పిల్లలు పాలిపోయినట్టుగా ఉంటారు. శరీర రంగులోనూ తేడా ఉంటుంది.

-కామెర్లు సోకి చర్మం పసుపు రంగులోకి మారుతుంది.

-కొన్నిసార్లు కళ్లల్లోని తెల్లగుడ్డు పసుపు రంగులో కనిపిస్తుంది.

-బొడ్డు భాగంలో వాపు ఉంటుంది.

**నిర్ధారణ ఎలా?**

తలసేమియా వ్యాధిని నిర్ధారించడానికి కొన్ని ముఖ్యమైన పరీక్షలు చేయాలి. దంపతులు, గర్భిణులకు హెచ్‌బీ, ఎ2 స్థాయి రక్త పరీక్షలు చేస్తారు. గర్భిణులకు సీవీసీ శాంపిల్ పరీక్షలు చేసి శిశువుకు తలసేమియా ఉందా లేదా? అన్న విషయం నిర్ధారిస్తారు. హిమోగ్లోబిన్ ఎలక్ట్రోఫొరెసిస్ పరీక్ష ద్వారా ఈ వ్యాధి లక్షణాలను తెలుసుకోవచ్చు. ఈ పరీక్ష ద్వారా ఎర్ర రక్తకణాల్లో ఉన్న వివిధ కణజాలాలను వేరుచేస్తారు. వాటిలో విభిన్నంగా ఉన్న కణజాలాలను గుర్తిస్తారు.



**ఎలా వస్తుంది?**

ఆక్సీజన్‌ను రక్తం ద్వారా శరీరంలోని అన్ని భాగాలకూ అందించే బాధ్యత హిమోగ్లోబిన్‌దే. తలసేమియా రోగుల్లో శరీరానికి అవసరమైనంతగా ఎముకల మూలుగల్లో హిమోగ్లోబిన్ ఉత్పత్తి కాదు. కొన్నిసార్లు ఉత్పత్తయినా ఎక్కువకాలం నిల్వ ఉండదు. హిమోగ్లోబిన్ నిల్వలు దారుణంగా పడిపోతాయి. అలా పడిపోయిన ప్రతిసారీ హిమోగ్లోబిన్‌ను కృత్రిమంగా రక్తం ద్వారా అందించాలి. సకాలంలో అందించకపోతే ప్రాణం పోతుంది. తల్లిదండ్రుల్లో ఉండే జన్యుపరమైన లోపాల కారణంగా ఈ వ్యాధి పిల్లలకు సంక్రమిస్తుంది. జన్యువుల్లో వ్యత్యాసాలు ఉన్నప్పుడు తలసేమియా వస్తుంది.

**జాగ్రత్తలు ఏంటి?**

-ఎట్టి పరిస్థితుల్లోనూ మేనరికపు వివాహాలు, రక్త సంబంధీకులు, దగ్గరి బంధువుల మధ్య వివాహాలు చేసుకోకూడదు.

-దూరపు సంబంధాలైనా వివాహానికి ముందుగానే రక్త పరీక్షలు చేయించుకోవడం చాలా అవసరం.

-తలసేమియా ఉన్నట్టు రక్త పరీక్షల్లో తేలితే ముందే జాగ్రత్తపడే



అవకాశం ఉంటుంది.

-తలసేమియా సోకిన వారికి రక్తం ఎక్కించిన ప్రతిసారీ ల్యూకో డిప్లీషన్ ఫిల్టర్లు వాడాలి.

-క్రమం తప్పకుండా దంత, గుండె, మూత్రపిండాల, క్యాల్షియం, ఫాస్పరస్ స్థాయిలను తెలిపే పరీక్షలు చేయిస్తుండాలి.

-వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి. అప్పుడే ఆ బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడు.

-తలసేమియా గల పిల్లలకు వ్యాధి నిరోధకశక్తి తక్కువగా ఉంటుంది. అందువల్ల ఎలాంటి ఇన్ఫెక్షన్లు సోకకుండా చూసుకోవాలి.

-నెలకు సుమారు రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు మందుల కోసం తప్పనిసరిగా ఖర్చు చేయాలి.

**చికిత్స ఏంటి?**

తలసేమియా వ్యాధి లక్షణాలను బట్టి చికిత్స చేయాల్సి ఉంటుంది. శరీరంలో ఎర్ర రక్త కణాల సంఖ్యను పెంచడానికి తరచుగా రక్తాన్ని ఎక్కిస్తుండాలి. కొంతమందికి ప్రతి ఇరవైఒక్క రోజులకు ఒకసారి రక్తాన్ని ఎక్కించాలి. ఎముకల్లో ఉన్న కణాలను మార్పిడి చేసి వ్యాధిని నివారించవచ్చు. దీన్ని వైద్య పరిభాషలో బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ అంటారు. ఐతే.. తలసేమియా రోగులందరికీ ఇది చేయడం సాధ్యం కాదు. రక్తం ఎక్కించిన రోగుల్లో ఐరన్ సాధారణ స్థాయికి మించి ఉంటుంది. ఊపిరితిత్తులు, గుండెపై ప్రభావం చూపుతుంది. అలాంటి రోగులు ఐరన్ కేలేషన్ థెరపీ చేయించుకోవాలి. ఈ థెరపీని ఇంజక్షన్ రూపంలో తీసుకోవాలి. శరీరంలో అదనంగా ఉన్న ఐరన్ కణాలను ఇది బయటకు పంపుతుంది.



# ఒత్తిడిని జయించండి.. ప్రాణాలు నిలుపుకోండి!

మార్కులు తక్కువొచ్చాయని ఒకరు, ఫెయిల్ అయ్యామని మరొకరు. మనస్థాపంతో పరీక్షా ఫలితాలను ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు విద్యార్థులు. ఇది ఎవరికి నష్టం? పిల్లలకు కావాల్సింది మేధస్సా? మార్కులా? ఒత్తిడిని జయించి ప్రాణాలు నిలుపుకోవాల్సిన బాధ్యత మాత్రం అందరిదీ. మేడ్చల్లో నవ్యశ్రీ.. మారేడ్‌పల్లిలో లాస్య.. వరంగల్‌లో భానుకిరణ్.. బోధన్‌లో వెన్నెల ఆత్మహత్య చేసుకున్నారు. వీరందరి చావులకు ఒకే కారణం కావడం బాధాకరం. పరీక్షల్లో మార్కులు తక్కువొచ్చినంత మాత్రాన.. ఫెయిల్ అయినంత మాత్రాన ప్రాణాలు తీసుకుంటే ప్రయోజనం ఏంటి? చావే పరిష్కారమా? పిల్లల చావును ప్రేరేపిస్తున్న ఒత్తిడికి కారణం పేరెంట్సా? విద్యాసంస్థలా? పిల్లలా? తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఒకవేళ పరీక్ష ఫెయిలయ్యారే అనుకోండి. ఇంకో అవకాశం లేదా? ఇక్కడితోనే అయిపోదు కదా? తమ పిల్లలకు మంచి జీవితం ఇవ్వాలని ఆశించేది తల్లిదండ్రులే. బుడిబుడి అడుగుల నుంచి కంటికి రెప్పలా చూసుకుంటూ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేది తల్లిదండ్రులే. పిల్లలకు చిన్న దెబ్బ తగిలినా తమకే తగిలినట్టు విలవిల్లాడేది తల్లిదండ్రులే. మరి పిల్లలు చేస్తున్నది ఏంటి? ప్రాణానికి ప్రాణంగా ప్రేమించే కన్నవారిని శోకసంద్రంలో ముంచేసి ప్రాణాలు తీసుకుంటున్నారు. జీవితంలో సాధించాలన్న కసి ఉండాలే తప్ప.. ఓ పరీక్షలో తప్పానని, మార్కులు (90% మార్కులు దాటినా కాని) తక్కువగా వచ్చాయని ప్రాణాలు తీసుకోవడం సబబేనా? తల్లిదండ్రులు కూడా వారిపై మార్కుల ఒత్తిళ్లు తేవడం సమంజసమేనా? దీనికి ఎవరు బాధ్యులు? విద్యాసంస్థలేమో పిల్లలను నంబర్1 చేయడమే మా లక్ష్యం అంటారు. తల్లిదండ్రులు తమ పిల్లలపట్ల స్నేహభావంతో ఉండాలి. పరుష పదజాలంతో దూషించకూడదు. పిల్లల స్నేహాలు, విద్యాలయాలలో వారి ప్రవర్తన, చదువు తీరునూ పరిశీలిస్తుండాలి. చదువు తమ వంశ ప్రతిష్ఠ అంటూ గర్వాలకు పోకుండా పిల్లల పట్ల సానుకూలంగా ఉండాలి. మార్కులే ధ్యేయంగా పెంచకూడదు. 90% మార్కులు వచ్చిన వారు ఎంత ప్రతిభావంతులో 40% మార్కులు వచ్చిన వారు కూడా అంతే ప్రతిభావంతులనే చిన్న విషయాన్ని పిల్లలకు అర్థం చేయించాలి. ఒకసారి పరీక్షలో తప్పితేనే జీవితం నష్టం పోదనే భరోసా ఇవ్వాలి. మళ్లీ చదివి పాస్ కావచ్చనే ధైర్యం ఇవ్వాలి. విద్యార్థులు ప్రతి విషయానికి క్షణికావేశానికి లోనుకాకూడదు. మీ సమస్యను స్నేహితులు, తల్లిదండ్రులు, సన్నిహితంగా ఉండే ఉపాధ్యాయులతో చర్చించాలి. ఏ విషయమైనా తల్లిదండ్రులతో చర్చించాలి. విద్యార్థులకు మార్కులు కాదు.. విజ్ఞానం ముఖ్యమనే విషయాన్ని తల్లిదండ్రులు గ్రహించాలి. తల్లిదండ్రులు పిల్లలపై ఒత్తిడి పెంచకూడదు. విద్యార్థుల ప్రతిభకు మా ర్కులు కొలమానం కానే కాదు. కాబట్టి ఒత్తిడిని జయించి.. ప్రాణాలు నిలుపుకోండి!



# శీతల పానీయాలతో సంతానలేమి

ఎండాకాలం కదా.. దాహానికి తట్టుకోలేక చల్లని పదార్థాలు తీసుకుంటాం. అందులోనూ.. శీతల పానీయాలు (కూల్‌డ్రింక్స్) మరీ ఎక్కువ. కానీ.. అది ప్రమాదం అని గ్రహించాలి. వీటిద్వారా ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయి!తాగితే? : మనం తీసుకునే ఆహారం ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తుందనే విషయం అందరికీ తెలిసిందే కదా? అలాగే తాగేవి ఆరోగ్యంతో పాటు గర్భధారణపై తీవ్ర ప్రభావం చూపుతాయనేది గ్రహించాలి. సోడాలు, ఇతర శీతల పానీయాలు తాగితే స్త్రీ పురుషులు ఇద్దరిలోనూ సంతానోత్పత్తి సమస్యలు ఎదురవుతాయి. తెలియకముందు తాగితే ఏం చేస్తాం? కానీ.. సమస్య తీవ్రతేంటో తెలిసిన తర్వాత కూడా శీతల పానీయాలను ఆస్వాదించడం.. వాటి ద్వారా కలిగే క్షణపాటు ఆనందాన్ని అద్భుతమనుకోవడం తప్పు.

ఆస్పర్‌టేమ్ అపాయం: శీతల పానీయాల్లో తీపి కోసం ఆస్పర్‌టేమ్ అనే కృత్రిమ పదార్థాన్ని కలుపుతారు. ఇది ఎండ్రోక్రైన్ గ్రంథులపై ప్రభావం చూపుతుంది. దీనివల్ల హార్మోన్ల అసమతుల్యత ఏర్పడి స్త్రీలలో సంతానోత్పత్తి సమస్యలు కలుగుతాయి. శీతల పానీయాలు ఎక్కువగా సేవించడం వల్ల అండాశయ సమస్యలు, బహిష్టు పూర్వ సమస్యలు ఏర్పడుతాయి. ఇటీవల గర్భస్రావాలు, శిశు వైకల్య సమస్యలు ఎక్కువవుతున్నాయి.

ఏముంటాయి? : ఆస్పర్‌టేమ్‌లో ఫినైలలానిన్, ఆస్ప్రెక్టిక్ యాసిడ్ అనే రెండు అమైనో ఆమ్లాలు ఉంటాయి. వీటిని ఇతర అమైనో ఆమ్లాలలో కలిపి తీసుకుంటే ఎలాంటి హానీ ఉండదు. కానీ వేటిలో కలపకుండా తాగితేనే శరీరంలోని కణాలు చనిపోయే ప్రమాదం ఉంది. మరీ ఎక్కువగా వీటిని తాగితే మగవారిలో వీర్యం.. ఆడవారిలో అండం కణాలు 90% చనిపోయే ప్రమాదం ఉంది.

మోతాదుకు మించి తాగితే? : అతిగా శీతల పానీయాలు తాగటం వల్ల రోగ నిరోధకశక్తి క్షీణిస్తుంది. హార్మోన్ల అసమతుల్యత, అధిక బరువు సమస్యలూ ఏర్పడతాయి. గర్భస్రావం, గర్భధారణ సరిగా లేకపోవడం జరుగుతాయి. ఎక్కువగా శీతల పానీయాలు తాగే పురుషులలో నాలుగింతలు వీర్యకణాల కౌంట్, చలనం, ఏకాగ్రత తగ్గే అవకాశం ఉన్నది. సోడాలో ఎక్కువ ఆమ్లాలు ఉంటాయి. వాటివల్ల శరీరంలోని పీహెచ్ శాతం మారిపోతుంది. తద్వారా వీర్యకణాలు ఆకారం మారడం, నాణ్యత లోపించడం, లేదా చనిపోవడం జరగవచ్చు. ఇంకా బిస్ ఫినాల్- ఎ కెమికల్ వల్ల పురుషుల వీర్య ద్రవం నాణ్యత క్షీణిస్తుంది. మూడూ కలిస్తే ముప్పు: చాలావరకు శీతల పానీయాలలో కెఫెన్ కలుస్తుంది. ఫ్రక్టోస్ కూడా ఉంటుంది. వీటివల్ల అండాశయ సమస్యలు.. సంతానోత్పత్తి సమస్యలు స్త్రీలలో ఎక్కువగా కనిపిస్తాయి. కెఫెన్ వల్ల రక్త నాళాలు ముడుచుకుపోతాయి. తద్వారా గర్భసంచిలోకి రక్తప్రసరణ తగ్గిపోతుంది. రుతుక్రమం తగ్గిపోతుంది. కెఫెన్, ఆస్పర్‌టేమ్, ఫ్రక్టోస్ కలిపి సేవించడం వల్ల సెక్స్ హార్మోన్లు, వాటి గ్రాహకాలపై ప్రభావం పడుతుంది. తద్వారా వంధ్యత్వం ఏర్పడుతుంది. గర్భం దాల్చాలనుకునేవారు ఎరేటేడ్ పానీయాలు మానేయాలి. అలా చేస్తేనే సంతానోత్పత్తిపై ప్రభావం ఉండదు. కూల్‌డ్రింక్స్ తాగకుండా సంతానోత్పత్తి సామర్థ్యాన్ని పరిరక్షించుకోండి!





# రాయల నగరిలో రంగుల కేళి

రాయల నగరిలో రంగుల కేళిఅద్భుత శిల్పాలు.. అపురూప ఆలయాలు.. రతనాలు అమ్మిన అంగళ్లు.. విజయనగర సామ్రాజ్య రాజధాని హంపి సౌందర్యమిది. రాయల వైభవాన్ని తుంగ భద్రంగా తనలో దాచుకుంది. అందుకే.. ఇప్పటికీ అక్కడి శిలలన్నీ శిల్పాలతో కళకళలాడుతున్నాయి. శిథిలావస్థకు చేరినా.. ఆలయ గోపురాలు అద్భుతంగా దర్శనమిస్తున్నాయి. ఏడాది పొడుగునా టీవిగా కనిపించే హంపి.. హోలీనాడు కొత్తగా పలకరిస్తుంది. కొంటెగా పులకరిస్తుంది. ఆనాడు అక్కడి రాళ్లు, రప్పలు, వీధులు అన్నీ రంగుల మయమవుతాయి! మనుషులంతా రంగుల్లో కలిసి పోతారు. ఆకాశమే హద్దుగా ఆటలాడుకుంటారు. ఆ సంబరంలో పాల్గొనాలని ఉందా..? అయితే చలో హంపి! రాయలవారి హంపి చుట్టేయాలంటే ఒక్కరోజులో సాధ్యం కాదు. పౌరాణిక, చారిత్రక, ఆధ్యాత్మిక సౌరభాలతో వెలుగొందుతున్న ఈ రాచనగరి అందాలు ఆస్వాదించాలంటే రెండు రోజులు అక్కడ ఉండాల్సిందే!హోలీ బృందావనంలో ఆనందాన్ని పంచుతుంది. ముంబయిలో ఆశ్చర్యపోయేలా అలరిస్తుంది. దక్షిణాదిలోనూ రంగుల పండగ ఉల్లాసంగా జరుగుతుంది. అయితే ఉత్తరాదితో పోల్చుకుంటే తక్కువే! హంపి విషయంలో ఈ సూత్రీకరణ వర్తించదు.





హోలీ కోసం హంపీకి ఎక్కడెక్కడి నుంచో ఔత్సాహికులు తరలివస్తారు. వీరిలో ఇరుగు పొరుగు రాష్ట్రాల వారుంటారు. ఉత్తరాది వారూ ఉంటారు. విదేశీయులైతే తప్పనిసరి. ఎవరొచ్చినా.. ఇక్కడి వారితో ఇట్టే కలిసిపోతారు. రంగులు పూస్తారు. రాగాలు తీస్తారు. హోలీ సంబరాలను అంబరాన్నంటేలా నిర్వహిస్తారు.

**రంగులే రంగులు**

హోలీకి ఒకట్రెండు రోజుల ముందే విదేశీ పర్యాటకులు గోకర్ణం, గోవాకు చేరుకుంటారు. పండగ సమయానికి బైకులేసుకొని రయ్‌మంటూ హంపికి వచ్చేస్తారు. పండగ పూట ఆనందం అంతా ఇంతా ఉండదు. నిమిషాల వ్యవధిలో హంపి కళ మారిపోతుంది. హంగామా మొదలవుతుంది. విరూపాక్షస్వామి రాజగోపురం వీధంతా వర్ణ రంజితం అవుతుంది. స్థానికులు, దేశీయ పర్యాటకులు సైతం ఆటపాటల్లో పాలుపంచుకుంటారు. ఎవరైనా ఎదుటపడితే చాలు.. రంగుపడుద్దంతే! ఎవరో తెలియకున్నా రంగులు చల్లడంలో తేడాలుండవ్! ఎవరు ఎవరో గుర్తుపట్టలేనంతగా రంగులు గుప్పేసుకుంటారు. ఫారిన్ నుంచి వచ్చిన అమ్మాయి.. పూలమ్ముకుంటున్న పెద్దమ్మపై రంగులు కుమ్మరిస్తుంది. అద్దంలోకి చూస్తూ బుర్రమీసాలు దువ్వుకుంటున్న అప్పన్న సంగతి బ్రిటన్ నుంచి వచ్చిన కుర్రాడు చూసుకుంటాడు. ఆటలు, పాటలు వీధి వీధంతా హోరు. వీరి చేష్టలతో హంపి పూర్వవైభవాన్ని సంతరించుకుంటుంది. అంటే రాయల కాలం దాటి యుగాలు వెనక్కి వెళ్లి ఒకప్పటి కిష్కిందపురంలా మారిపోతుందన్నమాట.

**హిప్పీ హ్యాపీ**

విదేశీయుల రాకతో సందడిగా సాగిపోయే రంగుల ఆట మధ్యాహ్నానికి పూర్తవుతుంది. ఆ తర్వాత అందరూ కలిసి తుంగభద్ర నదికి వెళ్తారు. రంగులు పోయేదాకా ఈదులాడి.. బసకు చేరుకొని సేదతీరుతారు. ఎండ చల్లబడ్డాక నగర విహారానికి బయల్దేరుతారు. తుంగభద్ర ఆవలి ఒడ్డున హిప్పీ ఐలాండ్ ఉంటుంది. హంపి సంప్రదాయాలకు పట్టుగొమ్మ అయితే.. హిప్పీ ఐలాండ్ వినోదాలకు, విలాసాలకు అడ్డా. చుట్టూ పచ్చని పొలాలు.. మధ్యలో వెదురు కాటేజీలు.. దాబాలు.. హిప్పీ దుస్తులు, అలంకరణ సామగ్రి అమ్మే దుకాణాలు, విదేశీ వాయిద్యాలు అమ్మే కొట్లు, స్థానిక, విదేశీ రుచులు చూపించే ఆహార కేంద్రాలు.. ఇలా ఎన్నో ఉంటాయి. హంపికి వెళ్లే విదేశీయులు ఉదయం అంతా ఆలయాలు, గోపురాలు చుట్టినా.. సాయంత్రం అయ్యేసరికి హిప్పీ ఐలాండ్‌లో హ్యాపీగా కాలం గడిపేస్తారు. రంగుల పండగ ఇచ్చిన ఆనందాన్ని మూటగట్టుకొని తిరుగు ప్రయాణం అవుతారు.

**బసకు భరోసా..**

హంపిలో విడిదికి ఢోకాలేదు. హంపి ప్రధాన వీధుల్లోని దాదాపు అన్ని ఇళ్లు అతిథులకు ఆహ్వానం పలుకుతాయి. రూ.500 నుంచి రూ.1,000 లోపు అద్దె చెల్లిస్తే చాలు వసతి దొరుకుతుంది. విశేషమైన విడిది కావాలనుకుంటే రెస్టారెంట్లు, లాడ్జ్‌ల తలుపు తట్టాలి. హిప్పీ ఐలాండ్‌లో కాటేజీలు బుక్ చేసుకోవచ్చు. అద్దె రూ.3,000 నుంచి రూ.5,000 వరకు ఉంటుంది. భోజనం గురించి బెంగ అవసరం లేదు. స్థానిక రుచులతో పాటు దేశీ, విదేశీ వంటకాలు అందించే హోటళ్లు ఉన్నాయి.

**పహాడ్ రాగాలు**

హంపీలోని విజయ విఠల ఆలయానికి ఒక ప్రత్యేకత ఉంది. ఆలయంలోని రాతి స్తంభాలు సరిగమలు పలుకుతాయి. ఇసుక, ఇతరలోహాలతో తీర్చిదిద్దిన 56 స్తంభాలను తాకితే చాలు.. సప్తస్వరాలు వీనులవిందు చేస్తాయి. వీటిని సరిగమ స్తంభాలు అని పిలుస్తారు. ఒకప్పుడు ఆలయాన్ని సందర్శించిన వారు స్తంభాలను మీటుతూ సరిగమలు వినేవారు. ఆలయ సంరక్షణలో భాగంగా ఈ స్తంభాలను పరీక్షించడం నిషేధించారు.

**చారిత్రక ఘనత**

హంపిలో రాయల వైభవం అడుగడుగునా కనిపిస్తుంది. రాజుగారి విడిది, రాణిగారి స్నానశాల, గజశాల వంటి నిర్మాణాలు రాయల దర్పాన్ని తెలియజేస్తాయి. తులాభార మంటపం, భూగర్భ గృహం ఆనాటి కళాకారుల నైపుణ్యాన్ని కళ్లముందుంచుతాయి. పుష్కరిణి నిర్మాణం గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఏడు అంతస్తులుగా ఉన్న పుష్కరిణి భలేగా ఉంటుంది. ఒకప్పుడు ఈ పుష్కరిణిలోని నీటిని గొట్టాల్లాంటి రాతి నిర్మాణాల ద్వారా రాజప్రాసాదాలకు సరఫరా చేసేవారట. ఏనుగులను ఉంచే గజశాల నిర్మాణం ఇప్పటికీ చెక్కుచెదరలేదు. గజశాలకు ఎదురుగా ఉన్న పచ్చటి ప్రాంగణంలో హాయిగా సేదతీరవచ్చు.

**ఎంత దూరం?**

హైదరాబాద్ నుంచి సుమారు 378 కి.మీ (వయా రాయ్‌చూర్)
అనంతపురం నుంచి 163 కి.మీ
విజయవాడ నుంచి 560 కి.మీ (వయా అనంతపురం)

**ఎలా వెళ్లాలి?**

హంపికి 13 కిలోమీటర్ల దూరంలోనే హొస్పేట్ రైల్వే జంక్షన్ ఉంది. హైదరాబాద్, విజయవాడ, అనంతపురం, కర్నూలు నుంచి హొస్పేట్‌కు రైళ్లు అందుబాటులో ఉన్నాయి. అక్కడి నుంచి హంపి వెళ్లడానికి బస్సులు, ప్రైవేట్ ట్యాక్సీలు దొరుకుతాయి.

**పౌరాణిక చరిత**

హంపిలో కోతులు ఎక్కువ. రాయల కాలంలోనూ ఉండేవి. అంతకు ముందూ ఉన్నాయి. చాలా ఎక్కువగా ఉండేవి. లెక్కలేనన్ని ఉండేవి. రామాయణ కాలంలో అయితే వానర రాజ్యమే ఉండేదిక్కడ. అప్పటి కిష్కింద ఇప్పటి హంపి ఉన్న ప్రదేశంలోనే ఉండేదని స్థానికులు చెబుతారు. అందుకు తగ్గట్టే.. హంపి చుట్టుపక్కల సుగ్రీవ గుహ, అంజనాద్రి, హేమకూట పర్వతం, రుష్యమూక పర్వతం ఇవన్నీ కనిపిస్తాయి. వానరులు సీతాన్వేషణకు వెళ్లడానికి ముందు వర్షరుతువులో రామలక్ష్మణులు విశ్రమించిందిగా చెప్పే ఆలయం తుంగభద్ర చెంతన కనిపిస్తుంటుంది. ఐతిహాసక ప్రాముఖ్యాన్ని తెలియజేసే ఈ ప్రదేశాలను సందర్శించడం మనసుకు ఆనందాన్నిస్తుంది. మాతంగి పర్వతం, అంజనాద్రి వ్యూ పాయింట్ల నుంచి సూర్యోదయం చాలా అందంగా కనిపిస్తుంది. ఈ కొండలపై ట్రెక్కింగ్ విన్యాసాలు జరుగుతుంటాయి.

**ఆధ్యాత్మిక విశిష్టత**

రాయలకాలానికి ముందు నుంచే హంపిలో ఆధ్యాత్మిక గాలులు వీచాయి. అందుకు ఉదాహరణ విరూపాక్షస్వామి దేవాలయమే. దీనిని క్రీస్తుశకం ఏడో శతాబ్దంలోనే నిర్మించారు. హంపిలో జరిగే ఉత్సవాలన్నిటికీ విరూపాక్ష స్వామి ఆలయ వీధి ప్రధాన కేంద్రం. అచ్యుతదేవరాయలు నిర్మించిన తిరువెంగళ నాథాల యం ప్రముఖమైనది.

## వెన్నెల్లో.. రామచంద్రుడు దొంగలు కట్టిన గుడి

ఏకశిలానగరం..కానీ ఓరుగల్లు కాదు! తెలుగునాట సీతారామలక్ష్మణులు కొలువుదీరిన పుణ్యధామం.. కానీ భద్రాద్రి కాదు! వాల్మీకి రామాయణంలో కనిపించనిది.. వెన్నెల వెలుగుల్లో మురిపించేది.. ఒకే క్షేత్రం. అదే ఒంటిమిట్ట! ఆంధ్రప్రదేశ్‌లో అపర భద్రాచలంగా పేరొందిన ఈ దివ్యక్షేత్రం శ్రీరామనవమికి సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది.



ఒంటిమిట్టకు ఆ పేరు ఇద్దరు దొంగల వల్ల వచ్చింది. వంటడు, మిట్టడు అనే ఇద్దరు దొంగలు దారిదోపిడీలు చేస్తూ.. దోచుకున్న ధనాన్ని ఒంటిమిట్ట గుహల్లో దాచుకునేవారు. కోదండరాముడు ఆ దొంగల బుద్ధి మార్చి వారిని సన్మార్గంలో నడిచేలా అనుగ్రహించాడట. ఆ ఇద్దరూ స్వామివారికి గుడి కట్టించారని చెబుతారు. అలా ఈ క్షేత్రానికి ఒంటిమిట్ట అని పేరు వచ్చింది.

ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లాలో ఉంది ఒంటిమిట్ట. చుట్టూ కొండలు, పచ్చని పంటపొలాల మధ్యలో ఉంటుంది ఇక్కడి కోదండ రామాలయం. అపురూప శిల్పసంపదతో అలరారుతున్న ఈ దేవాలయ నిర్మాణంలో చోళరాజులు, విజయనగర రాజులు, మట్టిరాజుల కళావైభవం కనిపిస్తుంది. రాజగోపురాలపై అందమైన శిల్పాలు కనువిందు చేస్తాయి. ఆలయ మంటపంలోని ప్రతి స్తంభం ఒక కళారూపాన్ని ప్రదర్శిస్తుంది.



**యుగయుగాల క్షేత్రం**

ఒంటిమిట్ట ఆలయం వెనుక పౌరాణిక గాథలు ఎన్నో ఉన్నాయి. త్రేతాయుగంలో శ్రీరాముడు సీతాలక్ష్మణులతో కలిసి ఇక్కడికి వచ్చి రాక్షసులను సంహరించాడట. దానికి కృతజ్ఞతగా మునులు ఏకశిలపై సీతారామ లక్ష్మణుల రూపాలను చెక్కారట. అందుకే ఇది ఏకశిలానగరమైంది. ద్వాపరయుగంలో జాంబవంతుడు ఈ మూర్తిని శాస్త్రోక్తంగా ప్రతిష్ఠ చేశాడట.

**చతుర్దశి నాడు..**

ఒంటిమిట్ట ఆలయంలో ప్రత్యేకతలు ఎన్నో. సాధారణంగా శ్రీరామనవమి నాడు సీతారాముల కల్యాణం నిర్వహిస్తుంటారు. ఇక్కడ మాత్రం చైత్ర శుద్ధ చతుర్దశి నాడు కల్యాణం చేస్తారు. రామాయణం ప్రకారం సీతారాముల వివాహం చైత్ర మాసంలో ఉత్తర ఫల్గుణీ నక్షత్రంలో జరిగింది. ఒంటిమిట్టలోనూ అదే రోజున కల్యాణం చేయాలని విజయనగర సామ్రాజ్య నిర్మాతల్లో ఒకరైన బుక్కరాయలు నిర్ణయించారట. తొలికల్యాణ మహోత్సవానికి ఉత్తరఫల్గుణి నక్షత్రం ఘడియలు రాత్రి పూట ఉండటంతో రాత్రివేళలోనే కల్యాణం జరిపించారు. నాటి నుంచి నేటి వరకు చతుర్దశి వెన్నెల్లో స్వామివారి పెళ్లి నిర్వహిస్తున్నారు. ఒంటిమిట్ట గర్భాలయంలో ఆంజనేయుడి విగ్రహం కనిపించదు. పవన సుతుడు.. సంజీవరాయుడిగా ఆలయం ఎదురుగా ఉంటాడు. బమ్మెర పోతన భాగవత కావ్యాన్ని ఇక్కడే రాశారని చెబుతారు. ఒంటిమిట్టకు ఏడాది పొడుగునా పర్యాటకుల తాకిడి ఉంటుంది. శ్రీరామనవమి సందర్భంగా, చతుర్దశి రోజు జరిగే కల్యాణాన్ని తిలకించడానికి ఈ క్షేత్రానికి అసంఖ్యాకంగా భక్తులు తరలివస్తారు. స్వామివారి సేవలో తరించి.. కోదండరాముడి కొండంత దీవెనలు అందుకొని తిరుగు ప్రయాణం అవుతారు.

**ఇలా చేరుకోవచ్చు**

ఒంటిమిట్ట కడప నుంచి 32 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. కడప నుంచి బస్సులు, ట్యాక్సీల్లో ఇక్కడికి చేరుకోవచ్చు. తిరుపతి నుంచి వచ్చే వారు రైలులో నందలూరుకు చేరుకుని అక్కడి నుంచి బస్సులో వెళ్లొచ్చు.

# సాహసగాళ్లకు సరైన అడ్డా!



వారంతం వచ్చిందంటే చాలు.. సాహస యాత్రికులు రామదండులా అక్కడికి వెళ్లిపోతారు. వీరతాళ్లను గుట్టలపైకి విసురుతారు. పైన పట్టుచిక్కగానే.. కింద నడుం బిగిస్తారు.. ఏకబిగిన పైకి ఎగబాకుతారు. కొత్తవాళ్లు పట్టుకు అవకాశమున్న చిన్నకొండలను అధిరోహించి హీరోలు అయిపోతారు. అలవాటు ఉన్నవాళ్లు ఎలాంటి పొరపాట్లకూ తావివ్వకుండా 150 మీటర్ల ఎత్తున్న భారీగుట్టను బిరబిరా ఎక్కేస్తారు. రాక్‌క్లైంబింగ్ సెంటర్‌గా పర్యాటక ప్రపంచానికి పరిచయమైన పాండవులగుట్టలో ప్రతీ వారం ఇదీ దృశ్యం. ఈ గుట్టలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం సమీపంలో ఉన్నాయి.

ఒకప్పుడు పాండవులు నడయాడిన ప్రాంతంగా చెప్పే ఈ గుట్టల్లో వింతలు అన్నీఇన్నీ కావు. కొండపై పెద్ద పెద్ద రాళ్లతో నిర్మించిన ద్వారం అందరినీ ఆకర్షిస్తుంది. అక్కడికి సమీపంలో నాగుపాము పడగ ఆకారంలో పెద్ద గుహ తారసపడుతుంది. ఈ గుహకు ఎదురుగా మేకల బండ, కిందివైపు కుంతీ గుహలు ఉంటాయి. వీటి పక్కనే మంచినీటి గుహ ఉంటుంది. గుహలోని మంచినీటి చెలిమెలో రుచికరమైన చల్లని నీళ్లుంటాయి. మండువేసవిలోనూ చెలిమె ఎండిపోవడం ఉండదు. గుట్టలపై పాండవులు రథాలపై తిరిగిన గుర్తులు, భీముడి పాదాల గుర్తులు, భారీ రాళ్లతో నిర్మించిన కోట కనబడతాయి. ఇవన్నీ పర్యాటకులను ఆశ్చర్యపరుస్తాయి. వర్షాలు కురిసే వేళ.. పాండవుల గుట్టపై నుంచే జాలువారే నీళ్లు.. అందమైన జలపాతాలను మరిపిస్తాయి.

**రాక్‌క్లైంబింగ్‌కు ప్యాకేజీ**

ప్రతి శని, ఆదివారాల్లో భూపాలపల్లి జిల్లా ఎకోటూరిజం విభాగం ఆధ్వర్యంలో రాక్‌క్లైంబింగ్ జరుగుతుంటుంది. ప్యాకేజీ ధర రూ.500. రాక్‌క్లైంబింగ్, హైకింగ్, ర్యాపెలింగ్ క్రీడలు ఉంటాయి. మధ్యాహ్నం రుచికరమైన భోజనం అందిస్తారు. క్రీడల్లో పాల్గొనేవారికి హెల్మెట్, గ్లౌజెస్ వంటివి ఇస్తారు. మరిన్ని వివరాల కోసం సందర్శించవచ్చు.

**ఇలా చేరుకోవచ్చు**

వరంగల్– భూపాలపల్లికి మధ్యలో రేగొండ మండలంలోని తిరుమలగిరి సమీపంలో ఈ గుట్టలున్నాయి. వరంగల్ నగరానికి 50 కిలోమీటర్ల దూరంలో, భూపాలపల్లికి 30 కిలోమీటర్ల దూరంలో ఉంటాయి. వరంగల్ నుంచి భూపాలపల్లి, కాళేశ్వరం వెళ్లే బస్సులు రేగొండ మీదుగానే వెళ్తాయి. రేగొండ నుంచి 5 కిలోమీటర్లు వెళ్తే పాండవులగుట్టలు చేరుకోవచ్చు. ఆటోలు అందుబాటులో ఉంటాయి.

**వరద పాశం..**

పాండవుల గుట్టల్లో శిలాయుగం నాటి ఆనవాళ్లున్నాయి. చెట్ల ఆకుపసరుతో వేసిన వర్ణచిత్రాలు మరో ఆకర్షణ. నాగుపాము పడగ గుహలో.. పాండవులు హోమం చేస్తున్నట్టున్న చిత్రం దర్శనమిస్తుంది. ఈ గుహకో ప్రత్యేకత ఉంది. వర్షాలు సకాలంలో కురవకపోతే చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఇక్కడికి వచ్చి పాలు, బియ్యం, బెల్లంతో అన్నం వండి ప్రత్యేక పూజలు చేస్తారు. దీనిని వరదపాశం అంటారు. దీనిని తయారు చేసే క్రమంలో అన్నం ఎటువైపు పొంగితే.. ఆ దిక్కులో ఉన్న గ్రామాల్లో వర్షాలు పడతాయని ఓ నమ్మకం. ఇన్ని ప్రత్యేకతలున్న పాండవులగుట్ట అభివృద్ధికి అటవీశాఖ ప్రత్యేక ప్రణాళికలు అమలుపరుస్తోంది.